


● ఎంఆర్‌పీ కంటే అదనంగా వసూలు చేస్తున్న వ్యాపారులు
● నలుగురిపై కేసు నమోదుకు ఆదేశాలు

రైల్వేస్టేషన్ స్టాళ్లలో మంత్రి ప్రత్తిపాటి తనిఖీలు

20

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు

గురువారం 3 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★

వర్సిటీకి నకిలీల బెడద

● నకిలీ బీటెక్ సర్టిఫికెట్‌తో దొరికిన విద్యార్థి
● గుర్తించిన పరీక్ష విభాగం ఉద్యోగులు
● పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు
● పోలీసుల అదుపులో విద్యార్థి

మెయిన్‌లో..

నాలుగు ఆర్‌వోబీలకు ప్రతిపాదన

20

విద్యార్థులే గంజాయి విక్రేతలు

● సీరియస్‌గా పరిగణించిన అర్బన్ ఎస్పీ
● లింకులపై కూపీ లాగుతున్న పోలీసులు
● పెద్దఎత్తున గుట్కాలు, గంజాయి స్వాధీనం

19

ఆంధ్రజ్యోతి ఫోకస్

పనుల్లో.. మున్సిపల్టీ



నరసరావుపేటలో నిర్మిస్తున్న మురుగు కాలువ



14వ ఆర్థికసంఘం నిధులు 44లక్షలతో చిలకలూరిపేట శాంతినగర్‌లో నిర్మిస్తున్న డ్రెయిన్

● నిధులున్నా నిర్లక్ష్యం
● సా...గుతున్న 14వ ఆర్థిక సంఘం పనులు
● కొన్ని మున్సిపాలిటీల్లో ఇంకా టెండర్ దశలోనే...
● గుంటూరులో డ్రెయిన్ నిర్మాణాలకే రూ.28 కోట్లు
● టెండర్లు రద్దు.. మళ్లీ ఆహ్వానించిన జీఎంసీ అధికారులు

మున్సిపల్ కేంద్రాల్లో అభివృద్ధి.. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులు విడుదల చేస్తోంది. అయితే అధికారులు, పాలకుల్లో నిర్లక్ష్యం కారణంగా కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. 14వ ఆర్థిక సంఘం నుంచి జిల్లాలోని మున్సిపాలిటీలకు పెద్దఎత్తున నిధులు విడుదలయ్యాయి. అయితే వీటికి సంబంధించిన పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. పనుల సాగదీత కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

6లో..

సాగు సంక్షోభం

● సాగర్ ఆయకట్టు వెలవెల
● మూడో ఖరీఫ్‌లోనూ సాగునీటికి కటకట
● సాగులేక అన్నదాతలు, కూలీల ఆందోళన
● సాగర్ రైతులకు వర్తించని ఉచిత విత్తన పంపిణీ
● ఆయకట్టు పరిధి రైతులపై పాలకుల శీతకన్ను

ఒకటి కాదు.. రెండు కాదు.. మూడో ఏడాదీ కరువే. ధాన్యాగారంగా పేరొందిన నాగార్జున సాగర్ ఆయకట్టు మూడో ఏడాదీ ఖరీఫ్‌లో వరి సాగు లేక వెలవెల బోతున్నది. ప్రకృతి సహకరించ చక పోవటం.. సాగు నీటి సంక్షోభంతో.. ఆయకట్టు పరిధిలో పంటలు సాగు చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటు అన్నదాతలు, అటు వ్యవసాయ కార్మికులు పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల ప్రయోజనాలను పాలకులు విస్మరిస్తున్నారు.



● బీళ్ళుగా పొలాలు

19లో..

తుది దశకు కౌన్సెలింగ్

● బదిలీ అయిన ఉపాధ్యాయులు ఒకేరోజు చేరేలా ప్రణాళిక ● కౌన్సెలింగ్ నిర్వహణలో విద్యాశాఖ సిబ్బందే కీలకం !



20

పశుమిత్రగా డ్వాక్రా మహిళలు

డీఆర్‌డీఏ పీడీ హబీబ్ బాషా



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పశువుల సంరక్షణ , వైద్యం, బీమా, పాల ఉత్పత్తి, ఇతర అంశాలను పర్యవేక్షించడం కోసం ప్రతి గ్రామంలో పశుమిత్రలను ఎంపిక చేస్తున్నాం. ఈ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతి గ్రామంలో ఒక పశుమిత్రను ఎంపిక చేస్తాం. పశు సంవర్ధక శాఖ అధికారులు ఈ ఎంపికను నిర్వహిస్తారు. ప్రధానంగా గ్రామ సమాఖ్య పరిధిలో విద్యా వంతురాలైన ఒక డ్వాక్రా మహిళకు ఈ బాధ్యతలు అప్పగిస్తారు. ఎంపికైన పశుమిత్రలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహిస్తారు. ఈ శిక్షణ మండల, డివిజన్ స్థాయిలో ఉంటుంది. ప్రధానంగా పశు మిత్రులు ఆ గ్రామంలో పశువులకు అవసరమైన ప్రాథమిక చికిత్స చేయాల్సి ఉంటుంది. దీనికి అవసరమైన శిక్షణ ముందే ఇస్తారు. పాల ఉత్పత్తిని పెంచి డ్వాక్రా సంఘాలకు మెరుగైన జీవనోపాది కల్పించడం కోసం ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసింది. పశు మిత్రులకు ప్రతి నెలా గౌరవ వేతనం ఇస్తారు. అంటు వ్యాధులు ప్రబల కుండా, పశు గ్రాసం, ఇతర పోషక పదార్థాలను అందుబాటులో ఉంచుతారు. గ్రామాల్లో పశు గ్రాసం పెంపకానికి అవసరమైన భూములను కౌలుకు తీసుకొని సబ్సిడీపై పశు గ్రాసం పెంచే వారిని ఎంపిక చేస్తారు.


మీ-సేవ ద్వారా.. ఈ-పాస్

- రైతుల కష్టాలకు సాంకేతికతతో చెక్
- జాప్యం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల జారీ
- రూ.25 చెల్లిస్తే పీడీఎఫ్ రూపంలో ప్రింట్ కాపీ

సత్తెనపల్లి: రైతులు తమ పొలాలకు సంబంధించిన హక్కు పత్రంగా భావించే పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందాలంటే నానా పాట్లు పడాల్సి వస్తుంది. రెవెన్యూ అధికారులకు పెద్దమొత్తంలో చేతులు తడిపితే కాని పాస్ పుస్తకాలు చేతికి అందడంలేదు. ఒకవేళ అడిగినంత ఇచ్చినా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిందే. అధికారులు మాత్రం ఎంతో ఉదారంగా ఇచ్చినట్లు మూడు, నాలుగు నెలల తర్వాత రైతన్న చేతికి పాస్ పుస్తకం ఇచ్చే వారు. అదీ ఎంతోకొంత ఇస్తే తప్ప పని జరగదన్నది బహిరంగ రహస్యం. ఈ క్రమంలో కొందరైతే అధికారులు అడిగినంత ఇచ్చుకోలేక పాసు పుస్తకాలు తీసుకోవడంలేదు. ఈ బాధలన్నింటికి ప్రభుత్వం చెక్ పెట్టింది. మీ సేవా కేంద్రం ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేసేందుకు చర్యలు పూర్తి చేసింది. ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో సాంకేతికతను జోడించి ప్రభుత్వం నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది.

◆ ఇలా ఇస్తారు..

మీ సేవా కేంద్రాల్లో రూ.25 సేవా రుసుము చెల్లిస్తే పీడీఎఫ్ రూపంలో పాస్ పుస్తకం ప్రింట్ ఇస్తారు. ఆయా అధికారుల డిజిటల్ సంతకం ఉండటంతో అది చెల్లుబాటు అవుతుంది. వెబ్ ల్యాండ్‌లోని అడంగల్‌లో ఉన్న వివరాలకు ఆధార్ అనుసంధానం చేస్తారు. వీటి ఆధారంగా మీసేవా కేంద్రంలో టైటిల్ డీడ్, పట్టాదార్ పాసు పుస్తకం కోసం దరఖాస్తు తీసుకుంటారు. బయోమెట్రిక్, ఈకేవైసీ వివరాలు తనిఖీ చేస్తారు. ఈ వివరాలు వెబ్ ల్యాండ్‌లో అనుసంధానం అయిన ఆధార్ వివరాలతో సరి చూస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే పాస్ పుస్తకం వివరాలు మీ సేవా కేంద్రంలోని ఆపరేటర్ స్క్రీన్‌పై కనిపిస్తాయి. వాటిని ప్రింట్ తీసి



ఇస్తారు. ఈ పత్రాలకు సెక్యూరిటీ ఫీచర్లు, విశిష్ట సంఖ్య, క్యూఆర్ కోడ్ ఉంటాయి. ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్ పుస్తకంగా దీనిని పరిగణిస్తారు. పీడీఎఫ్ ఫార్మెట్ పుస్తకాన్ని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఏం చేయాలి..

పేరు, ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్లు, వెబ్ ల్యాండ్ ఖాతా నెంబర్, సర్వే నెంబరు, విస్తీర్ణం తదితర వివరాలను దరఖాస్తులో పొందు పర్చాలి. రూ.25 రుసుము చెల్లించాలి. రైతులు నిర్ణయించిన పత్రంలో సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి. మీ భూమి వెబ్‌సైట్‌తో పాటు మీ సేవా ఆడంగల్, రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్యూ-ఆర్, స్పేస్ యాప్‌ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటిలోకి వెళ్లాక సిస్టమ్స్ అడిగే వివరాలు అందజేయాలి. అది ఆధార్ వివరాలతో సరిపోవాలి. వెబ్‌ల్యాండ్‌లో నమోదైన మొబైల్ నెంబర్‌కు వన్‌టైమ్ పాస్‌వార్డు నెంబర్ వస్తుంది. ఆ తర్వాత పీడీఎఫ్ ఫార్మట్ మొబైల్ ఫోనుకు, ఈ మెయిల్‌కుగానీ పాస్ పుస్తకం వస్తుంది. దీనిని డౌన్‌లోడ్ చేసుకోని ప్రింట్ తీసుకోవచ్చు. వీటికి కూడా విశిష్ట క్యూఆర్ కోడ్ ఉంటాయి. మీ సేవా కేంద్రంలోనే పాస్ పుస్తకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

ఇసుకమే(త)ట

15 చోట్ల నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు

నేడు జరిగే టాస్క్‌ఫోర్స్ కమిటీలోనైనా చర్చించేనా..

గుంటూరు, ఆంధ్రజ్యోతి: ఎట్టకేలకు జిల్లా స్థాయి ఇసుక టాస్క్‌ఫోర్స్ కమిటీ భేటీ గురువారం ఉదయం జరగబోతోన్నది. కలెక్టర్ కోన శశిధర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఇసుక తవ్వకాల ప్రస్తుత పరిస్థితి, నిబంధనల ఉల్లంఘనలు, ప్రభుత్వం నూతనంగా తీసుకురాబోతోన్న విధానంపై చర్చిస్తారు. ప్రధానంగా ఇటీవలకాలంలో 15 చోట్ల ఇసుకమేటల తొలగింపునకు అనుమతులు ఇచ్చిన ప్రదేశాల్లో నిబంధనల ఉల్లంఘనలు యధేచ్ఛగా జరుగుతోన్న నేపథ్యంలో కమిటీ ఏమి నిర్ణయం తీసుకొంటుందనేది ఉత్కంఠగా మారింది. ఇసుక ఉచితంగా ప్రజలకు అందజేసే విషయంలో ఆటంకాలు కలిగించే ఏ ఒక్కరిని ఉపేక్షించబోమని సీఎం స్పష్టం చేసిన నేపథ్యంలో జిల్లాలో విచ్చలవిడిగా కొనసాగుతోన్న ఇసుక తవ్వకాలపై అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.


జిల్లాలో అచ్చంపేట, అమరావతి, తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, కొల్లిపర, కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లెలో ఇసుక తవ్వకాలు జరుగుతోన్నాయి. పూడిక తొలగింపు క్వారీలపై హరిత ట్రైబ్యునల్ స్టే విధించిన నేపథ్యంలో జిల్లాలో ఇసుకకు కొరత ఏర్పడిందని చెప్పి 15 చోట్ల ఇసుక మేటల తొలగింపునకు పట్టాభూముల్లో అనుమతులు ఇచ్చారు. అయితే వీటిని అడ్డం పెట్టుకొని ఇసుక మాఫియా ఏకంగా కృష్ణానదిని డ్రెడ్జర్లు, ఎక్స్‌కవేటర్లతో కుళ్లబొడవడం ప్రారంభించింది. నది పరిసరాల్లో లారీలు, యంత్రాలు నడపరాదన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టేశారు. ట్రాక్టర్లతో సంబంధం లేకుండా భారీ సామర్థ్యం కలిగిన లారీలను నడుపుతోన్నారు. కృష్ణా సెంట్రల్ విభాగం అధికారులను మాఫియా చెప్పు చేతల్లో పెట్టుకొని నదిలోకి రోడ్లను కూడా నిర్మిస్తోన్నది. ఇసుకమేటల తొలగింపునకు అనుమతిచ్చినా ఇసుక ధర దిగి వచ్చిందా అంటే లేదు. గతంలో ఎంతైతే ఉందో నేడు కూడా లారీకి రూ. 8 వేల వరకు వసూలు చేస్తోన్నారు. పోలీసు, రెవెన్యూ, పంచాయతీ శాఖలు ప్రేక్షకపాత్రకు పరిమితమైపోయాయి. ఏ ఇసుక క్వారీ వెనక ఎవరున్నారనేది అందరికి తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో గురువారం జరిగే టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం ఏ నిర్ణయం తీసుకొంటుందో చర్చ సర్వత్రా జరుగుతోన్నది.



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 22వరకు ఖాళీలు ఉన్నాయి.


ఆర్జిత సేవలు : బ్రహ్మోత్సవాల సందర్భంగా సేవా టిక్కెట్ల జారీని ఈదర్శన్ కేంద్రాలలో తాత్కాలికంగా నిలుపుదల చేశారు.

కాటేజీలు: సెప్టెంబర్ 7 నుంచి 22వరకు ఖాళీలు ఉన్నాయి. అక్టోబర్ 6 నుంచి నవంబర్ 27 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



అనాథలు, వీధి బాలల సంరక్షణకు స్పెషల్ డ్రైవ్

● జిల్లాలో పలుచోట్ల ఆపరేషన్ ముస్కాన్ ● 69 మంది బాలబాలికల గుర్తింపు
● చిన్నారులను పాఠశాలకు పంపండి ● రూరల్ ఎస్పీ అప్పలనాయుడు



సంరక్షించిన బాలలతో వినుకొండ పోలీస్ సిబ్బంది, బాలల సంరక్షణాధికారి నాగకోటేశ్వరరావు

గుంటూరు: తల్లిదండ్రులు లేని అనాథలు, ఇంటి నుంచి పారిపోయి వచ్చిన వీధి బాలలను సంరక్షించేందుకు రూరల్ జిల్లా పోలీసులు నడుం బిగించారు. రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు ఆదేశాల మేరకు బుధవారం రూరల్ జిల్లా పరిధిలో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, రైల్వే స్టేషన్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ల వెంట తిరుగుతున్న బాలబాలికలను సంరక్షించారు. చైల్డ్ ప్రొటెక్షన్ హోం సిబ్బందితో కలిసి పోలీసులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురజాలలో ఆరుగురిని, పిడుగురాళ్లలో 17 మందిని, సత్తెనపల్లిలో ఆరుగురిని, నరసరావుపేటలో 10 మందిని, చిలకలూరిపేటలో 13 మందిని, బాపట్లలో ఆరుగురిని, వినుకొండలో ఎనిమిది మందిని, తెనాలిలో ముగ్గుర్ని వెరసి జిల్లా వ్యాప్తంగా 69 మంది బాలబాలికలను సంరక్షించారు. ఆయా చిన్నారులు చెప్పిన వివరాల ఆధారంగా తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించారు. తల్లిదండ్రులు లేని అనాథలను చైల్డ్ ప్రొటెక్షన్ హోంకు అప్పగించారు.



చిన్నారులను పాఠశాలకు పంపండి - రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

చిన్నారులను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయడం, వీధుల వెంట వదిలివేయడం, కూలి పనులకు పంపడం చట్టరీత్యా నేరమని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. చిన్నారులను సంరక్షించేందుకు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు చిన్నారులను పాఠశాలకు పంపి చదివించాలన్నారు. చదువుకోవాల్సిన చిన్నారులు పరిశ్రమలు, కర్మాగారాలు, పత్తిమిల్లులు వంటి చోట్ల బాల కార్మికులుగా పని చేస్తూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. బాలకార్మికుల విషయంలో ఆయా పరిశ్రమలు, సంస్థల నిర్వాహకులు, చిన్నారుల తల్లిదండ్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పోస్టల్ నిధుల గోల్‌మాల్‌పై విచారణ



పోస్టల్ సిబ్బందిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మహిళలు

ప్రత్తిపాడు: మండల పరిధిలోని వంగిపురం పోస్టాఫీసులో నిధులు గోల్‌మాల్‌పై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ మొదలు పెట్టారు. పోస్టల్ సూపరింటెండెంట్ సత్యన్నారాయణ పర్యవేక్షణలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్స్ హని, భూలక్ష్మిలు ప్రాథమిక విచారణ చేపట్టారు. అసలు ఎంత మంది ఇక్కడ పోస్టల్ ఆర్‌డీలు ప్రారంభించారు, నెలకు ఎంత మొత్తం చెల్లిస్తున్నారు, ఇప్పటివరకు ఎవరెంత చెల్లించారు అన్న విషయాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నారు. బుధవారం 15 మంది ఖాతాదారుల పుస్తకాలను వెరిఫై చేశారు. ఇందులో రూ.70 వేలు గోల్‌మాల్ అయినట్లు అధికారులు గుర్తించారు.

పోలీసులకు బాధితుల ఫిర్యాదు

వంగిపురం పోస్టాఫీసులో డబ్బులు కట్టి మోసపోయిన కొందరు బాధితులు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీఐ రవి కుమార్, ఎస్ఐ శ్రీనివాసరావు గ్రామానికి వెళ్లి బాధితులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోరు వేయలేదని కత్తితో దాడి

రెంటచింతల: ఒకసారి బోరు వేశాడు.. నీళ్లు పడలేదు. మళ్లీ బోరు వేయమని అడిగితే తిరస్కరించాడు. దీంతో ఆగ్రహం చెందిన వ్యక్తి కత్తితో దాడి చేసి చంపడానికి ప్రయత్నించాడు. ఎస్ఐ వై కోటేశ్వరరావు బుధవారం తెలిపిన వివరాలిలా వున్నాయి. కొర్రా కొండానాయక్ బోర్ మిషన్ యజమాని దగ్గర పని చేస్తూ నూతన బోర్లకు సంబంధించి ఆర్డర్లు తెస్తుంటాడు. ఇటీవల మాచర్ల మండలం కొప్పునూరులో గుర్రపు సాంబయ్య పొలంలో బోరు వేశాడు. బోరులో పెద్ద సట్టుపడడంతో పాటు నీళ్లు పడలేదు. మళ్లీ బోరు వేయమని కోరగా కొండానాయక్ తిరస్కరించాడు. దీంతో ఆగ్రహం చెందిన సాంబయ్య మంగళవారం అర్థరాత్రి రాత్రి గ్రామానికి వచ్చి కత్తితో కొండానాయక్‌పై దాడి చేయగా గొంతుపై గాయమైంది. క్షతగాత్రుడ్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి చికిత్స చేస్తున్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు సాంబయ్యపై హత్యాయత్నం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

తండ్రిని హత్య చేసింది కొడుకే: సీఐ

రేపల్లె : చెడు వ్యసనాలకు బానిసై కన్న తండ్రిని తాటాకులు కోసే కత్తితో కిరాతకంగా నరికి చంపింది కోన బాబురావు అలియాస్ మరియదాసేనని రూరల్ సీఐ ఆంజనేయులు తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 27వ తేదీన చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం పంచాయతీ గాంధీనగర్‌లో నివాసముంటున్న కోన చిన్ననాగయ్య (73)ను చెడు వ్యసనాలకు బానిసయిన కుమారుడు బాబురావు హత్య చేసినట్లు విచారణలో తేలిందన్నారు. చిన్ననాగయ్య భార్య కొన్నాళ్ల క్రితం ఇల్లు వదిలి వెళ్ళిపోయిందని ఆమెను కూడా విచారిస్తున్నామని అవసరమైతే కేసు నమోదుచేస్తామని తెలిపారు. బాబురావును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

గోతంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం



మహిళ మృతదేహం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ శోభన్‌బాబు, ఎస్ఐ ఉదయ్‌బాబు

చిలకలూరిపేట : చిలకలూరిపేట-కోటప్పకొండ రహదారిలో పోతవరం సమీపంలో కల్వర్టు ప్రక్కన గోతంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం పడవేసి ఉండటాన్ని రూరల్ పోలీసులు బుధవారం కనుగొన్నారు. స్థానికులు అందించిన సమాచారంతో రూరల్ సీఐ యు శోభన్‌బాబు, ఎస్ఐ ఉదయ్‌బాబులు సంఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. మహిళ కాళ్లు, చేతులు కట్టివేయడంతోపాటు దుప్పటిలో చుట్టి గోతంలో కుక్కి అక్కడ పడవేసినట్టు గుర్తించారు. మహిళకు సుమారు 32 నుంచి 34 సంవత్సరాల వయసు ఉంటుందని భావిస్తున్నారు. పోతవరం వీఆర్వో దాసరి కోటిరాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేరే ప్రాంతంలో ఎక్కడైనా మహిళను హత్యచేసి ఇక్కడ పడవేసి ఉంటారేమోనని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ సీఐ యు శోభన్‌బాబు పేర్కొన్నారు.

మాచర్లలో చోరీలు

మాచర్ల: మాచర్ల పట్టణంలో మంగళవారం రాత్రి రెండుచోట్ల చోరీలు జరిగాయి. గడియారస్తంభం వద్ద గల మీసేవా కేంద్రంలో తలుపులు పగులగొట్టి దుండగులు ల్యాప్‌ట్యాప్‌ను చోరీ చేశారు. అలాగే రామాటాకీస్ లైనులోని నైమిషా పాలీక్లినిక్ మెడికల్ స్టోర్‌లో షట్టర్ తాళాలు పగులకొట్టి లోపలకు వెళ్లిన దొంగలు రూ.20 వేల నగదును అపహరించారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ సత్యకైలాష్‌నాథ్ తెలిపారు.

జవాను బాజీ మృతికి ఘన నివాళి



బాజి అంతిమయాత్రలో పాల్గొన్న ముస్లిం సోదరులు

కర్లపాలెం : కర్లపాలెం పాతూరు చెందిన సైనికుడు షేక్. బాజి పశ్చిమబెంగాల్‌లో సిల్‌గురి వద్ద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా మంగళవారం రాత్రి 12 గంటలకు బాజి మృతదేహాన్ని స్వగృహానికి తీసుకొచ్చారు. బాజి మృతితో భార్య ఫర్‌హీన్, సోదరుడు సుభాని, తల్లి కరీమున్, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పాతూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. బాజి మృతికి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సంతాపం తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్.సుభాని, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అజిజుల్లాబేగ్, ఎంపీటీసీ షేక్.బాజి, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పలుశాఖాధికారులు బాజి మృతికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్ర నిర్వహించి ముస్లిం శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిపారు.

క్వారీల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

మేడికొండూరు: క్వారీల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని మేడికొండూరు సీఐ బాలాజీ స్పష్టం చేశారు. క్వారీల్లో జరుగుతున్న పనులపై బుధవారం క్వారీ కాంట్రాక్టర్లను విచారించారు. ఫిరంగిపురం సంఘటన అనంతరం మేడికొండూరు మండలం పేరేచర్ల పరిధిలోని క్వారీలలోని పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా క్వారీలకు ఉన్న అనుమతులు, బ్లాస్టింగ్‌లు జరుగుతున్నాయా లేదా.. నిర్వహిస్తే తీసుకుంటున్న చర్యలు గురించి ఆయన కాంట్రాకర్లను ప్రశ్నించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, విచక్షణా రహితంగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సీఐ బాలాజీ విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎస్పీ ఆదేశాల మేరకు క్వారీలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలపై కాంట్రాక్టర్‌లకు అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఫిరంగిపురం తరహా సంఘటనలు పునరావృతంగా కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



క్వారీల వద్ద కాంట్రాక్టర్లను విచారిస్తున్న సీఐ బాలాజీ

పురుగుమందు తాగి పోస్టుమన్ మృతి



పిడుగురాళ్లరూరల్: పురుగుమందు తాగి పోస్టుమన్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మాచవరం మండలం కొత్తగణేశునిపాడు గ్రామానికి చెందిన జువాజి శ్రీనివాసరావు (34) మోర్జంపాడు గ్రామంలో పోస్టుమన్‌గా విధులు నిర్వహిస్తుంటాడని, విధుల్లో భాగంగా బుధవారం శ్రీనివాసరావు ఇంటి నుంచి బయటికి వచ్చినట్లు తెలిపారు. ఈక్రమంలో సాయంత్రం 4 గంటల సమయంలో ఖలీల్‌దాబా వద్ద మృతదేహాన్ని పోలీసులు గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికిచేరుకున్న బంధువులు మృతదేహం పోస్టుమన్ శ్రీనివాసరావుదిగా గుర్తించినట్లు తెలిపారు. సంఘటనా స్థలం వద్ద లభించిన ఆధారాల మేరకు శ్రీనివాసరావు పురుగుల మందు తాగి మృతిచెంది ఉంటాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు బాలికల వసతిగృహం ప్రారంభం

గురజాల: మండలంలోని పల్లెగుంత గ్రామంలో గల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు పోటు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

ఊసేలేని డంపింగ్‌యార్డులు?

- కంభంపాడు తప్ప మిగతా గ్రామాల పరిస్థితి ఏమిటి?
- రహదారుల పక్కనే చెత్తాచెదారం
- అధికారుల నిర్లక్ష్యం.. ప్రారంభానికి నోచని పనులు



బెల్లంకొండవారిపాలెం, కొప్పునూరు, కొత్తపల్లిలలో రహదారి పక్కన చెత్తాచెదారం



విజయపురిసౌత్ : మాచర్ల మండల పరిధిలోని కంభంపాడులో మాత్రమే డంపింగ్ యార్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగతా గ్రామాల్లో వాటి ఊసే లేదు. దీంతో గ్రామీణులు చెత్తాచెదారాలు, వ్యర్థాలను రహదారి మార్జిన్లకు ఇరువైపులా వేస్తున్నారు. వర్షం కురిసిన సమయంలో వర్షపు నీటితో కలిసి ఆ వ్యర్థాలు గృహాల్లోకి, రహదారిపైకి చేరుతున్నాయి. దీంతో గృహస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీనికితోడు గ్రామీణులు పలు వ్యాధుల బారినపడే ప్రమాదం పొంచి ఉంది. ప్రభుత్వం డంపింగ్‌యార్డుల నిర్మాణాలు జరపాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు.

పంచాయతీకి ఆదాయం ..

సాలిడ్ వెల్త్ ప్రాసెస్సింగ్ సెంటర్ కింద డంపింగ్‌యార్డులలోని తడి, పొడి చెత్తను వేరుచేస్తారు. భూమిలో కలిసిపోయే వ్యర్థాలతో వర్మీ కంపోస్టు తయారు చేసి పొలాల్లో ఎరువులుగా ఉపయోగించవచ్చు. గాజు, ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను పొడి చేసి విక్రయించుకునే అవకాశం ఉంది. వీటిని సీసీ రోడ్ల నిర్మాణంలో ఉపయోగిస్తారు. వ్యర్థాలను విక్రయించడం ద్వారా వచ్చిన సొమ్మును పంచాయతీల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. సుమారు 5 వేల జనాభా కలిగిన పంచాయతీల్లో ఐదుగురిని ఎంపిక చేసి, దీని ద్వారా ఉపాధిని కల్పిస్తారు. పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని, పల్లెల్లో మెరుగైన పారిశుధ్యం ఏర్పడే అవకాశముందని అధికారులు దృష్టి సారించకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం



మండలంలోని కంభంపాడులో డంపింగ్‌యార్డు పనులు చివరి దశకు చేరుకున్నాయి. మిగతా గ్రామాల్లో స్థల సేకరణ పూర్తయింది. పంచాయతీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డంపింగ్ యార్డు నిర్మాణ పనులు ప్రారంభించిన వారు మాత్రమే పంచాయతీ నిధుల నుంచి జనరల్ ఫండ్‌ను, 14వ ఆరి ట్థక సంఘం నిధులను ఉపయోగించుకోవచ్చు.

-గంగామోహన్, ఈవోపీఆర్డీ, మాచర్ల

గుంటూరు-మాచర్ల రహదారిపై..

ఎల్‌ఈడీ వెలుగులు

- తొలి విడతగా 200 విడుదల



అమర్చిన ఎల్‌ఈడీ బల్బులు

రెంటచింతల: ఎల్‌ఈడీ కాంతులతో మేజర్ పంచాయతి అయినా రెంటచింతల వెలిగిపోతోంది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న స్వప్నం ఎట్టకేలకు నెరవేరడంపై గ్రామస్తుల్లో హర్షం వ్యక్తమవుతోంది. సర్పంచ్ గుర్రాల రాజు, కార్యదర్శి జాన్‌పీరా, ఉన్నతాధికారులను ఒప్పించడంలో సఫలికృతులయ్యారు. బుధవారం తొలి విడతగా 200 ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేశారు. గుంటూరు-మాచర్ల ఆర్‌అండ్‌బీ రహదారిపై 16 చోట్ల ఈ బల్బులను ఏర్పాటు చేశారు. రెంటచింతలలో మొత్తం 556 విద్యుత్ స్తంభాలుండగా 200 ఎల్‌ఈడీ బల్బులను ఇచ్చారు. ఇప్పటి నుంచి 240 ఓల్టుల ఎల్‌ఈడీ కాంతితో వీధులన్నీ కాంతిమయం కానున్నాయి. ఒక్కో ఎల్‌ఈడీ బల్బు ఖరీదు రూ.7 వేలు. పలుకుతోంది.

రికార్డులు అందజేయని మిట్టగుడిపాడు కార్యదర్శి

రెంటచింతల: మండలం నుంచి బదిలీ అయిన మిట్టగుడిపాడు కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు రికార్డులు అప్ప జేప్పలేదని పీఆర్‌ఐఎస్ మాస్టర్ ట్రైనీ సురేష్‌కు తుమ్రుకోట కార్యదర్శి ఐ.శ్రీనివాస్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ మేరకు బుధవారం ఆయన మాట్లాడారు.గ్రామానికి చెందిన సమాచారం ఇవ్వకుండా సర్వే చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటి దాకా ఇక్కడ పనిచేసిన ఎన్.శ్రీనివాసరావు అచ్చంపేట మండలం గ్రంధసిరి గ్రామానికి బదిలీ అయ్యారని తెలపారు. స్పందించిన పీఆర్‌ఐఎస్ జిల్లా మాస్టర్ ట్రైనీ సురేష్, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.



కాలనీలో పర్యటిస్తున్న చలమారెడ్డి, యాగంటి

కాలనీలో వసతులు కల్పిస్తాం

మాచర్ల: పట్టణంలోని కోడెల శివప్రసాదరావు కాలనీలో బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి పర్యటించారు. కాలనీ వాసులు వసతుల లేమితో పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలనీలో మౌలిక వసతులను కల్పనకు కృషి చేస్తానని భరోసానిచ్చారు.. ప్రధానంగా తాగునీటి ఎద్దడి, సీసీ రోడ్లు, సైడు డ్రెయిన్లు ఏర్పాటుపై దృష్టి సారిస్తానని వివరించారు. ఈ పర్యటనలో మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, వేముల దుర్గా, దేవీబాయి, నర్రా యోగిరామయ్య, దేవరశెట్టి బ్రహ్మం, వంగవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హనుమంతునాయక్

గిరిజన దినోత్సవ సభను జయప్రదం చేయండి

మాచర్ల: వైసీపీ గిరిజన విభాగం ఆధ్వర్యాన గుంటూరులోని నగరంపాలెంలో గల కిలారి కోటేశ్వరరావు ఫంక్షన్ హాలులో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ గిరిజన దినోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరాజోత్ హనుమంత్‌నాయక్ కోరారు. పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు వైసీపీ జిల్లా పరిశీలకుడు బొత్స సత్యనారాయణ, శాసన సభ ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు మర్రి రాజశేఖర్, ఇంకా పలువురు హాజరవుతారని చెప్పారు. గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని, సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రమావత్ నర్సింగ్‌నాయక్, సభావత్ రవినాయక్, కేతావత్ హనుమానాయక్, కేతావత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెంటాలలో రహదారికి రూ.7 లక్షల మంజూరు

రెంటాల(రెంటచింతల): మండలంలోని రెంటాల బ్రహ్మంగారి ఆలయం నుంచి సొసైటీ కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.7 లక్షలు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసానాయక్ బుధవారం తెలిపారు. 130 మీటర్ల పొడవు, 4 మీటర్ల వెడల్పుండే ఈ రహదారి నిర్మాణానికి నిధులు గ్రామ పంచాయతీ వారు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ వారు మంజూరు చేశారని పేర్కొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



కేక్ కట్ చేస్తున్న ఆర్యవైశ్య యువజన సంఘం నేతలు

మాచర్ల రూరల్: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘ నేతలు తమ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి, పంచిపెట్టారు. అలాగే శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన వెంకయ్య కుమార్తె సీతామహాలక్ష్మి గృహంలో జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు కర్నాటి మస్తాన్‌రావు, కంభంపాటి అనిల్‌కుమార్, చిల్లంచర్ల సత్యనారాయణ, పుల్లారావు, చంటి, తుమ్మెపల్లి శ్రీధర్, ప్రసన్న, మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు.

మాతృత్వం మహిళలకు వరం

మంచికల్లు(రెంటచింతల): మాతృత్వం అనేది మహిళలకు వరమని మాచర్ల ఐసీడీఎస్ సిడీపీవో వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలోని మంచికల్లులో అంగన్‌వాడీల నేతృత్వంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం నాలుగు అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో కె సునీత, విక్టోరియా, కె శ్రీదేవి, ఎం జయమ్మ, ఎఎన్‌ఎం డి విజయలక్ష్మి, లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమాచారం ఆన్‌లైన్లో పొందుపరచాలి : ఎంఈవో

రెంటచింతల: మండల పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బాలబాలికల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఎంఈవో గంధ్రకోట వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 27, ఎయిడెడ్ ప్రైమరీ స్కూళ్లు 2, హైస్కూల్ 2, ప్రయివేట్ పాఠశాలలు 14 ఉన్నాయన్నారు. ఎన్‌రోలైన విద్యార్థుల సంఖ్య 8,726 అన్నారు. జులై 31 నాటికి 1వ తరగతిలో 790 మంది బాలబాలికలు చేరారని, 6వ తరగతిలో 994 మంది చేరారన్నారు. ఈనెలలో విద్యార్థులకు మొదటి యూనిట్ పరీక్ష నిర్వహించాలన్నారు.

పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ నియామకం

గురజాల: పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి ఆలయ నూతన చైర్మన్‌గా నల్లమోతు రామాంజనేయులు ఎన్నికయ్యారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆలయంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

మండల కేంద్రమైన రెంటచింతలలోని బస్టాండ్ సెంటర్లో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదభరితంగా మారింది. చేయి ఎత్తితే ఫీజులు తగిలేటట్టుగా ఉన్నాయి. నిత్యం వందలాది మంది బస్టాండ్‌కు వచ్చి వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. ఈ రద్దీ ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -(రెంటచింతల)







ప్రమాదం.. ప్రాణంతకరం

ఆటో వాలాలు తమ ఆటోను పుష్పక విమానంలా భావిస్తున్నారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు కిక్కిరిసి కూర్చున్నా మరొకరిని ఎక్కిస్తూనే ఉన్నారు. రహదారి ఎలా ఉన్నా పట్టదు. ప్రయాణికుల భద్రత ఊసే ఉండదు. మాచర్ల మండల పరిధిలోని పలువురు ఆటో వాలాల తీరిది. మండలంలోని గోపాలపురం గ్రామంలో ఓ ఆటోవాలా పరిమితికి మించి కూలీలను, ప్రయాణికులను ఎక్కించుకొని ఆటోను నడుపుతున్నాడు. రహదారి అధ్వానంగా, ప్రమాదభరితంగా ఉన్నప్పటికీ ఇవేవి పట్టించుకోకుండా 20 మందికి పైగానే జనాన్ని ఎక్కించుకున్నాడు. పోలీసులు, రవాణాశాఖ అధికారులు నిత్యం వాహనాల తనిఖీ నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నప్పటికీ కొందరు ఆటోవాలాలు వల్ల తమకు చెడ్డపేరొస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. -మాచర్ల రూరల్

ఆఫీసర్స్ వాయిస్

జనావాసాల్లో పందుల సంచారం నిషేధం

గిరికుమార్, మున్సిపల్ కమిషనర్, మాచర్ల



మాచర్ల రూరల్: జనావాసాల్లో పందుల సంచారాన్ని నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. పందుల పెంపకందారులు ఊరికి దూరంగా వాటిని పెంచుకోవాలి. జనావాసాల్లో కనిపిస్తే పందులను చంపేందుకూ వెనుకాడం. అలాగే ఆవుల కాపరులు వారి ఆవులను రోడ్లపైకి చేరకుండా చూసుకోవాలి. అవి రోడ్లపై చేరడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. పద్ధతి మార్చుకోకుంటే ఆవులను గోశాలకు తరలిస్తాం.

దుర్గి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్‌కమిషనర్	9849905838
సీఐ	9440796240
తహసీల్దారు	9849904027
ఎంపీడీవో	7032983499
ఎస్ఐ	9440796242
విద్యుత్ ఏఈ	9440812340
వ్యవసాయాధికారి	8886614203
హౌసింగ్ ఏఈ	9701451764
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100121471
పంచాయతీరాజ్ ఏఈ	9948646684
హార్టికల్చర్ అధికారి	8187890522
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9160717540
ఎంఈవో	9949510713

సినిమా గైడ్

వెంకటేశ్వర	గౌతమ్‌నంద
నాగార్జున	డీజే
శ్రీరామ	ఫిదా

మాచర్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.80, పచ్చిమిర్చి: రూ.60, బెండ:రూ.30, దొండ:రూ.20, బంగాళ దుంప: రూ.30, దోస:రూ.20, వంకాయలు: రూ.40, బీర:రూ.40, క్యారెట్:రూ.80, బీట్ రూట్:రూ.60, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.60, క్యాబేజి రూ40, మునక్కాయ(1):రూ.6, సొరకాయ:రూ.20.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

శిరిగిరిపాడు సర్పంచ్‌గా కోటేశ్వరరావు బాధ్యతలు



ఉత్తర్వులు అందుకుంటున్న కోటేశ్వరరావు

శిరిగిరిపాడు (వెల్దుర్తి): మండలంలోని శిరిగిరిపాడు సర్పంచ్‌గా జవిశెట్టి కోటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ఒప్పందంలో భాగంగా సర్పంచ్ గడిగండ్ల మార్కొండయ్య దీర్ఘకాలిక సెలవు పెట్టారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి, కార్యదర్శి మాచర్లయ్య నుంచి ఉత్తర్వులు అందుకున్నారు.

భవనాల మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలి

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో గల మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, కస్తూర్బా, మోడల్ స్కూళ్లకు మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని ఎంఈవోను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బుధవారం కోరారు. పాఠశాలల్లో ఎక్కడెక్కడ మరమ్మతులు చేయాలి, ఎంత నిధులు ఖర్చవుతాయి అనే దానికి ఎంఈవోకు రాతపూర్వకంగా నివేదించినట్లు పేర్కొన్నారు. మండలంలోని మోడల్ స్కూల్ ప్రహరీకి రూ. 8 లక్షలు అవసరమవుతాయని తెలిపారు. అలాగే మరుగుదొడ్లకు మరమ్మతులు ప్రహరీ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. రూ. 25 లక్షలు అవసరమవుతాయని ఎంఈవో గంగ్రకోట వెంకటేశ్వరరావు తెలిపినట్లు హెచ్ఎం పేర్కొన్నారు.

పల్నాడును జిల్లాగా ప్రకటించాలి

వెనుకబడిన పల్నాడు ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని టీడీపీ మండల అధ్యక్షుడు చప్పారపు అబ్బిరెడ్డి కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్నాడు ప్రాంతం అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉందన్నారు. తెలంగాణలో అనేక జిల్లాలను అక్కడి సీఎం ఏర్పాటు చేశారని, అలాగే నవ్యాంధ్రలోనూ నూతన జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు ప్రభుత్వం నడుం బిగించాలని కోరారు. ఎప్పటినుంచో చిరకాల వాంఛ అయిన పల్నాడును జిల్లాగా ప్రకటించాలని, కేంద్రంగా గురజాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, పీహెచ్‌సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెనిగండ్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ రమేష్‌బాబు, టౌన్ అధ్యక్షుడు గాదె పాతిమామర్రెడ్డి, హరిబాబు, మూలి రాజారెడ్డి, మల్లయ్య, మాజీ ఎంపీపీ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, సత్రశాల ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్షులు త్రిపుర గోవర్ధనరావు, నీలం మల్లయ్య, మాచర్ల మార్కెట్ యార్డు డైరెక్టర్ మున్నా ప్రభురాజు పాల్గొన్నారు.

పురవీధుల్లో కుక్కల స్వైరవిహారం



పట్టణంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రామా టాకీస్ వెనుకవైపు బజారులో వీటి సంచారం అధికంగా ఉండడం అందుకు నిదర్శనం. ఈ బజారులో కొన్ని ఖాళీ స్థలాలు ఉన్నాయి. వాటిని ఆవాసాలుగా మలుచుకుంటున్నాయి. స్థానికులు చెత్తాచెదారం ఖాళీ స్థలాల్లో పడవేస్తుండడంతో ఆ వ్యర్థాల చెంతకు చేరుతున్నాయి. నిత్యం విద్యార్థులు పలు స్కూళ్లకు ఈ బజారు గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -మాచర్ల

సత్రశాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలి



పూజలు నిర్వహిస్తున్న స్వామి శ్రీనివాసానంద

రెంటచింతల: పవిత్ర కృష్ణానది ఒడ్డున గల సత్రశాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని విశ్వధర్మ పరిరక్షణ వేదిక కన్వీనర్ స్వామి శ్రీనివాసానంద కోరారు. బుధవారం సత్రశాలలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడారు. సత్రశాల ఆధ్యాత్మిక నిలయంగా ఉందన్నారు. ఇక్కడ వివిధ రకాల అభివృద్ధికి అనువుగా ఉందనిన్నారు. పాలకులు చిత్తశుద్ధితో దృష్టి పెట్టాలని కోరారు. ఉత్తర వాహనిగా ప్రవహించే కృష్ణనది తీర ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ ప్రాంతంలో విశ్వామిత్రుడు తపస్సు చేసినట్లు చారిత్రక ఆధారా ద్వారా తెలుస్తోందన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే



అలుగురాజుపల్లి (విజయపురిసౌత్): మాచర్ల మండలంలోని అలుగురాజుపల్లిలో గల న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి కుమారుడు చక్రధర్‌రెడ్డికి, హైదరాబాద్‌కు చెందిన గుంటక వెంకటేశ్వరరెడ్డి కుమార్తె వెంకటదీప్తికు వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోటి కొండారెడ్డి, పిన్నెల్లి లక్ష్మారెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కుర్రి పున్నారెడ్డి, చల్లా నారపరెడ్డి, మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ జయపాల్‌రెడ్డి, జడ్పీటీసీలు వధూవరులను ఆశీర్వదించారు.

గోశాల ప్రారంభం



వెల్దుర్తి మండలంలోని పాపిరెడ్డికుంట తండాలో లాలునాయక్ ట్రస్టు ఆధ్వర్యాన బుధవారం గోశాలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విజయవాడకు చెందిన బీఎస్ఎన్ఎల్ ఎస్‌టీఈ రాఘవంశీ గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ రామచంద్రానాయక్, ఆంగోతు కృష్ణానాయక్, సర్పంచ్ ఇస్లావత్ లక్ష్మానాయక్, వాంకడావత్ లక్ష్మానాయక్ పాల్గొన్నారు. -(పాపిరెడ్డికుంటతండా, వెల్దుర్తి)

కల్తీ, నకిలీ సరుకులను అరికట్టాలి

● విజిలెన్స్ ఎస్పీకి మంత్రి ప్రత్తిపాటి ఆదేశాలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కల్తీ, నకిలీ సరుకులను మార్కెట్‌లో రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి పుల్లారావు అధికారులను ఆదేశించారు. అవినీతి, అక్రమ చర్యల వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడే వ్యవహారాలపై నిఘా పెంచాలన్నారు. గుంటూరు ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం మంత్రి పుల్లారావు విజిలెన్స్ ఎస్పీ శోభామంజిరి, ఇతర అధికారులతో సమీక్షించారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, బయోలు, కారం, ఆహార పదార్థాల వ్యాపారులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విజిలెన్స్ ఎస్పీ శోభా మంజిరి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలపై నిఘా పెంచామన్నారు. సమావేశంలో మన్నవ అనిల్, పావులూరి వీరయ్య, చిట్టిబాబు, ఆలోకం సత్యనారాయణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రత్తిపాటితో దుగ్గిరాల యార్డు చైర్మన్ భేటీ

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి గుంటూరు ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం భేటీ అయ్యారు. పసుపు వ్యాపారులు, రైతులు మంత్రితో వివిధ అంశాలపై చర్చించారు.

తల్లిపాలు అమృతంతో సమానం

జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : పిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానమని, తల్లి పాల ప్రాముఖ్యంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జానీమూన్ పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఆవరణలో బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సుఖ జీవనబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జానీమూన్ ప్రసంగిస్తూ పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలన్నారు. తల్లి పాలకు మించిన పౌష్టికాహారం శిశువులకు లేదన్నారు. పేద గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఇటీవల అన్న అమృత హస్తం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఈ పథకం గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే గర్భిణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కమిషనర్ హెచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ శిశువుకు ఆరు నెలలపాటు తల్లి పాలు ఇవ్వడమనేది రాష్ట్రంలో 55 శాతం అమలవుతున్నట్లు చెప్పారు. దీనిని వంద శాతం సాధించేందుకు ఉద్యమ స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో పేద గర్భిణులకు పౌష్టికాహారం అందించేందుకు న్యూట్రిషన్ మిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తల్లిపాలు ఆవశ్యకతపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని ఈ సందర్భంగా ప్రారంభించారు. ర్యాలీలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తల్లి పాలు అవశ్యకత తెలిపే ప్లేకార్డులను ప్రదర్శించారు. హిందూ కాలేజి సెంటర్‌లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న అరుణ్‌కుమార్, చైర్‌పర్సన్ జానీమూన్

పనుల్లో మున్సిపల్టీ

● నిధులున్నా నిర్లక్ష్యం ● సా...గుతున్న 14వ ఆర్థిక సంఘం పనులు
● కొన్ని మున్సిపాలిటీల్లో ఇంకా టెండర్ దశలోనే ..
● గుంటూరులో డ్రెయిన్ నిర్మాణాలకే రూ.28 కోట్లు
● టెండర్లు రద్దు.. మళ్లీ ఆహ్వానించిన జీఎంసీ అధికారులు

(ఆంధ్రజ్యోతి - న్యూస్ నెట్‌వర్క్)

ప్రభుత్వం పట్టణాభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు విడుదల చేస్తున్నది. అయితే వివిధ కారణాలతో పనులు ప్రారంభం కాకపోవటంతో పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. జిల్లాలోని గుంటూరు కార్పొరేషన్ సహా మిగిలిన మున్సిపాలిటీల్లో 14వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన 14వ ఆర్థిక సంఘం నిధులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిధుల్లో అత్యధిక భాగం డ్రెయిన్ల నిర్మాణానికే కేటాయించారు. దీంతో ఆ పనులు సక్రమంగా పూర్తికాక పోవడం.. ఇదే సమయంలో వర్షాలు పడటంతో ఆయా పట్టణాలు మురికి కూపాలుగా మారాయి. మే నెలలో 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. అయితే ఇప్పటికీ పలు మున్సిపాలిటీల్లో ఆయా పనులు టెండర్లు పిలిచే దశలోనే ఉన్నాయంటే ఆశ్చర్యం కాదు. 2018 మార్చిలోగా వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టాల్సి ఉంది. అయినా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నిధులు లేనప్పుడు లేవని కాలయాపన చేసే అధికారులు, పాలకులు నిధులు వచ్చిన సమయంలోనైనా అభివృద్ధి పనులు వేగంగా చేయాలని పట్టణవాసులు సూచిస్తున్నారు.

● గుంటూరులో 2017 - 18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన 14వ ఆర్థికసంఘం నిధులపై జీఎంసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇప్పటికి రూ.28 కోట్లు మంజూరు కాగా జీఎంసీ డ్రెయిన్ల అభివృద్ధికి కేటాయించింది. తొలి విడతగా మంజూరైన రూ.16.06 కోట్లతో పీకలవాగు అభివృద్ధికి కేటాయించారు. పీకలవాగుపై సంపత్‌నగర్, ఏటుకూరురోడ్డు కల్వర్టు నుంచి జాతీయ రహదారి సత్యసాయి ట్రస్టు వరకు అభివృద్ధికి నిధులు కేటాయించారు. అయితే ఈ పనులు టెండర్ల దశలోనే నిలిచిపోయాయి. రెండో విడత రూ.6.05 కోట్లు మంజూరుకాగా వీటిని కూడా పీకలవాగుకే కేటాయించారు. ఏటుకూరురోడ్డు కల్వర్టు నుంచి బొంతపాడురోడ్డు కల్వర్టు వరకు ఈ పనులను చేపట్టారు. మరోమారు మంజూరైన రూ.4 కోట్లతో డీఎస్‌నగర్‌లోని బృందావన్ అపార్టుమెంట్ ఎదురు నుంచి ఐపీడీ కాలనీ, వయా కబాడీ గూడెం, ఎల్‌ఆర్ కాలనీ, సంగడిగుంట వరకు నిధులను కేటాయించారు. ఇప్పటికీ ఒక పర్యాయం టెండర్లు ఆహ్వానించినప్పటికీ ఆయా టెండర్లలో కాంట్రాక్టర్లు సక్రమంగా పార్టిసిపేట్ చేయకపోవడంతో ఆ టెండర్ రద్దు చేసి మరలా టెండర్లను ఆహ్వానించారు. ప్రస్తుతం ఆ పనులు సాంకేతిక ఆమోదం వద్ద ఉన్నాయి.

● నరసరావుపేట పురపాలక సంఘంలో రూ 2.59 కోట్లతో ఆరు అభివృద్ధి పనులను చేపట్టింది. వీటిలో రెండు పనులు పూర్తి కావచ్చాయి. కోటప్పకొండ రోడ్డులో వరద నీటి కాలువల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయి. ప్రకాష్ నగర్‌లోని వివిధ ప్రాంతాలలో కూడా నాలుగు ప్రధాన వరద కాలువ పనులు ప్రారంభం కావాల్సి ఉంది. కన్యల ఆస్పత్రి ప్రాంతంలో మురుగు కాలువల నిర్మాణంపై స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేయటంతో పనులు నిలిచిపోయాయి. గతంలో ఉన్న కాలువల స్థానంలోనే కొత్తగా నిర్మించాలని ఆ ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కాలువ పై అక్రమ నిర్మాణం వుండటంతో మరో ప్రాంతం గుండా వరద నీటి కాలువలను నిర్మించే ప్రయత్నం మునిసిపాలిటీ చేయగా దీనిని ప్రజలు అడ్డుకున్నారు.

● 14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో మంగళగిరి పురపాలక సంఘం వెనుకబడి ఉంది. ఇప్పటివరకు రెండు విడతలుగా మంగళగిరికి రూ.4.25 కోట్లు విడుదలయ్యాయి. తొలి ఏడాది రూ.1.75 కోట్లు విడుదల కాగా వివిధ పనులకు టెండర్లను ఆహ్వానించగా, కేవలం రూ.75 లక్షల పనులకే స్పందన లభించింది. ఈ నిధులతో ఆత్మకూరు రోడ్డులోని హిందూ శ్మశానవాటిక, పాతమంగళగిరిలోని హిందూ శ్మశాన వాటికల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. మిగిలిన రూ.కోటి నిధులతో స్థానిక మెయిన్ బజారులో పక్కా కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రతిపాదించారు. రెండో విడత మంజూరైన రూ.2.5 కోట్లతో రాజీవ్ గృహకల్ప కింద మిగిలివున్న తొమ్మిది ఎకరాల్లో చెరువు కమ్ పార్కు అభివృద్ధిని చేపట్టాలని తొలుత ప్రతిపాదించారు. ప్రస్తుతం ఆ ప్రతిపాదనలు కూడా రద్దు చేసుకుని ప్రధానమైన డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్టు మునిసిపల్ ఇంజనీరు పీ.ఏడుకొండలు తెలిపారు.


● తాడేపల్లిలో 14వ ఆర్థిక సంఘం నిధులు తొలి ఏడాది రూ.1.60 కోట్లు విడుదల కాగా, రెండో సంవత్సరం రూ.1.80 కోట్లు విడుదలయ్యాయి. వీటితో పట్టణంలో ప్రధానంగా డ్రెయిన్ల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ టెండర్లను ఆహ్వానించారు. టెండర్లు ఖరారు చేసి పనులను ప్రారంభించాల్సి ఉంది.

● బాపట్ల పురపాలకసంఘానికి రూ.2,45,78,296 మంజూరయ్యాయి. మంజురైన నిధులతో 34 పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 10 పన్నులు పూర్తి చేశారు. ఇంకా కోటి 80 లక్షలకు సంబంధించిన పనులు పూర్తిచేయాల్సి ఉంది. రూ.2లక్షల లోపు వర్కులు 6, రూ.2 లక్షలకు పైబడిన వర్కులు 12 పూర్తి చేయాల్సి ఉంది. ఇందులో కొన్ని వర్కులకు టెండర్లు పిలిచి ఉన్నారు. మరి కొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి.

● వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో 14వ ఆర్థిక సంఘం నుంచి 2015-16, 2016-17 సంవత్సరాలకు గాను రూ.3,49,79,446 మంజూరయ్యాయి. వీటిలో రూ.2, 07,21,073లతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేస్తున్నారు. రూ.1,42,58,377లతో డ్రెయినేజీ కాలువలు, శానిటేషన్, టెక్నికల్ విభాగాలకు సంబంధించి పనులను చేసేందుకు టెండర్లను పిలవనున్నారు. అయితే ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి మరో రూ.50 లక్షల వరకు అవసమవుతాయని అధికారులు తెలిపారు.

● పొన్నూరు పురపాలక సంఘానికి 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.2.27 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా పట్టణంలోని 34 రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు. వీటిల్లో 18 పనులకు మాత్రమే టెండర్లు పిలిచారు. మిగిలినవి ప్రతిపాదనల దశలోనే నిలిచిపోయాయి. మూడు పనులు మాత్రం సాంకేతిక అనుమతి కోసం ఉన్నతాధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. 2015-16 సంవత్సరానికి రూ.1.54 కోట్లు మంజూరుకాగా 18 పనులను పనులు పూర్తిచేయగా మూడు పనులు మిగిలిఉన్నాయి.

● మాచర్ల పురపాలక సంఘ పరిధిలో 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.2.06 కోట్లు మంజూరయ్యాయి. సైడు కాలువలు, పైపులైన్లు, కొమ్మాళ్ల ఆధునీకరణకు ఈ నిధులు వినియోగించనున్నారు. ఈ పనులు పూర్తయితే పూర్తిస్థాయిలో కొమ్మాళ్ల కాలువ ఆధునికీకరణ పనులు జరిగినట్లే.



మాచర్ల వద్ద కొమ్మాళ్ల కాలువను ఆధునీకరణ చేసేది ఈ ప్రాంతంలోనే..

● పిడుగురాళ్ల పురపాలక సంఘానికి 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.4,01,89,447 మంజూరయ్యా యి. సిమెంట్‌రోడ్లు, తాగునీటి సరఫరా, పలు వీధుల్లో మైనర్ మరమ్మత్తులకు రూ.66,32,973లు ఖర్చుచేశారు. రూ.3,35, 56,474లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టారు.

● చిలకలూరిపేట మున్సిపాలిటీలో 14వ ఆర్థిక సంఘం నుంచి 2015-16కు గాను రూ.2.36 కోట్లు, 2016-17 సంవత్సరానికి రూ.3.42కోట్లు కేటాయించారు. ఏడు పనులకు టెండర్లు పూర్తి చేశారు. మూడు పనులు మాత్రమే నిర్మాణదశలో ఉన్నాయి. 2016-17 సంవత్సరానికి సంబంధించి 13 పనులలో 5 పనులు సీడీఎంఏ అడ్మినిస్ట్రేటివ్ మంజూరు ఉత్తర్వులు రావాల్సి ఉంది. మిగిలిన 8 పనులకు ప్రతిపాదనలు పంపించారు.

● సత్తెనపల్లి పురపాలక సంఘానికి 2015-16 సంవత్సరంలో రూ.కోటి 43 లక్షల 99 వేల 258 మంజూరయ్యాయి. 2016-17 సంవత్సరానికి రూ.2 కోట్ల 11 లక్షల 22 వేల 625 మంజూరయ్యాయి. ఇందులో 7 లక్షల 76 వేలు మాత్రమే నేటికి ఖర్చయ్యా యి. 2 కోట్లతో పట్టణంలో 4 చోట్ల ఔట్‌పాల్ డ్రెయిన్స్, రైల్వేస్టేషన్ రోడ్డులోని వాకింగ్ ట్రాక్ వద్ద రూ.98 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.



బ్యాక్‌లాగ్ పోస్టులకు ఓకే

- చక్రపాణి కమిటీ నివేదిక పరిశీలనకు మరో కమిటీ
- వర్సిటీలో ఎమ్మెస్సీ యోగా కోర్సు ప్రారంభానికి అంగీకారం
- పలు తీర్మానాలకు ఆమోదం తెలిపిన పాలకమండలి సభ్యులు

ఏఎన్‌యూ: వర్సిటీలో గతంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు వర్సిటీ పాలకమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో వెలువడిన వార్తా కథనాలకు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డాక్టర్ చక్రపాణి కమిటీ నివేదికను పాలక మండలి ఆమోదించింది. ఈ నివేదిక ఆధారంగా ఆ తదుపరి చర్యలు చేపట్టేందుకు ఈసీచే సబ్ కమిటీ ఏర్పాటుకు సిఫార్సు చేసింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమిటీ హాలులో బుధవారం జరిగిన పాలకమండలి సమావేశంలో చేపట్టిన తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. సమావేశం అనంతరం వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య జాన్‌పాల్ ఆయా అంశాలను విలేకర్లకు వివరించారు. జియాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్, మైక్రో బయాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగాయి. నాన్ టీచింగ్ పోస్టుల విషయంలో, గతంలో పరీక్ష నిర్వహించి ఫలితాలు వెల్లడించ లేదు. ఈ అంశంపై పాలక మండలి సబ్ కమిటీ నియమించడానికి ఆమోదంతో పాటు కమిటీ పరిశీలన అనంతరం తగిన నిర్ణయం తీసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. వర్సిటీలో రెగ్యులర్ ప్రాతిపదికన రెండేళ్ల ఎమ్మెస్సీ యోగా కోర్సు ప్రారంభానికి సభ్యులు ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 41 అమలుకు తీర్మానం చేశారు. ప్రొఫెసర్‌లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభానికి గ్రీన్‌సిగ్నల్ పడింది. పోస్టుల రోస్టర్ పాయింట్స్ నిర్ణయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆమోదం లభించిన తరువాత నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమకానికి ప్రభుత్వం కామన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని నిర్ణయించింది. జీవో నెంబర్ 107, 121లను అడాప్ట్ చేసుకునేందుకు సభ్యులు తీర్మానించారు. వర్సిటీ పరిధిలో వివిధ హోదాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆఖరి వేతనాన్ని బట్టి పెన్షన్ ఫిక్స్ చేయాలని నిర్ణయించారు. ఇటీవల వర్సిటీ ఆర్కిటెక్చర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించిన 16 పోస్టులను కాంట్రాక్ట్, అడహాక్ ప్రాతిపదికగా నియమించేందుకు ఆమోదం లభించింది. వర్సిటీ ఫార్మసీ కళాశాలలో 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికగా భర్తీ చేయడానికి అనుమతి లభించింది. ఇటీవల మృతి చెందిన వర్సిటీ ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద పెట్టుకున్న మూడు అర్జీలను ఆమోదించారు. లా విభాగం పూర్వ విద్యార్థుల వినతి మేరకు లీగల్ రీసెర్చ్‌సెంటర్ భవన నిర్మాణానికి అనుమతి లభించింది. సెప్టెంబర్‌లో నిర్వహించే వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రముఖులకు డాక్టరేట్ ప్రదానం చేయడానికి మూడు పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపారు. 20 సంవత్సరాల పైబడి బోధనానుభవం ఉన్న అధ్యాపకులకు 50 శాతం వేతనం పెంపుదల చేస్తూ పాలక మండలి ఆమోదం తెలిపింది. వర్సిటీ ఆర్కిటెక్చర్ కళాశాలలో హిస్టరీ విభాగంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు కిరణ్‌కుమార్, సుధాకర్‌పై విచారణ అధికారి ఆచార్య ఎల్ జయశ్రీ అందజేసిన నివేదికకు ఆమోదం లభించింది. డాక్టర్ సుధాకర్‌కు ఉద్యోగం రెన్యూవల్‌కు పాలకమండలి తిరస్కరించింది.

రూసా నిధులతో రీడింగ్ హాలు, స్విమ్మింగ్ పూల్

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ పరిధిలోని రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రూసా) నిధులతో వర్సిటీలో రీడింగ్ హాలు, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ తెలిపారు. గ్రంథాలయం పక్కన రూ.2.08 కోట్లతో లోటస్ మాదిరిగా రీడింగ్ హాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు త్వరలో చేపడతామన్నారు.

జీఎస్టీపై

ముక్స్ కోర్సు ప్రారంభం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నూతనంగా జీఎస్టీ పై ముక్స్ కోర్సును బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ ప్రారంభించారు. వర్సిటీ కమిటీ హాలులో జరిగిన కోర్సు ప్రారంభం అనంతరం ఆదిత్యానాథ్ దాస్ మాట్లాడుతూ వినియోగదారులు, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలకు కోర్సు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రధానంగా కామర్స్ విద్యార్థులకు ఉపయోకరంగా ఉంటుందన్నారు. కోర్సును ఐదు విభాగాలుగా రూపొందించారు. పన్ను, సేవ దారులకు సులభతరంగా ఉండేటట్లు కోర్సును రూపొందించారు. కార్యక్రమంలో టాక్స్ కన్సల్టెంట్ మనీష్ భల్లా, వీసీ ఆచార్య ఎ రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కే జాన్‌పాల్, అంతర్జాతీయ విద్యార్థి విభాగ కో ఆర్డినేటర్ ఆచార్య జీఎస్ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వర్సిటీలో జీఎస్టీ, ముక్స్ కోర్సును ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్

మిర్చి రైతులకు నాట్స్ సహకారం

యార్డును సందర్శించిన ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి - **గుంటూరు:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మిర్చి రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ హామీ ఇచ్చారు. బుధవారం గుంటూరుకు వచ్చిన ఆయన ఎన్‌ఆర్ఐ ప్రతినిధులతో కలిసి మిర్చియార్డుని సందర్శించారు. యార్డులో అమలు జరుగుతున్న ఈ-మార్కెటింగ్ విధానాన్ని పరిశీలించి సిబ్బందితో చర్చించారు. అనంతరం యార్డు పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. సాంకేతిక సహకారంతో మిర్చియార్డును మరింత అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు, రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు సహకరిస్తామన్నారు. ఇటీవలే యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు అమెరికా పర్యటనలో ఎన్‌ఆర్ఐలను కలిసి యార్డు అభివృద్ధిలో భాగాస్వామ్యం కావాలని కోరారని తెలిపారు. యార్డు నుంచి అమెరికాకు ఎగుమతులు పెరగాల్సి ఉందన్నారు. యూఎస్ ప్రమాణాలకు అనుగుణంగా మిర్చిని పండించాలన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా పండించిన మిర్చికి డిమాండ్ ఉందన్నారు. చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటూ మాతృభూమిని మరువకుండా ఈ ప్రాంతంలోని రైతుల స్థితిగతులను తెలుసుకుని వారికి సహకరించేందుకు నాట్స్ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈనామ్ పద్ధతిని సజావుగా అమలు చేస్తామన్నారు. నాట్స్ సౌజన్యంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యార్డును కాగిత రహిత పాలనకు తీసుకువస్తామన్నారు. సాంకేతికంగా కల్తీ విత్తనాలు, కల్తీ క్రిమి సంహారక మందులను ఏ విధంగా గుర్తించవచ్చునో చర్చిస్తామన్నారు. ఇప్పటికే భూసార పరీక్ష ద్వారా ఏ పంట ఏ నేలకు సరిపోతుందో అమెరికాలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎన్‌ఆర్ఐ ప్రతినిధి నందూ మాట్లాడుతూ యార్డుతో తనకు దీర్ఘకాలంగా అనుబంధం ఉందన్నారు. యార్డులో గేటు ఎంట్రీ, బిడ్డింగ్, కొనుగోలు లాంటి ప్రతీ అంశాన్ని తాము క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. లోపాలను సవరించేందుకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు సెక్రెటరీ ఎం దివాకర్, వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు దర్శి వెంకటేశ్వరరావు, బాణావత్ రాజీ, తాళ్ల నాగరాజు, సింగంశెట్టి వీరయ్య, శ్రీరాం రాజీవ్ ఆనంద్, పసుపులేటి శ్రీనివాసరావు, ఎస్ఎస్‌పీ జాదా, మన్నవ వెంకటేశ్వరరావు, షేక్ చినబాజీ, జంపని శ్రీనివాసరావు, ఎగుమతిదారుల సంఘం నాయకుడు జుగరాజ్ భండారి, వినయ్, దిగుమతిదారుల సంఘం నాయకుడు పమిడి కృష్ణ, యార్డు అధికారులు ఇస్మాయిల్, శ్రీకాంత్, ఎన్‌ఆర్ఐ శ్రీహరి మందాడి తదితరులు పాల్గొన్నారు.



మిర్చియార్డులో ఈ-మార్కెటింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న నాట్స్ ప్రతినిధులు, చైర్మన్ మన్నవ

సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రుణాలు ఇవ్వాలి

● ఎంఎస్ఈ డీసీ అధ్యక్షుడు రామారావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు పెద్దఎత్తున బ్యాంకులు రుణాలు ఇవ్వాలని సూక్ష్మ, చిన్న పరిశ్రమల వ్యాపారాల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు బీవీ రామారావు అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సూక్ష్మ, చిన్న పరిశ్రమలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆ సంస్థ ఛైర్మన్ రామారావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమాన్ని ఎస్‌బీఐ డీజీఎం ఎం.నారాయణప్రసాద్ మిశ్రా, ఎల్‌డీఎం మానం సుదర్శనరావు, ఇండియన్ బ్యాంక్‌కు చెందిన బుల్లి కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఛైర్మన్ రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రప్రభుత్వం క్షేత్రస్థాయిలో సూక్ష్మ, చిన్నపరిశ్రమలకు పెద్దఎత్తున రాయితీలు ఇస్తున్నట్లు చెప్పారు. బ్యాంకులు పారిశ్రామికవేత్తలకు రుణాలిస్తే వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. విభజన తరువాత రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెరిగితే క్షేత్రస్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలస్థాపనకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు.

ఎస్‌బీఐ డీజీఎం ఎం.నారాయణప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు పెద్దఎత్తున రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ద్వారా పరిశ్రమలకు రాయితీలిచ్చి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా పరిశ్రమల స్థాపన, అభివృద్ధి, మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రాబ్యాంక్‌కు చెందిన ఆర్‌వీ రాజు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో చిన్నతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందితే పట్టణ ప్రాంతాలకు వలసలు ఆగిపోతాయన్నారు. ఇండియన్ బ్యాంక్‌కు చెందిన కె. బుల్లికుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నాబార్డు సబ్సిడీలతో వస్తున్నట్లు చెప్పారు. సిండికేట్ బ్యాంక్ ఆర్ఎం ఎస్ . హరీష్‌బాబు మాట్లాడుతూ రాజధాని పరిసర ప్రాంతాల్లో ఐటీ రంగం అభివృద్ధికి కొత్త ప్రణాళికలు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పలువురు పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉన్నా పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి పీవీ నారాయణ, రొంపిచర్ల మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఎస్ఈ డీసీ అధ్యక్షుడు రామారావు, వేదికపై ఎస్‌బీఐ డీజీఎం మిశ్రా, ఎల్‌డీఎం సుదర్శనరావు తదితరులు

సహకార గిడ్డంగులకు స్థలాలు

● పంచాయతీల్లో కేటాయించాలి

● మంత్రి లోకేష్‌కు మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కంచి రామారావు వినతి



మంత్రి లోకేష్‌తో భేటీ అయిన మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కంచి రామారావు, గుంటూరు డీసీఎంఎస్ ఛైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి క్షేత్రస్థాయిలో సహకార సంఘాలకు గ్రామ పంచాయతీలలో గిడ్డంగుల నిర్మాణానికి స్థలం కేటాయించాలని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కంచి రామారావు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. సహకార వ్యవస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాలకు గిడ్డంగుల నిర్మాణం, ఇతర అంశాలపై వెలగపూడి సచివాలయంలో బుధవారం మంత్రి లోకేష్‌తో కంచి రామారావు, గుంటూరు డీసీఎంఎస్ ఛైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ ఛైర్మన్ రామారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసే గిడ్డంగులు ఎక్కువగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో గిడ్డంగులు ఉంటే ధరలు లేని సమయంలో రైతుబంధు పథకం ద్వారా రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కుర్తి సాంబశివరావు మాట్లాడుతూ డీసీఎంఎస్‌ల ద్వారా కందులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు డీసీఎంఎస్‌ల ద్వారా కందిపప్పు, ఇతర వస్తువులు పంపిణీచేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సహకార వ్యవస్థలను బలోపేతం చేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీ రాజ్, సహకార, ఇతర ప్రభుత్వ సంస్థలు సమన్వయంగా పనిచేస్తే రైతులు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో రఘు ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బీఆర్ శెట్టి హెల్త్ ఇనిస్టిట్యూట్‌కి కేటాయించనున్న పిచుకలపాలెం రెవెన్యూలోని భూములను పరిశీలిస్తున్న సీఆర్‌డీఏ అధికారులు

రాజధాని సిగలో ఆరోగ్య సంస్థలు

● అమరావతికి రెండు అంతర్జాతీయ హెల్త్ ఇనిస్టిట్యూట్‌లు రాక

● 10న బీఆర్ శెట్టి మెడికల్ హెల్త్ కేర్ సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

● పిచుకలపాలెంలో వంద ఎకరాల కేటాయింపు

● 16న నవులూరులో ఇండో- యూకే ఇనిస్టిట్యూట్‌కు శంకుస్థాపన

తుళ్లూరు: రాజధాని అమరావతి విజ్ఞాన ఖనిగా మారబోతుంది. ఇప్పటికే జాతీయస్థాయి గుర్తింపు పొందిన విట్, ఎస్ఆర్ఎం విద్యాసంస్థలు ప్రవేశించి బోధనను ఆరంభించిన సంగతి తెలిసిందే. మరో రెండు అంతర్జాతీయ హెల్త్ విద్యాసంస్థలైన బీఆర్ శెట్టి మెడికల్ సిటీ హెల్త్ కేర్ అండ్ రీసెర్చ్, కింగ్ కాలేజీ ఆఫ్ లండన్‌కు చెందిన ఇండో-యూకే హెల్త్ ఇనిస్టిట్యూట్‌లు రాజధాని అమరావతిలో ఏర్పడబోతున్నాయి. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిచుకలపాలెం రెవెన్యూలోని వంద ఎకరాల్లో నెలకొల్పుతున్న బీఆర్ శెట్టి మెడికల్ ఇనిస్టిట్యూట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఇదే నెల 16న మంగళగిరి మండలం నవులూరు రెవెన్యూలోని 50 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఇండో- యూకే హెల్త్ ఇనిస్టిట్యూట్‌కు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. పిచుకలపాలెంలో శెట్టి ఇనిస్టిట్యూట్‌కి కేటాయించే భూములను బుధవారం సీఆర్‌డీఏ భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, సర్వే అధికారులు, ఎకనామిక్ డెవలప్‌మెంటు డైరెక్టర్ నాగిరెడ్డి, బీఆర్ శెట్టి ప్రతినిధి ప్రజీత్ వాసుదేవన్ పరిశీలించారు. బీఆర్ శెట్టి ప్రధాన ఇనిస్టిట్యూట్ అబుదాబీ దేశంలో నెలకొల్పబడి ఉంది. మన దేశంలో కూడా ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయి. రాజధాని అమరావతిలో ఆ సంస్థ తన ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పటానికి ఆసక్తి కనబరచటంతో వంద ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది.

ఔటర్‌కు మోక్షం ఎప్పుడు?

కంచికచర్ల, నందిగామ పట్టణాల వెలుపల

ఏళ్లు గడుస్తున్నా కంచికచర్ల, నందిగామ పట్టణాల వెలుపల గల ఔటర్ రోడ్డు (బైపాస్) విస్తరణకు మోక్షం కలగటం లేదు. తరుచుగా ప్రమాదాలు జరుగుతుండటంతో బైపాస్ డేంజర్ జోన్‌గా మారింది. విజయవాడ ఎంపీ కేశినేని నాని కృషి వల్ల విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపినప్పటికీ నిధులు మాత్రం మంజూరు కాలేదు.



కంచికచర్ల చెరువు కట్ట ప్రారంభమైన అవుటర్ రోడ్డు

● కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం

● తరచూ ప్రమాదాలు

కంచికచర్ల: దశాబ్దన్నర క్రితం విజయవాడ - నందిగామ మధ్య జాతీయ రహదారిని నాలుగులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేశారు కానీ కంచికచర్ల, నందిగామ పట్టణాల మీదుగా వెళుతున్న రెండు లైన్ల రోడ్డును నాలుగులైన్లగా విస్తరించలేదు. పట్టణాల వెలుపల కొత్తగా రెండు లైన్ల రోడ్డు నిర్మించారు. వాస్తవానికి వెలుపల రోడ్డు బైపాస్ కాదు. హైదరాబాదు వైపు వెళ్లే వాహనాలు కొత్త రోడ్డు మీదుగా, విజయవాడ వైపు వెళ్లే వాహనాలు ఈ రెండు పట్టణాల్లోని పాత రోడ్డు మీదుగా వెళ్లాలి. ఈ రెండు పట్టణాల వద్ద వాహన చోదకులు వన్‌వే పాటించటం లేదు. వాహనాలు ఎదురురావటం వల్ల తరుచుగా ప్రమాదాలు జరుగు తున్నాయి. 15 ఏళ్లుగా ఈ రెండు పట్టణాల వద్ద కేవలం రాంగ్‌రూట్‌లో ప్రయాణించటం వల్ల జరిగిన ప్రమాదాల్లో వందల మంది మృత్యువాత పడ్డారు. రోడ్డు భద్రతాసమావేశాల్లో రోడ్డు విస్తరణ అంశం పలుసార్లు ప్రస్తావనకు వచ్చినా అమలుకు నోచుకోవడం లేదు.

ఈ అంశమై విజయవాడ ఎంపీ కేశినేని నాని లోక్‌సభలో ప్రస్తావించారు.. ఆయన కృషి వల్ల రెండు లైన్ల కొత్త రోడ్డు విస్తరణకు ఏడాది క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. సమగ్ర నివేదిక పంపాల్సిందిగా జాతీయ రహదారులశాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ కల్వర్టులు, వంతెనలు, అండర్‌పాస్‌లు నిర్మించాలన్నది అధికారులు సర్వే చేశారు. కొద్దినెలల క్రితం ఔటర్ రోడ్డులో పలు చోట్ల డ్రిల్లింగ్ చేసి మట్టి శాంపిల్స్ సేకరించారు. డీపీఆర్‌తో పాటుగా స్ట్రక్చర్ల డిజైన్‌ను కూడా అధికారులు కేంద్రానికి పంపినట్టు తెలిసింది. ఇంతవరకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు.

విస్తరణ ప్రాజెక్టు సాధించి తీరుతా

ఔటర్‌రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు తప్పకుండా కేంద్రం నిధులు మంజూరుచేస్తుంది. ఆరులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ. 600 కోట్లు అవసరం. గ్రామాలకు వెళ్లే రోడ్ల క్రాసింగ్‌ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించాల్సి ఉంది. ప్రమాదాలు జరగకుండా ఉన్నత భద్రతా ప్రమాణాలతో రోడ్డు అభివృద్ధి చేస్తాం. ఈ విషయంలో ఏలాంటి అనుమానాలకు తావులేదు.

- కేశినేని నాని, విజయవాడ ఎంపీ

ఒక దేశం-ఒక పన్ను విధానంతో దేశ కీర్తి విశ్వవ్యాపితం

● గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఒకదేశం- ఒక పన్ను విధానం భారత దేశకీర్తిని విశ్వవ్యాపితం చేసిందని గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. బుధవారం లోక్‌సభలో జీఎస్టీ బిల్లుపై జరిగిన చర్చలో ఎంపీ జయదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా, చైనా లాంటి అగ్రదేశాల కంటే భారత్‌దేశ మార్కెట్ పురోగతి బాటలో ఉందన్నారు. జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. జీఎస్టీపై ప్రజల్లో ఇంకా కొంత గందరగోళం నెలకొన్నా ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోందన్నారు. పచ్చిమిరపకాయలపై జీఎస్టీ లేదని, మరోవైపు ఎండు మిర్చిపై 5 శాతం పన్ను విధించారని తెలిపారు. మిర్చిని ఎండబెట్టి ఎగుమతి చేస్తున్నారు కాబట్టి పన్ను విధించడం సరి కాదన్నారు. దీనిపై కేంద్రం పునరాలోచన చేసి జీఎస్టీ నుంచి ఎండుమిర్చికి మినహాయింపు ఇవ్వాలని కోరారు. పసుపు విషయంలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తోన్నారని తెలిపారు. ఎండబెట్టిన పసుపుపై 5శాతం పన్ను విధిస్తోన్నారని, ఆరబెట్టని పసుపుపై ఎలాంటి పన్ను లేదన్నారు. ఈ విధానాల వల్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీని వలన విదేశీ ఎగుమతులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

నరసరావుపేట, తెనాలిల్లో మోకీలు మార్పిడి ఆపరేషన్లు

- **అక్కడి ప్రభుత్వాస్పత్రులను పరిశీలిస్తా...**
- **జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ నరేంద్రరెడ్డి**
- **ఇంప్లాంట్లు విరాళంగా అందించేందుకు సిద్ధం**

గుంటూరు (మెడికల్): గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో నిర్వహిస్తున్న మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలను ఇకపై నరసరావుపేట, తెనాలి ప్రభుత్వాస్పత్రుల్లో కూడా నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు బీఎంఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. త్వరలో తాను ఆ రెండు ప్రభుత్వాస్పత్రులను సందర్శించి అక్కడ అందుబాట్లో ఉన్న ఆపరేషన్ థియేటర్లను, ఇతర వసతులను పరిశీలించి సంబంధింత వైద్యాధికారులతో చర్చిస్తానని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మోకీలు మార్పిడి ఆపరేషన్లను గత వారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ల కోసం ఇప్పటికే 180 మంది రోగులు పేర్లు నమోదుచేయించుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నరసరావుపేట, తెనాలి ప్రభుత్వాస్పత్రుల్లోనూ ఈ ఆపరేషన్లు ప్రారంభిస్తే కొత్తవారికి త్వరగా మోకీలు మార్పిడి చేయించుకొనే అవకాశం లభిస్తుందని డాక్టర్ నరేంద్రరెడ్డి అభిప్రాయపడ్డారు. తన వ్యక్తిగత ఖర్చుతో నీ ఇంప్లాంట్లను విరాళంగా ఇచ్చేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆయా ప్రభుత్వాసుపత్రుల్లో స్థానిక ఆర్థోపెడిక్ సర్జన్లతో కలసి తానూ టోటల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఆర్థోపెడిక్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఒశాప్) ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న డాక్టర్ నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గతేడాది ఆగస్టులో గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఒకేరోజు పది మందికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్థోపెడిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్‌కపూర్ కూడా హాజరయ్యారు. నిరుడు జనవరిలో గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు మోకీలు ఆపరేషన్ చేసిన వైద్య బృందంలో డాక్టర్ నరేంద్రరెడ్డి కూడా ఉన్నారు. నవ్యాంధ్రలో ఇప్పటికే మూడు వేలకు పైగా మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు చేసిన ఆయన నీ రీప్లేస్‌మెంట్ ఆపరేషన్లకు గుంటూరు మెడికల్ హబ్‌గా మారుతున్నట్లు తెలిపారు.



ప్రభుత్వాస్పత్రిలో మోకీలు ఆపరేషన్ చేస్తున్న డాక్టర్లు వరప్రసాద్, శివయ్య

జీజీహెచ్‌లో కొనసాగుతున్న సర్జరీలు

గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు కొనసాగుతున్నాయి. ప్రతి బుధ, శనివారాల్లో ఈ ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ఇద్దరు రోగులకు మోకీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించారు. ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ జి.వరప్రసాద్, సహచర వైద్య బృందం ఆపరేషన్ నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ శివయ్య పోట్ల ఈ ఆపరేషన్ నిర్వహణలో సాంకేతిక సహకారం అందించారు. గత వారం నిర్వహించిన శస్త్రచికిత్సల్లో ప్రైవేటు ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డితోపాటు డాక్టర్ కంచర్ల రాంప్రసాద్ కూడా సాంకేతిక సహకారం అందించారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో వంద మంది రోగులకు సరిపోయేవిధంగా నీ ఇంప్లాంట్లను ప్రభుత్వం సరఫరా చేసిన విషయం విదితమే.

అరచేతిలో

తపాలా సేవలు



పోస్టుఇన్ఫో యాప్ ముఖ చిత్రం

- పోస్టు ఇన్ఫో యాప్‌తో బహుళ ప్రయోజనాలు
- ఆన్‌లైన్‌లో సేవలు అందుబాటులోకి

కేంద్ర ప్రభుత్వం తపాలా సేవల్ని విస్తృతం చేసేందుకు ఆన్‌లైన్ సౌకర్యం కల్పించింది. దీంతో ఆ శాఖ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. సెల్‌ఫోన్ వాడకం, సమాచార వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తర్వాత తపాలా శాఖ ఒడిదుడుకులకు గురైన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం సాంకేతికతతో విభిన్న సేవలతో దూసుకెళ్తోంది. గ్రామీణ ప్రాంతాల శాఖలను సైతం ఆన్‌లైన్‌తో అనుసంధానమవుతూ తమ సేవలు అందిస్తూనే క్రమంగా బ్యాంకులు, బీమా సంస్థల రూపం సంతరించుకుంటున్నాయి. తాజాగా ప్రజలకు తమ సేవల వివరాలు తెలిపేందుకు పోస్ట్‌ఇన్ఫో యాప్ నూతన వెర్షన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. యాప్‌లో కొత్త ఫీచర్లు, వేగవంతమైన సేవలతో ప్రజలకు చేరువవుతోంది.

-చిలకలూరిపేట అర్బన్

● యాప్ సేవలు..

జీవిత బీమా పాలసీలకు సంబంధించిన వివరాలు, బీమాలకు సంబంధించి ప్రీమియం, కాలపరిమితి తదితర అంశాలు తెలుసుకోవచ్చు. మనం ప్రతినెలా చెల్లించగలిగిన మొత్తం.. మన వయస్సు నమోదు చేస్తే పాలసీలను సూచిస్తుంది. ప్రీమియం ఎన్ని సంవత్సరాలు కట్టాలి. కవరేజి ఎంత, ముగిసిన తరువాత వచ్చేది తదితర అన్ని వివరాలు తెలుపుతుంది. తపాలా శాఖ పరిధిలో అమలవుతున్న విభిన్న రకాల పొదుపు ఖాతాల గురించి తెలుసుకోవచ్చు. నెలకు మనం కట్టే సొమ్ము.. వచ్చే వడ్డీ ఒక్క క్లిక్‌తో ప్రత్యక్షమవుతాయి. ఉత్తరం, పార్శిల్‌కు రుసుము ఎంత అవుతుందో తెలుసుకోవచ్చు. ఏ తరహా ఉత్తరం, బరువు, ఎక్కడికి పంపాలన్న వివరాలు నమోదు చేస్తే రుసుములు వెల్లడిస్తుంది.

● ఇవీ సేవలు..

తపాలా కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు అమలు కావడంతో వినియోగదారుల కోసం ఏటీఎం యంత్రాల ఏర్పాటు చేస్తున్నారు. పోస్టాఫీస్ ఏటీఎం కార్డులతో ఏ బ్యాంకుల ఏటీఎం నుంచైనా నగదు తీసుకునే సౌకర్యం ఉంది. గ్రామీణ తపాలా సేవల కోసం ఆర్ఐసీటీ(రూరల్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) యంత్రాలలో ఆధార్ కార్డులో తప్పు ఒప్పులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కరెంటు బిల్లులు, డ్రైవింగ్ లైసెన్స్, గ్యాస్ కనెక్షన్, పురపాలకలో తాగునీరు సమాచారం, ఇంటి పన్నులు చెల్లింపులు తదితర వసతులు ఉన్నాయి.

● బీమా పథకాలు..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఏడాది తపాలా శాఖ తరపున కొత్త బీమా పథకాలు అమలు చేశారు.

- **అటల్ పింఛను యోజన :** ఈ బీమా పథకం కోసం తపాలా కార్యాలయంలో ఖాతా ఉండాలి. 18-40 ఏళ్ల వయస్సు వారు ఇందులో చేరవచ్చు. నెలవారి రూ.1000-5000 వరకు జమ చేసుకోవచ్చు.
- **ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన :** వయస్సు 18-50 ఏళ్ల వరకు. ప్రీమియం రూ.330. బీమా చేసిన వ్యక్తి ఏ కారణం చేత మరణించినా రూ.2 లక్షల పరిహారం అందుతుంది.
- **ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన :** వయస్సు 18-70 ఏళ్ల వరకు. ప్రీమియం రూ.12. ప్రమాదంలో మరణిస్తే రూ. 2లక్షలు. అంగవైకల్యానికి రూ.లక్ష పరిహారం బాధితుడికి అందచేస్తారు. వీటికి కచ్చితంగా తపాలా కార్యాలయంలో ఖాతా ఉండాలి.

● సేవలపై ఇంటింటి ప్రచారం..

తపాలా శాఖ ఆధునికీకరణలో భాగంగా కొత్త సేవల్ని ప్రవేశ పెట్టడం వినియోగదారులకు ఉపయోగపడుతోంది. ఆన్‌లైన్ సేవలపై గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని తెనాలి డివిజన్‌లోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఈ సేవలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. అక్టోబర్, నవంబర్ నెలలలో నరసరావుపేట, గుంటూరు డివిజన్లలోని గ్రామీణ ప్రాంతాలలో సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకోసం అన్ని గ్రామీణ ప్రాంతాలలోని పోస్ట్ ఆఫీసులను ఆన్‌లైన్‌కు అనుసంధానం చేశారు.



ఓ సంచలనం

గుండె మార్పిడి

- వైద్య రంగం సాధించిన విప్లవాత్మక విజయాల్లో ముఖ్యమైనది
- న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో తొలిసారిగా హృదయ మార్పిడి
- దాతల నుంచి నిధులు సేకరించి జీజీహెచ్‌లో గోఖలే శస్త్రచికిత్సలు
- ఆపరేషన్ కోసం గుంటూరులో ఏడుగురు ఎదురు చూపు
- నేడు నేషనల్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ డే

గుంటూరు(మెడికల్): ప్రపంచ వైద్య రంగం సాధించిన విప్లవాత్మక విజయాల్లో మనిషి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు ప్రముఖమైనవి. మనిషికి గుండెను మార్చి కొత్త గుండెను అమర్చ వచ్చని 60వ దశకం చివర వరకూ సామాన్యులకు ఊహకందని విషయం. మానవ చరిత్రనే మలుపు తిప్పిన గొప్ప సంఘటన 1967 డిసెంబర్ 3న జరిగింది. దక్షిణాఫ్రికా లోని కేప్‌టౌన్‌లో డాక్టర్ క్రిష్టినా బెర్నార్డ్ ప్రపంచంలోనే తొలి గుండె మార్పిడి ఆపరేషన్ చేసి సంచలనం సృష్టించారు. 53 ఏళ్ల లూయీస్ వాషన్‌స్కీ అనే రోగి హృద్రోగంతో బాధపడుతుండగా, ఇతడికి హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని డాక్టర్ బెర్నార్డ్ నిర్ణయించారు. డెన్నిస్ డ్రావల్(25) అనే మహిళ కారు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించగా, అవయవదానానికి కటుంబ సభ్యులు ఆమోదం తెలిపారు. దీంతో 1967 డిసెంబర్ 3న డాక్టర్ బెర్నార్డ్, సహచర వైద్య బృందం విజయవంతంగా గుండె మార్పిడి చేశారు. అప్పట్లో శక్తివంతమైన మందులు అంతగా లేకపోవడంతో వాషన్‌స్కీ 18 రోజుల తర్వాత న్యూమోనియాతో మృతి చెందాడు. అతడు మృతి చెందే వరకు మార్చిన గుండె చక్కగా పని చేసింది. అనంతరం 70వ దశకంలో మరోసారి డాక్టర్ బెర్నార్డ్, హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, రోగి ఐదేళ్ల పాటు జీవించాడు. దీంతో మనిషికి గుండె మార్పిడి విజయ వంతంగా చేయవచ్చని ప్రపంచం గుర్తించింది. ఏటా ఆగస్టు మూడో తేదీన నేషనల్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ డేగా పాటిస్తున్నారు.

దేశంలో తొలిసారిగా...

మన దేశం విషయానికి వస్తే న్యూఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలో తొలిసారిగా గుండె మార్పిడి సర్జరీ చేశారు. తెలుగువాడైన కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ పీ వేణుగోపాల్ నేతృత్వంలో 1994 ఆగస్టు 3న తొలి హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ నిర్వహించారు. బ్రెయిన్ డెడ్ అయిన 35 ఏళ్ల మహిళ నుంచి గుండెను సేకరించి దేవిరామ్(40) అనే కార్మికుడికి అమర్చారు. 20 మంది సర్జన్లు పాల్గొన్న ఈ ఆపరేషన్‌ను డాక్టర్ వేణుగోపాల్ 59 నిమిషాల్లోనే పూర్తి చేయడం విశేషం. వాస్తవానికి అంతకు ముందు నెలలోనే, అంటే 1994 జూలై 7న ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ బిల్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ బిల్లు అమల్లోకి వచ్చిన నెలలోనే ఎయిమ్స్‌లో తొలి హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరగడం విశేషం.

నవ్యాంధ్రలో...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, నవ్యాంధ్రలోనూ ప్రభుత్వ వైద్య రంగంలో తొలి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేసిన ఘనత డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలేకు దక్కుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరా బాద్‌లో ఆపరేషన్ చేయగా, తెలంగాణ విడిపోయాక నిరుడు మే 20న గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడుకొండలు అనే డ్రైవర్‌కు విజయవంతంగా గుండె మార్పిడి ఆపరేషన్ చేశారు. ఏడుకొండలు ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తగిన సంఖ్యలో అవయవ దాతలు లభించకపోవడం, ఈ ఆపరేషన్‌కు భారీగా ఖర్చు కావడంతో ఆశించిన సంఖ్యలో గుండె మార్పిడి ఆపరేషన్లు జరగడం లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి.



గుండెను బాక్స్‌లో తీసుకొస్తున్న వైద్యులు (పాతచిత్రం)



ఆపరేషన్ అనంతరం మాట్లాడుతున్న డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే (పాతచిత్రం)

జీజీహెచ్‌లో ఏడుగురు ఎదురు చూపు...

గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడుగురు పేద రోగులు గుండె మార్పిడి ఆపరేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరి తరపున ప్రభుత్వాస్పత్రి అధికారులే ఒక్కొక్కరి పేరిట రూ.5 వేలు చెల్లించి ఎన్‌టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు దరఖాస్తు చేశారు. ఈ రోగులకు గుండె మార్పిడి చేయడం మినహా ఇతర మార్గం లేదని, వీరి ఆపరేషన్‌కు అనుమతి జారీ చేయాలని జీజీహెచ్ వర్గాలు కోరాయి. ఇంతవరకు ట్రస్ట్ నుంచి అనుమతి లభించ లేదు. ప్రైవేటు కార్పొరేట్ ఆసుప త్రుల్లో గుండె మార్పిడి శస్త్రచికిత్సలకు రూ.30 లక్షల వరకు ఖర్చవు తోంది. ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం కింద ప్రభుత్వాస్పత్రిలో గుండె మార్పిడి ఆపరేషన్ చేస్తే రూ.10.50 లక్షలు విడుదల చేస్తామని ట్రస్ట్ ప్రకటించింది. జీజీహెచ్‌లో జరిగిన రెండు గుండె మార్పిడి ఆపరేషన్లను డాక్టర్ గోపాల కృష్ణ గోఖలే, దాతల నుంచి సేకరించిన నిధులతో పూర్తి చేశారు. రెండో సర్జరీ కోసం నిధులు చెల్లించాలని ట్రస్ట్‌కు దరఖాస్తు చేసినా నేటికి నిధులు విడుదల కాలేదు.



తొలి గుండెమార్పిడి ఆపరేషన్ చేయించుకున్న ఏడుకొండలు

ప్రణవానంద్ ప్రథమస్థానం

- ముగిసిన ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు
- జాతీయ చెస్ చాంపియన్‌షిప్ పోటీలకు నలుగురి ఎంపిక

గుంటూరు(విద్య): ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో విశాఖ క్రీడాకారుడు వి.ప్రణవానంద ప్రథమస్థానంలో నిలిచాడు. భాష్యం విద్యాసంస్థల సౌజన్యంతో స్థానిక చంద్రమౌళినగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న చెస్ పోటీలు బుధవారం ముగిశాయి. స్విస్ లీగ్ పద్ధతిలో బుచ్ హోల్డ్ ప్రామాణికంగా 8 రౌండ్లకు 8 పాయింట్లు సాధించిన చెస్ క్రీడాకారుడు ప్రణవానంద్ ప్రథమస్థానంలో నిలిచారు. ఎన్. కృష్ణతేజ (ఐఎం, పశ్చిమ గోదావరి), కేఎన్ గోపాల్ (గుంటూరు), జి. హరిసూర్య భరద్వాజ్ (గుంటూరు), బీజేఎస్‌కే రణధీర్ (కృష్ణా), వి.తౌషాలి (విశాఖ), జె.అక్షిత్‌కుమార్ (కృష్ణా), కె.రవి కుమార్ (గుంటూరు)లు 6.5పాయింట్లు, ఎం. నిఖిల్ (విశాఖ), వి.పృథ్వీకుమార్ (నెల్లూరు)లు 6 పాయింట్లు సాధించి టాప్ టెన్ స్థానాల్లో నిలిచారు. వీరిలో అగ్రస్థానంలో నిలిచిన ప్రణవానంద్, ఎన్.కృష్ణతేజ, కేఎన్ గోపాల్, హరిసూర్య భరద్వాజ్‌లు ఈ నెల 13 నుంచి 23 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఏపీ చెస్ అసోసియేషన్ కోశాధికారి, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీహెచ్ రవీంద్రరాజు తెలిపారు.

పోటీల అనంతరం బహుమతీ ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాష్యం విద్యాసంస్థల సీఈవో హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికితీయడానికి చెస్ పోటీలు దోహదపడతాయని అన్నారు. చెస్ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పోటీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా భాష్యం సీఈవో హనుమంత రావును ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరి సత్కరించారు. కార్యక్రమంలో గ్రాండ్‌మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబు, జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ సీహెచ్ చినఆంజనేయులు, భాష్యం జెడ్‌ఈవో శివ, జీఎస్ఆర్, చీఫ్ ఫిడే ఆర్బిటర్ జీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెస్ క్రీడాకారులతో భాష్యం సీఈవో హనుమంతరావు తదితరులు



కీడాకారుల చెస్ ఆటను పర్యవేక్షిస్తున్న గంగరాజు మురళీకృష్ణ

మేధకు పదును !

- వర్ధమాన చెస్‌క్రీడాకారులకు శిక్షణ
- ఆన్‌లైన్‌లోనూ శిక్షణ తరగతులు
- కోచ్‌గా రాణిస్తున్న పొన్నూరు వాసి
- మురళీకృష్ణ శిష్యరికంలో అంతర్జాతీయ గుర్తింపు

చదరంగం మేధావుల క్రీడగా పేరొందింది. అటువంటి క్రీడలో పొన్నూరుకు చెందిన గంగరాజు మురళీరాజు ప్రావీణ్యం సాధించడమేకాదు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభను చాటి అనేక పతకాలు అందుకున్నారు. చదరంగమే జీవితంగా మలుచుకుని అంతర్జాతీయ చెస్‌కోచ్‌గా పేరొందారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ, విదేశాల్లోని ప్రవాస భారతీయ చెస్ క్రీడాకారులకు ఆన్‌లైన్‌లో శిక్షణ నిస్తున్నారు. ఎంతోమంది యువ వర్ధమాన క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వర్ధమాన చెస్ క్రీడాకారులు పొన్నూరులోని మురళీకృష్ణ ఇనిస్టిట్యూట్‌కు శిక్షణ నిమిత్తం వస్తున్నారు.

పొన్నూరు: మురళీకృష్ణ రెండు దశాబ్దాలుగా చదరంగంలో శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ,విదేశాల్లోని చెస్ క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నారు. జాతీయస్థాయిలో చెస్‌లో రాణించిన పలువురు క్రీడాకారులు రైల్వే, పోస్టల్, ఎయిర్‌లైన్స్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించారు. చదరంగంలో గ్రాండ్‌మాస్టర్ స్థాయికి ఎదిగిన విజయవాడకు చెందిన ఎం.ఆర్.లలిత్ బాబు విజయాల వెనుక చెస్ కోచ్ మురళీకృష్ణ కృషి ఎంతో ఉంది. స్పోర్ట్స్ కోటాలో లలిత్‌బాబు ఇండి యన్ ఆయిల్ కార్పొరేషన్‌లో అధికారిగా ఉద్యోగం సాధించారు. 2015 నుంచి ఆయన గ్రేడ్-ఆఫీసర్ కేడర్‌లో విజయవాడలో పనిచేస్తున్నారు. లలిత్ బాబు విజయాల పరంపరకు ప్రోత్సాహకంగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ రూ.19 లక్షలు అందజేసి, సత్కరించింది. చదరంగంలో అత్యున్నత హోదా అయిన గ్రాండ్‌మాస్టర్ పొందిన సందర్భంగా లలిత్‌బాబు, అతని కోచ్ మురళీకృష్ణలను అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఒంగోలుకు చెందిన కోటిపల్లి సాయినిరుపమ ఉమెన్ ఫిడేమాస్టర్ టైటిల్ సాధించింది. పలు ఇంటర్నేషనల్ మెడల్స్ కూడా సొంతం చేసుకుంది. పొన్నూరుకు చెందిన ధూళిపాళ్ళ బాలచంద్రప్రసాద్ రెండు ఇంటర్నేషనల్ మాస్టర్ నారమ్స్ సాధించాడు. నేషనల్ స్కూల్ గేమ్స్‌లో గోల్డ్‌మెడల్స్ అందుకున్నాడు. సింగపూర్‌లో జరిగిన ఏషియన్ మీట్ జూనియర్స్ విభాగంలో పాల్గొన్నాడు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టీమ్ తరపున జాతీయ వర్సిటీ చెస్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించాడు. మురళీకృష్ణ వద్ద శిక్షణ పొందుతున్న వై.వి.కె.చక్రవర్తి కూడా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున కెప్టెన్‌గా పై పోటీలో పాల్గొన్నాడు. గుంటూరుకు చెందిన మౌనిక అక్షయ ఉమెన్ ఫిడే మాస్టర్ టైటిల్ సాధించింది. 2014 ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించింది. తైవాన్, బ్రెజిల్ దేశాల్లో జరిగిన వరల్డ్ స్కూల్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది. వ్యక్తిగత, టీమ్‌లో గోల్డ్ మెడల్ పొందింది. గుంటూరు చెందిన హరిసూర్య భరద్వాజ్ 2016లో అండర్-13లో స్టేట్ చాంపియన్ షిప్ సాధించాడు. వీరందరూ గంగరాజు మురళీకృష్ణ వద్ద శిక్షణ పొందుతుండడం విశేషం!

పెద్ద నగరాల నుంచి పొన్నూరుకు..

సాధారణంగా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి పెద్ద నగరాలకు క్రీడాకారులు అంతర్జాతీయ చెస్ శిక్షణ కోసం తరలివెళ్తుంటారు. అయితే ఇక్కడకు విజయవాడ, గుంటూరు, వైజాగ్ వంటి నగరాల నుంచి సైతం చెస్ క్రీడాకారులు శిక్షణ కోసం పొన్నూరు పట్టణానికి వస్తుండడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు.

చెస్ ప్లేయర్ స్థాయిని బట్టి ఫీజులు

ప్రస్తుతం గుంటూరు, విజయవాడ, వైజాగ్ తదితర ప్రాంతాలకు చెందిన పది మంది చెస్ క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. ప్లేయర్ స్థాయిని బట్టి ఫీజులు చెల్లిస్తారు. స్థానికంగా శిక్షణ పొందుతున్న చెస్‌క్రీడాకారులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇస్తారు. అమెరికాలోని చెస్ క్రీడాకారులకు ఆన్‌లైన్‌లో ఉదయం 5 గంటల నుంచి 8.30, సాయంత్రం 4 నుంచి రాత్రి పది గంటల వరకు శిక్షణ అందిస్తారు. వయస్సును బట్టి కేటగిరీవారీగా చెస్‌లో శిక్షణ పొందుతారు. ఆన్‌లైన్‌లో శిక్షణ పొందే క్రీడాకారులు ప్రతి క్లాసుకు 15డాలర్ల చొప్పున చెల్లిస్తారు.

మురళీకృష్ణ నేపథ్యం..



గంగరాజు మురళీకృష్ణ నిడుబ్రోలు పీబీఎన్ కళాశాలలో 1994లో బీకాం పూర్తి చేశారు. తన అన్నయ్య చెస్ క్రీడాకారుడు కావడంతో పాటు పలువురి శిక్షణ ఇచ్చారు. అదే స్ఫూర్తితో చదరంగంపై మక్కువ పెంచుకుని సాధన చేశారు. విజయవాడలోని కొసరాజు శివప్రసాద్ చెస్ అకాడమీలో కోచ్‌గా నియమితులయ్యారు. మూడేళ్ల తర్వాత శివప్రసాద్ మృతిచెందడంతో అకాడమీ మూతపడింది. అప్పటి నుంచి పొన్నూరులోని తన ఇంటి వద్దే చెస్‌లో శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ కోచ్‌గా ఎదిగారు. చెస్ క్రీడకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలంటారు ఆయన. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చెస్ పోటీలు నిర్వహించడంతోపాటు క్రీడాకారులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటుచేసి ప్రభుత్వ పరంగా కోచ్‌లకు ప్రోత్సాహం అందిస్తే చెస్‌కు మరింత ఆదరణ పెరుగుతుందన్నారు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1




విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99




కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



విద్యుత్


విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48

నవ్వుల్ నవ్వుల్



వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!

మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!

వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?

మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!

వీరేందర్ : !!!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి


M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G


BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question.
The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these


Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.
Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method



Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000-(83-53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128$ $\Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24}$ $\Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6$ $= -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జీమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జీమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెకెబుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించి సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించిన?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని అంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె పణ్ణుగం(శ్రీలంక)
బి) టోనిటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యోషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, పర్యాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాని
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామీ నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారెన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానీయాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్స్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ



కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్ల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ

టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్

వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే

ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)

అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు

ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న

దరఖాస్తు ఫీజు: రూ.500

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8

చిరునామా: Medical Director, GTB Hospital, Delhi

వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియట్

రాజ్యసభ సెక్రటేరియట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 115

పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)

అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.

వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబేషన్: రెండేళ్లు

ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా

ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తు ఫీజు: రూ.300

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18

వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

గ్రామ రహదారులకు పచ్చలహారం

● రోడ్ల వెంట చెట్లు పెంచేందుకు నిర్ణయం ● పొదుపు మహిళలకు సంరక్షణ బాధ్యతలు
● మండలంలో 9 గ్రామాలను ఎంపిక చేసిన ప్రభుత్వం


పందిటివారిపాలెం వద్ద రహదారి పక్కన పెరుగుతున్న చెట్లు

పిడుగురాళ్లటౌన్: పచ్చదనం పెంచేందుకు గ్రామాల్లో మొక్కల పెంపకానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామాల పరిధిలో రోడ్లకిరువైపులా నీడనిచ్చే చెట్లు పెంచేందుకు పిడుగురాళ్ల మండలంలో 9 గ్రామాలను ఎంపిక చేసింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వెలుగు పథకంలోని సభ్యులతో మొక్కలు నాటే పథకానికి రూపొందించింది. ఈ నెలలోనే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం ఉపాధి హామీ పథకం, వెలుగుశాఖలను ఆదేశించింది.

ఎంపికైన గ్రామాలివే..

బ్రాహ్మణపల్లి, చెన్నాయపాలెం, గుత్తికొండ, జూలకల్లు, జానపాడు, కామేపల్లి, కరాలపాడు, వీరాపురం, పందిటివారిపాలెం గ్రామ పంచాయతీలను అధికారులు ఎంపిక చేశారు. చెన్నాయపాలెంలో 5 కిలోమీటర్లు, వీరాపురంలో 3, గుత్తికొండలో 2, మిగిలిన గ్రామ పంచాయితీల్లో ఒక్కో కిలోమీటర్ చొప్పున మొక్కలు పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గుత్తికొండ ఫారెస్ట్‌లో పెరుగుతున్న నేరేడు, గానుగ మొక్కలతో పాటు ఉసిరి, నిమ్మ, చింత మొక్కలను ఆయా గ్రామాల రహదారుల వెంట నాటాలని నిర్ణయించారు. నాటినమొక్కల బాధ్యతలను ఆయా గ్రామాల పొదుపు సంఘ మహిళలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నూజెండ్లలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్

నూజెండ్ల : ట్రైనీ కలెక్టర్ స్వానిల్ పుదేకర్ బుధవారం నూజెండ్ల మండలంలో పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నూజెండ్లలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పుచ్చనూతల పంచాయతీలోని రవ్వవరం వీఆర్వో కార్యాలయంలో గ్రామ రికార్డులను పరిశీలించారు. మీసేవ దరఖాస్తులను సరైన సమయంలో పూర్తి చేయకపోవడంపై రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. పంచాయతీలో ఉండాల్సిన రికార్డులు లేకుండా ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తారని ప్రశ్నించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను, ఆహార పదార్థాల పంపిణీ వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో టి.రవికుమార్, వీఆర్వో నాగరాజు, ఏపీవో కె.రామారావు, టీడీపీ నాయకులు ఆంజనేయులు, గుర్నాథరావు తదితరులు ఉన్నారు.

ఈపూరు తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్ష..

ఈపూరు : మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను ట్రైనీ కలెక్టర్ స్వానిల్ పుదేకర్ బుధవారం పరిశీలించారు. శిక్షణలో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలోని వీఆర్వోలతో సమీక్షించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరును, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల గురించి ఏపీవోను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు తహశీల్దార్ నాగేశ్వరరావు, వీఆర్వో రామారావు ఉన్నారు.

15లోపు పీఆర్ఐఎస్ సర్వే పూర్తి చేయాలి

రెంటచింతల: ఈ నెల 15 వ తేదీలోపు పంచాయతీరాజ్ ఇన్ఫర్‌మేటివ్ సిస్టమ్ (పీఆర్ఐఎస్) సర్వే పూర్తి చేయాల్సిందేనని, లేకుంటే సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీ పి.సురేష్ హెచ్చరించారు. రెంటచింతలలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ కార్యదర్శులకు పీఆర్ఐఎస్ సర్వేపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పీఆర్ఐఎస్ సర్వే ద్వారా బహుళ ప్రయోజనాలున్నాయని, గ్రామంలోని ప్రతి గృహం సర్వే ప్రభుత్వం వద్ద ఉంటుందన్నారు. ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో సర్వే మొదలు పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేపై నిర్లక్ష్యం తగదని రెంటాల, పాలువాయి, పాలువాయిగేట్, మిట్టగుడిపాడు, జెట్టిపాలెం, పశర్లపాడు తదితర గ్రామాలకు చెందిన కార్యదర్శులకు సూచించారు. పనిలో వేగంతో పాటు పారదర్శకత ఉండాలన్నారు.

ఏపీఎస్ఎస్‌డీసీ ట్రైనింగ్‌కు చక్రధర్ కళాశాల ఎంపిక

మాచర్లటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు మాచర్ల పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాల ఎంపికైంది. ఈ సందర్భంగా బుధవారం సంస్థ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్‌రావు, రామాంజనేయులు, రమేష్‌లు కళాశాలను సందర్శించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్లు కుర్రి సాయిమార్కొండారెడ్డి, చిన్న మహేశ్వరరెడ్డి, పెద్ద మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దళితుల భూముల్లో ఆటోనగర్ వద్దు'

కారంపూడి: దళితులకు కేటాయించిన భూముల్లో ఆటోనగర్ నిర్మాణం వద్దని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కాలే మల్లేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో 1971లో సర్వే నెంబర్లు 898/6, 898/కెలో ఐదుగురు దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సాగు భూములు అందజేశారన్నారు. ఏళ్ల తరబడి రైతులు సాగు చేసుకుంటున్న భూములను ఆటోనగర్‌కు కేటాయిస్తున్నామని, ఖాళీ చేసి వెళ్లాలని అధికారులు చెప్పడం అర్థరహితమన్నారు. ఎస్సీల కోసం భూమి కొనుగోలు చేసైనా ఇస్తామని ఒక పక్క ప్రభుత్వం చెబుతుంటే నాలుగు దశాబ్దాల క్రితం ఇచ్చిన సాగు భూములను ఆటోనగర్‌కు ఇస్తామనడం దళితుల జీవనాన్ని హరించటమేనన్నారు. ఆటోనగర్‌కు కావాలంటే వేరే భూములు కేటాయించాలని, దళితుల భూముల జోలికొస్తే ప్రజా సంఘాలతో కలసి జిల్లావ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సభ్యులు సయ్యద్‌సాజన్, కె.పున్నారావు, కె.జయరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీమా భరోసా

● ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న చంద్రన్న బీమా పథకం
● రోడ్డు ప్రమాదంలో తనువు చాలించిన తండ్రి ● కుమార్తె మనువుకు అక్కరకొచ్చిన బీమా సొమ్ము

నకరికల్లు: చంద్రన్న బీమా పథకం ప్రమాద బాధిత కుటుంబాలకు భరోసానిస్తోంది. కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది. నకరికల్లు మండలం చీమల మర్రి గ్రామానికి చెందిన కారంచేటి చంద్రమౌళి, అనురాధ దంపతులు, వీరికి లలితవల్లి మానస, విజయకృష్ణ, శ్రావణి సంతానం. ఈ ఏడాది ఏప్రిల్ 8న గుంటూరు వెళ్లి బైక్‌పై తిరిగి వస్తుండగా మేడికొండూరు మండలం పేరేచర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చంద్రమౌళి(46) మృతి చెందారు. దీంతో అదే నెల 12న జరగాల్సిన పెద్ద కుమార్తె లలితవల్లి మానస నిశ్చితార్థం నిలిచిపోయింది. కుమారుడు విజయకృష్ణ, మరో కుమార్తె శ్రావణి ఎంబీఏ చదువు ప్రశ్నార్థకంగా మారింది. కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని చంద్రన్న బీమా ఆదుకొంది. బీమా సొమ్ముతో పెద్ద కుమార్తె మానసకు గుంటూరు సమీపంలోని జొన్నలగడ్డకు చెందిన మల్లికార్జునకుమార్‌తో జూలై 29న వివాహం జరిపించారు. పెళ్లై పుట్టింటికి వచ్చిన కుటుంబ సభ్యులను ఆంధ్రజ్యోతి పలకరించింది. చంద్రన్న బీమాతో తన కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుందని వారు అభిప్రాయపడ్డారు. విజయకృష్ణ, శ్రావణి ఎంబీఏ పూర్తి చేసి కుటుంబానికి అండగా నిలుస్తామంటున్నారు. చంద్రమౌళి భార్య అనూరాధ మాట్లాడుతూ చంద్రన్న బీమా ఆర్థిక సాయంతో కుమార్తె వివాహం జరిపించామని, కుమార్తె, కుమారుడిని ఎంబీఏ చదివించుకోగలుగుతున్నామన్నారు. ఇంత త్వరగా డబ్బు చేతికందుతుందని ఊహించలేదని, ఇప్పటికి రూ.4.30 లక్షలు అందిందని, ఆమ్ ఆద్మీ బీమా యోజన కింద మరో రూ.70 వేలు ఇస్తామన్నారని ఆమె తెలిపారు. కష్టకాలంలో కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్రప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆమె ధన్యవాదాలు చెప్పారు. వెలుగు ఉద్యోగులు, బీమా మిత్ర క్లైమ్ రావడానికి ఎంతో సహకరించారని ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.


లలితవల్లి మానస, మలికార్జునకుమార్‌ల పెళ్లి ఫొటో,


కారంచేటి అనూరాధ

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. సంక్షేమ పథకాల అమలు

● సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు


లబ్ధిదారులకు కార్పొరేషన్ రుణాల చెక్కు అందజేస్తున్న సభాపతి డాక్టర్ కోడెల

రాజుపాలెం : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని, రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోలేకపోతే ప్రజలదే తప్పని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రం రాజుపాలెంలో ఆయన బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. రూ.200ల పింఛన్ రూ.1,000కి పెంచి ఇస్తున్నట్లు గుర్తు చేశారు. సత్తెనపల్లి, నర్సరావుపేట రెండు నియోజకవర్గాల్లో 165 అంగన్‌వాడీ భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. శ్మశానాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా 145 మంది లబ్ధిదారులకు రూ.2.04 కోట్లు కార్పొరేషన్ రుణ అర్హత పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్రా సంధ్యారాణి, సర్పంచ్ వాసా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పులిబండ్ల వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ల ఆంధ్రాబ్యాంకు చైర్మన్ నరిశేటి గురవయ్య, ఏఎంసీ చైర్మన్ తోట మోహనరావు, దగ్గుల అనంతలక్ష్మీ, శ్రీనివాసరెడ్డి, నర్రా బాబురావు, వర్ల భాగ్యమ్మ శ్రీనివాసరావు, అంకాళ్ల ప్రభుదాసు, అంచుల నరసింహారావు, ముప్పాళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలపై ఆర్డీవో ఆగ్రహం

● పనితీరు మార్చుకోవాలని ఆదేశం
● నకిలీల జోలికి వెళ్తే జైలుకు పంపిస్తామని హెచ్చరిక


తహసీల్దార్, సిబ్బందితో సమావేశమైన ఆర్డీవో మురళి

కారంపూడి : గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వీఆర్వోలు కార్యాలయానికే పరిమితమవుతున్నారని గురజాల ఆర్డీవో మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వోలతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. సమావేఃలో ఆర్డీవో మాట్లాడుతూ మండలంలో కౌలు రైతు గుర్తింపు కార్డుల పంపిణీపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మారుమూల ఉన్న చిన్నగార్లపాడులో 300ల కౌలు రైతు గుర్తింపు కార్డులు అందజేయగా కారంపూడిలో 30, నరమాలపాడులో 17, మిర్యాలలో 30 ఇవ్వటమేమిటని వీఆర్వోలను ప్రశ్నించారు. రేషన్‌షాపుల్లో సరుకులు సరిగ్గా ఇవ్వడంలేదని కార్డుదారులు గురజాల కార్యాలయానికి ఫోన్ చేస్తున్నారని, సిబ్బంది ఒక్క షాపును కూడా తనిఖీ చేసిన దాఖలాల్లేవన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్ తనిఖీలే చేపట్టకపోవడంపై తహసీల్దార్ లక్ష్మీప్రసూనను ప్రశ్నించారు. ప్రతిరోజూ ఒక్కొక్క వీఆర్వో ఒక్కొక్క రేషన్ షాపును తనిఖీ చేయాలన్నారు. నకిలీ పాస్ పుస్తకాలు, నకిలీ పనుల్లో దొరికితే సర్వీసు నుంచి తొలగించడమే కాకుండా జైలుకు పంపుతామని హెచ్చరించారు. వారంలోపు గ్రామాల్లో కౌలు గుర్తింపు కార్డులను అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ఐ టి.కొండారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసశర్మ, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, వీఆర్వోలు జె.రాంబాబు, శివారెడ్డి, గణేష్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, కాలేషావలి తదితరులు పాల్గొన్నారు.

9వ రోజూ కొనసాగిన రిలే దీక్ష

పిడుగురాళ్ల రూరల్: స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే దీక్షలు 9వ రోజుకు చేరాయి. దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండలాధ్య క్షుడు దేగల అబ్రహాం మాట్లాడుతూ, మంద కృష్ణమా దిగ పిలుపు మేరకు ఈ దీక్షలు చేపట్టామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానిఫెస్టోలో పొందుపరచిన ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో సాతులూరి కోటేశ్వరరావు, దారివేముల మరియదాసు, పాలపోగు దానయ్య, వేమవరపు మరియదాసు, ఎం.నర్సయ్య, వి.అశోక్‌కుమార్, ఎంఈఎఫ్ నాయకులు, పట్టణ అధ్యక్షుడు కె.జార్జ్, ప్రధాన కార్యదర్శి రామా ఇస్రాయిల్, ఎస్.నాగేశ్వరరావు, ఎం. ఏసుదానం, గంధం బూసి, బి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కరుణించని వరుణుడు

- గిడసబారిపోతున్న పత్తి
- ఆందోళనలో రైతన్న



వర్షం లేక ఎర్రబారిన పత్తిపైరు

బెల్లంకొండ: ఈ సంవత్సరం కూడా రైతన్నకు నిరాశే ఎదర వుతోంది. పత్తి వేసిన తరువాత సకాలంలో వర్షాలు పడకపోవ డంతో ఆకులు ఎరుపురంగులోకి మారి, మొక్క గిడసబారింది. ఇప్పటికే ఎకరానికి రూ.10వేల పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. అడపాదడపా పడిన వర్షాలకు పత్తి విత్తనాలు నాటాం. నాగార్జున సాగర్ కాలువ నీళ్లు రావని గ్రహించిన రైతులు మాగాణిలోనూ పత్తిని వేశారు. గత ఏడాది మిర్చి పం టకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. దాంతో చాలా మంది రైతులు మిర్చి సాగుకు స్వస్తిపలికి, పత్తి వేశారు. కానీ, వర్షాలు లేకపోవడంతో ఈ ఏడాది కూడా వారి స్థితి అగమ్యగోచరంగా ఉంది. మొక్క ద శలోనే ఇలా ఉంటే ముందు ముందు ఎలా ఉంటుందోనని రైతు లు భయాందోళనకు గురవుతున్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి



మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి అని నినాదాలు చేయడం కాదు... చేసి చూపించాలని స్పీకర్ కోడెల సూచించారు. బుధ వారం రాజుపాలెంలో ఆయన మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సబ్‌స్టేషన్‌కు వెళ్లే రహదారి పక్కన మొక్కలను నాటి, నీరు పోశారు. అక్కడే ఉన్న ఉపాధ్యాయులను పిలిచి ప్రతిరోజూ మొక్కలకు నీ రు పోసి, పెంచేలా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. (రాజుపాలెం)

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి

- ఏవో కృష్ణయ్య

మాచవరం: గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఏవో కృష్ణయ్య సూచించారు. బుధవారం మండలంలోని పిల్లుట్ల, మల్ల వోలు, శ్రీరుక్మిణీపురం, నాగేశ్వరపురం తండా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ పత్తి పం టలో తామరపురుగు ఎక్కువగా కనిపి స్తున్నదని, నివారణకు వేపకషాయం పిచి కారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో మణికంఠ, అరుణ, ఎంపీఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

రహదారుల విస్తరణకు మార్గం సుగమమం

పిడుగురాళ్లటౌన్: పట్టణంలోని పిల్లుట్ల, జాన పాడు రోడ్ల విస్తరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. విస్తరణకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, బీఎస్ఎ న్ఎల్ ల్యాండ్‌లైన్ సంబంధించి ఎక్కడె క్కడ తొలగింపు చేపటా లనే విషయంపై మంగ ళవారం మూడు శాఖల అధికారులు జానపాడు, పిల్లుట్ల రోడ్లలో సర్వే చేసి, కొలతలు వేశారు. టౌన్‌ప్లానింగ్ అధికారి సుబ్బారావు, ఆర్అండ్‌బీ ఏఈ జగదీష్, విద్యుత్ శాఖ ఏఈ వసంతరావు, టెలికాం అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



జానపాడు రోడ్డులో కొలతలు వేస్తున్న మున్సిపల్, ఆర్అండ్‌బీ అధికారులు

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

- స్పీకర్ కోడెల శివప్రసాదరావు

రాజుపాలెం: గర్భిణులు, బాలింతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. గర్భిణులకు వైద్యసేవలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నద న్నారు. భవిష్యత్‌లో పసిబిడ్డలు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నదన్నారు. దీనిలో భాగంగానే వైద్యఆరోగ్య శాఖ ద్వారా 9నెలల నుంచి 15 సంవత్సరాలలోపు బాలబాలిక లకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తోందని చెప్పారు. బుధవారం రాజుపాలెంలో ఓ పసిబిడ్డకు స్పీకర్ స్వయంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఆయన వెంట వైద్యా ధికారి భువనేశ్వరి, సూపర్‌వైజర్ పీవీజేవీ ప్రసాదరావు, ఏఎన్ఎం ధనలక్ష్మీ, సిబ్బంది తదితరులున్నారు.

పత్తిలో వేరుకుళ్లు తెగులు తొలగించండి : ఏవో

కారంపూడి: పత్తి పైరులో వేరుకుళ్ల తెగులు సోకిందని, దాన్ని తొలగించడానికి సైకోడెర్మాని ఎకరానికి 2నుంచి 3కేజీల చొ ప్పున పశువుల ఎరువులో కలిపి పొలంలో చల్లుకోవాలని తెలిపారు. బుధవారం మండలంలోని నరమాలపాడు, ఒప్పిచర్ల గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కా ర్యక్రమంలో ఆయన రైతులకు పలు సూ చనలు ఇచ్చారు. మరో విస్తరణాధికారి షేక్ సైదా మాట్లాడుతూ, పంట వేసిన రై తులందరూ ఈక్రాప్‌లో పంటను నమోదు చేసుకోవాలన్నారు. కౌలుదారులు గుర్తింపు కార్డులు, సాగు ధ్రువీకరణ పత్రాలు తీసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏ అరుణ, ఎంపీఈవోలు బి.గోపీ కృష్ణ, ఎస్‌కె హిమామ్‌బీ, ఆర్.హరిబాబునా యక్, జే తేజ, కె.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత-ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

పిడుగురాళ్లరూరల్: యువతకు ఎంతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంది. అలాంటి వారు మద్యం తాగి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని ఎస్సై రఫీ కోరారు. పట్టణ సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత-ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముగ్గురు ద్విచక్ర వాహనంపై ప్రయాణించే స్తూ ప్రమాదంలో మరణించిన దృశ్యాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమాని ని కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కుటుం బం చిన్నాభిన్నమవటంతోపాటు ఆర్థికంగా నష్టపోయి ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కూడా ఉదాహరణ తో వివరించారు. యువత ఈ మద్యకా లంలో పెడదోవ తొక్కుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా 20నుంచి 40 సంవత్సరాల లోపు ఉన్నవారు మద్యం తాగి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఆర్థి కంగా ఎదుగుదల ఉన్న వారు ఆధునిక వాహనాలను అతివేగంతో నడిపి ప్రమాదా లకు గురై మరణించిన సంఘటనలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉదయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహనకల్పిస్తున్న ఎస్సై రఫీ

పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 80, వంగ: 30, బెండ: 25, దొండ: 15, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 18, పచ్చిమిర్చి: 60, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 20, గోరుచిక్కుళ్లు: 40, బీట్‌రూట్: 50, బీర: 20, మునగ (3): 10, ఆకు కూర కట్ట: 5.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్	: నిన్ను కోరి
జయలక్ష్మీ	: దండుపాళ్యం-2
గంగామహల్	: ఫిదా

ఇళ్లస్థలాలను పరిశీలించిన ఆర్డీవో

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో త్వరలో ఇవ్వనున్న ఇళ్ల స్థలా లను గురజాల ఆర్డీవో మురళి పరిశీలిం చారు. మాచవరం, వేమవరం, మోర్జంపా డు, తదితర గ్రామాల్లో సుమారు 250 మంది వరకు ఇళ్లులేని వారికి ఇళ్లస్థలాల పట్టలు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్డీవో వెంట తహసీల్దారు పణీంద్రబాబు, ఆర్ఐ రమేష్ తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



కారంపూడి: నల్లబజారుకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మంగళ వారం అర్ధరాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా బియ్యం టిక్కీలు ఉన్న వ్యాను తారస పడింది. వ్యాన్‌ను స్వాధీన పరుచుకున్నారు. దుర్గి నుంచి ఈ బియ్యం కారంపూడి మీదుగా వి నుకొండకు వెళుతున్నట్టు విచారణలో తేలింది. అయితే, ఈ బియ్యం ఏ రేషన్‌షాపు నుంచి తీసువస్తున్నారో తేలవలసి ఉందని ఏఎస్ఐ ఫైంబర్ తెలిపారు. సుమారు 20 టిక్కీల బియ్యం ఉన్నట్టు అంచనా వేశారు. కాగా అవి రేషన్ షాపుల బియ్యం కావని, రైతులు నుంచి ధాన్యం కొ నుగోలుచేసి, మిల్లులో ఆడించి తీసుకొస్తున్నవని డ్రైవర్ తెలిపినట్లు ఏఎస్ఐ చెప్పారు. ఈ బియ్యం రేషన్‌వో, కావో విచారించాల్సిందిగా తహసీల్దారు లక్ష్మీప్రసూనను కోరామన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెల పండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబం ధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలి

● క్రోసూరు ఏడీఏ అమలకుమారి

రాజుపాలెం: కౌలుదారులు సాగు ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలని క్రోసూరు ఏడీఏ అమలకుమారి కోరారు. బుధవారం రాజుపాలెంలోని వెలుగు కార్యాలయంలో వ్యవసాయ శాఖ, పొదుపు సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగు ధ్రువీకరణ పత్రం తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని, జింకు లోపం ఉంటే వ్యవసాయ శాఖ ఉచితంగా ఇచ్చే జింకును ఉపయోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మంగళ, బుధ వారాల్లో జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమానికి రైతులు తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు.

ఈ రహదారులను పట్టించుకోరా..!


వేపకంపల్లి రహదారి


కరాలపాడు రోడ్డు

(కారంపూడి)
మండల కేంద్రమైన కారంపూడి ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి వేపకంపల్లి గ్రామం 1.4కిలో మీటర్ల దూరం. మండల వ్యవస్థ రూపకల్పన జరిగిన సమయంలో రెండున్నర దశాబ్దాల క్రితం గ్రామానికి వెళ్లి తారురోడ్డు నిర్మించారు. వేసిన రెండేళ్లకే చిన్నాభిన్నమైంది. అప్పటి నుంచి ఈ రహదారిపై గ్రామస్థులు తిరగలేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేసేందుకు 90లక్షల రూపాయతతో ప్రతిపాదనలు పంపినా అవి బుట్టదాఖలు అయ్యాయి. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ రహదారిపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

(పిడుగురాళ్ల)
మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి కరాలపాడు వెళ్లే రహదారి పూర్తిగా గోతులమయమయింది. రోడ్డు నిర్మించి దశాబ్దకాలం దాటడంతో ఆనవాళ్లే లేకుండా పోయింది. దమ్ము ట్రాక్టర్లు ఎక్కువగా తిరుగుతుండడంతో గుంతలమయమైంది. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే యరపతినేని పుణ్యమా అని ఆ తరువాత తిరునాళ్ల సందర్భంగా నాంచారమ్మ గుడి నుంచి ఊళ్లోకి 30లక్షల రూపాయలతో కిలోమీటర్ మేర రోడ్డు నిర్మించారు. తాజాగా 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. కానీ, పనులు మొదలవ లేదు.




ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం ముఖద్వారం, ఆధునిక వసతులతో నిర్మించిన లోపలి గదులు

నేడు బాలికల వసతి గృహం ప్రారంభం

● రూ.కోటీ 30 లక్షలతో భవన నిర్మాణం
● ప్రిన్సిపాల్ భానుమతి

దాచేపల్లి: ఆదర్శ పాఠశాలలో కోటి 30లక్షలతో నిర్మించిన బాలికల హాస్టల్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ భానుమతి మాట్లాడుతూ, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై గురవారం హాస్టల్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వసతి గృహంలో 25 గదులు ఉన్నాయని, ప్రతి గదిలో నలుగురు విద్యార్థులు ఉండవచ్చునని చెప్పారు. తొమ్మిది నుంచి ఇంటర్ వరకు చదువుతున్న బాలికలు ఉంటారన్నారు. ఆయా నుంచి వార్డెన్ వరకు మహిళలే ఉంటారని చెప్పారు. విద్యార్థులకు దుప్పట్లు, తలనూనె, సబ్బులు, షాంపూలు, దుస్తులు, ఇతర వ్యక్తిగత సామగ్రి ఉచితంగా అందజేస్తారన్నారు. ఇందుకు రాష్ట్ర మాధ్యమికశిక్షా భియాన్ నుంచి(ఆర్ఎంఎ) నిధులు మంజూరు చేసింది. పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి మరో 50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడండి

● ప్రోగ్రాం అధికారి అర్జునరావు


మీజిల్స్-రూబెల్లా కార్యక్రమ రికార్డులను పరిశీలిస్తున్న ప్రోగ్రాం అధికారి అర్జునరావు తదితరులు

మాచవరం: గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మీజిల్స్ రూబెల్లా ప్రోగ్రాం అధికారి అర్జున్‌రావు వైద్యసిబ్బందికి సూచించారు. బుధవారం మాచవరం మండలంలో జరుగుతున్న మీజిల్స్ రూబెల్లా కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఆయన ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి విచ్చేశారు. ఆ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతమయ్యేందుకు ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులతో సంప్రదింపులు జరిపి, చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి అనూష, ఖాజావలి, గౌస్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

● ఏడీఏ వీవీఎస్ శాస్త్రి


పురుగుమందు దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఏడీఏ శాస్త్రి

బెల్లంకొండ: ఈ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని బాపట్ల ఏడీఏ వీవీఎస్ శాస్త్రీ పేర్కొన్నారు. బుధవారం బెల్లం కొండలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద ఆధార్ నెంబర్లు తీసుకొని ఎరువులను విక్రయించాలని డీలర్లకు తెలిపారు. ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతిరోజు షాపు ముందు ఎరువుల ధరల పట్టికను ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఏవో పాపకుమారి, ఏఈవో రామ్మోహన్, ఎరువుల షాపుల యజమానులు తదితరులు ఉన్నారు.


గంగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బెల్లంకొండ: మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో బుధవారం గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు కలసికట్టుగా ఆలయాన్ని నిర్మించుకున్నారు. ఉదయం గం.6-00ల నుంచి గం.9-00ల వరకు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, బంధువులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బెల్లంకొండ ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారం

● గ్రామాలు ఆరోగ్యంగా ఉండాలి
● ఎంపీడీవో వెంకట కృష్ణకుమారి

రామాపురం (దాచేపల్లి) : బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమని ఎంపీడీవో తోట వెంకట కృష్ణకుమారి అన్నారు. రామాపురం, పొందుగుల పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రోడ్ల వెంబడి, బహిరంగ స్థలాలలో మలవిసర్జనతో గ్రామాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని అన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జానీబాషా, పరిమి సైదులు, ఎంపీటీసీలు చాట్ల పాపమ్మ, యాకోబు, పంచాయతీ కార్యదర్శులు ముక్కంటి, మంగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రూ.50 కోట్లతో పల్నాడు ఆసుపత్రి నిర్మాణం

పొందుగుల (దాచేపల్లి) : ఆధునిక వైద్యశాల నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తన యుడు మహేష్‌బాబు పొందుగుల సమీపంలో సేకరించిన పొలంలో బుధవారం పూజ చేశారు. ముందుగా వాస్తు, గణపతి, చండీహోమంలను మహేష్‌బాబు దంపతులతో రుత్వికులు జరిపించారు. సుమారుగా రూ.50 కోట్లతో ఈ పనులు చేపట్టి, ఏడాదిలోపు ప్రారంభించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పల్నాడులోని దాచేపల్లి, గురజాల, మాచర్ల, రెంటచింతల, దుర్గి, వెల్దుర్తితోపాటు తెలంగాణ రాష్ట్రంలోని దామరచర్ల, అడవిదేవులపల్లి, నకిరేకల్లు మండలాల ప్రజలకు ఇది అందుబాటులో ఉంటుందన్నారు. పూజాకార్యక్రమంలో ఆర్డీవో మురళి, తహసీల్దార్ నెహ్రూబాబు, వైద్యుడు విజయసారథి, విద్యుత్ ఏడీఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


చండీహోమంలో పాల్గొన్న యరపతినేని మహేహ్‌బాబు దంపతులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియత ములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగి స్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విష యాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్ర మలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సా హకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): ప్రేమా నుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురి స్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారి స్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియత ములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగి స్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరి స్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతి ఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొంది స్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమి త్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): ఇంట ర్వ్యూల్లో విజయం సాధిస్తారు. పెద్దల సహకా రంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్ర మలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5.35, రాత్రి 9.55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1.20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10.55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3.35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7.45, రాత్రి 8.00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2.00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9.05, సాయంత్రం 5.20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8.40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7.55, సాయంత్రం 5.20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7.55 (బుధవారం మినహా)

15 మండలాల్లో స్వల్ప వర్షపాతం

● వినుకొండలో అధికంగా వర్షం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం 8 గంటల వరకు 15మండలాల్లో 2.5 మిల్లీమీటర్ల స్వల్ప వర్షపాతం నమో దైంది. నెలాఖరు వరకు 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉంది. ఈ నెల 2వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల వరకు 5.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సివుండగా 8.3మిమీ కురిసి 42 శాతం ఎక్కువగా ఉంది. వినుకొండలో 35.4మి.మీ. వర్షపాతం అధికంగా నమోదుకాగా మాచర్లలో తక్కువగా 0.2మి.మీ కురిసింది. ఈ నెలలో ఇప్పటివరకు బాపట్ల, భట్టిప్రోలు, చిలకలూరిపేట, యడ్లపాడు, గుంటూ రు, కాకుమాను, కారంపూడి, కొల్లూరు, మాచవరం, నాదెండ్ల, నూజెండ్ల, ప్రత్తిపాడు, తాడేపల్లి, వెల్దుర్తి మండలాల్లో తక్కువ వర్ష పాతం నమోదైంది. ఈ నెలలో అధికంగా నిజాంపట్నంలో 64శాతం, కర్లపాలెంలో60, శావల్యాపురంలో70, పిట్టలవానిపాలెంలో77, ఈపూరు లో 71 శాతం అధికంగా వర్షాలు కురిసినట్లు అధికారులు చెప్పారు.

పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సాయం

పొన్నూరు టౌన్: ప్రైవేట్ స్కూళ్లలో చదివే పేద బ్రాహ్మణ విద్యార్థు లకు 2017-18 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం అందచేసే ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ సిరిపురపు శ్రీధర్ తెలిపారు. స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానంలో బు ధవారం భావదేవ బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటుపాఠశాలల్లో చదివే ఒకటి నుంచి పదో తరగతి, ఇంటర్, పీజీ విద్యార్థులకు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థు లకు ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందచేస్తుందన్నారు. అర్హులైన విద్యా ర్థులు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తె లిపారు. ఇతర వివరాలకు బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రతినిధులు, భావదేవ బ్రాహ్మణసమితి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మంగళగిరిలో 7న వైసీపీ చేనేత సదస్సు

● హాజరు కానున్న పార్టీ అధ్యక్షుడు జగన్

మంగళగిరి టౌన్ : అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరిం చుకుని వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన మంగళగిరిలో చేనేత సదస్సు జరుగనుంది. స్థానిక ఎర్రచెరువు వద్ద గల నన్నపనేని కళా వే దికలో జరిగే ఈ రాష్ట్రస్థాయి సదస్సుకు వైసీపీ అధినేత జగన్‌మోహన రెడ్డి హాజరు కానున్నారు. ఈ సదస్సుకు సంబంధించిన గోడప్రతులను చిల్లపల్లి కల్యాణ మండపంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, వైసీపీ నే తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం చేనేతకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, నేత కార్మికులను ఏవిధంగా మోసం చేసిందనే విషయమై చర్చించడం జరుగుతుంద న్నారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం వైసీపీ ఆధ్వర్యంలో భవిష్య త్తులో చేపట్టబోయే కార్యక్రమాలను గురించి జగన్ ప్రకటన చేస్తార న్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి చేనేత నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లింకు టికెట్ల అమ్మకంలో రీజియన్ ప్రథమ స్థానం

● ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి

గుంటూరు(పాతగుంటూరు): దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా లింక్ టికెట్ విధానాన్ని ఏప్రిల్ 21న ప్రవేశపెట్టిందని ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి బుధవారం తెలిపారు. ఈ విధానం ద్వారా గుంటూరు ఆర్టీసి ప్రయాణికులకు సేవలందించ డంలో రాష్ట్రంలో గుంటూరు రీజియన్ అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఏప్రిల్‌లో రాష్ట్రంలో 111టికెట్ల విక్రయం జరగగా రీజియన్‌లో 29 టికెట్ల విక్రయం జరిగి 26శాతం, మేలో రాష్ట్రంలో 1228 విక్రయం జరగగా రీజియన్‌లో 683 టికెట్లు విక్రయించి 56 శాతం, జూన్‌లో రాష్ట్రంలో 2137టికెట్ల విక్రయం జరగగా రీజియన్‌లో 1,005టికెట్లు విక్రయించి 47శాతం, జూలైలో రాష్ట్రంలో 3,711టికెట్లు విక్రయం జరగగా రీజియన్‌లో 1915 టికెట్లు విక్రయించి 52శాతం సాధించినట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి


బ్రాయిలర్ బర్డ్	73.00,80.00,90.00
చికెన్ విత్ స్కిన్	144.00
చికెన్ స్కిన్‌లెస్	154.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	70.00
రిటైల్ లైవ్	84.00
విత్‌స్కిన్	118.00
స్కిన్‌లెస్	139.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు : జిల్లాలో గురువారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 37 డిగ్రీల సెల్సి యస్, రాత్రి అత్యల్పంగా 28 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 37-28, తెనాలి 37-28, మాచర్ల 32-26, బాపట్ల 37-29, నరసరావుపేట 37-28 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి గురువారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 34, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 30, 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 35, 9.45 - గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ)- 34, 8.30 - గుంటూరు-చెన్నై - సూపర్ లగ్జరీ - 33 ఖాళీలు ఉన్నాయి.

సాగర్‌లో 500.70 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం బుధవారం నాటికి 500.70 అడుగులుంది. ఇది 116.41 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 400 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 777.90 అడుగులు ఉంది. ఇది 19.59 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.7 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు

పులిచింతలలో 3.23 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 3.23 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3007 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశంబ్యారేజి నుంచి 3007 క్యూసెక్కుల నీరు బుధవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద ప్రస్తుతం 9.5అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 110క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 361, పశ్చిమకాల్వకు211, నిజాంపట్నం కాల్వకు 263, రేపల్లెకాల్వకు 892, కొమ్మమూరుకాల్వకు 720 క్యూసెక్కులనీరు విడుదల చేశారు.

65,171 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి బుధవారం 63,551 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 65,171 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 29,817 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో బుధవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటా ధర కనిష్ఠంగా రూ. 1,500, గరిష్ఠంగా రూ. 8,100, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,500, రూ. 10,500, తెల్లకాయలు రూ. 900, రూ. 6,000, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,300, రూ. 8,100, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,400, రూ. 12,000, ఏసీ తెల్లకాయలు రూ. 1,700, రూ. 3,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో బుధవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 500 నుంచి రూ.550, పండు కాయ, సన్న రకం రూ. 300 నుంచి రూ. 400 ధరలు పలికాయి.

నేడు ఫ్యాక్టో ఆధ్వర్యంలో ధర్నా

గుంటూరు (విద్య): మున్సిపల్ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం గురువారం జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఫ్యాక్టో నాయకుడు ఎం.హను మంతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు కార్పొరేషన్‌తోపాటు రేపల్లె,బాపట్ల, పొన్నూరు, తెనాలి, మంగళగిరి, చిలకలూరిపేట, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో ధర్నాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పండిట్, పీఈటీ పోస్టుల భర్తీ, అప్‌గ్రేడ్ అయిన పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ, మున్సిపల్ స్కూల్స్‌కు డీవైఈవో, ఎంఈవో పోస్టులు మంజూరు తదితర అంశాలపై ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొనా లని ఆయన విజ్ఞప్తిచేశారు.



దున్ని వదిలేసిన పొలం

సాగు.. సంక్షోభం

సాగర్ ఆయకట్టు వెలవెల

మూడో ఖరీఫ్‌లోనూ సాగునీటికి కటకట

నరసరావుపేట: నాగార్జున సాగర్ ఆయకట్టులో వరుసగా మూడో ఏడాది ఖరీఫ్‌లో కూడా సాగు నీటి సంక్షోభం నెల కుంది. ఆయకట్టులోని రైతుల ప్రయోజనా లను పాలకులు విస్మరిస్తున్నారు. ప్రకృతి సహకరించక పోవటంతో పంటలు సాగు చేయలేక రైతులు ఆందోళన చెందుతు న్నారు. పనులు లేక ఇటు అన్నదాతలు, అ టు వ్యవసాయ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికులు పనులు కోసం పల్లెలు వదలి పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఆయకట్టుకు ఖరీఫ్ ముగిసే లోపు సాగు నీరు రాక పోతే వరికి ప్రత్యామ్నాయంగా ఏఏ పంటలు సాగు చేయాలనే ప్రణాళికను నేటి వరకు వ్యవసాయ శాఖ సిద్ధం చేయలేదు. పొలాలు దున్ని పంటల సాగు చేయలేక రైతులు వదిలేస్తున్నారు. లక్షలాది ఎకరాలు ఆయకట్టులో బీళ్ళుగా మారాయి. సాగు నీరు లేక పోవటంతో వరి సాగు చేసే పరిస్థితి లేని నేపధ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ఇందుకోసం నామమాత్రపు చర్యలు కూడా తీసుకుంటున్న దాఖలాలు లేవు. వర్షాదార పంటల సాగును చేపట్టే దిశగా రైతులను చైతన్య పరచాలి.

సాగర్ ఆయకట్టుపై శీతకన్ను

రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు వివిధ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది. దీనిలో భాగంగానే ఉచితంగా విత్తన పంపిణీ చేసింది. ఇవేవీ నాగార్జున సాగర్ ఆయకట్టుకు వర్తించటం లేదు. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రత్యేక వ్యవసాయ ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ఉచితంగా విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. నాగార్జున సాగర్ ఆయకట్టులోని 6.77 లక్షల ఎకరాలలో పంటల సాగు సందిగ్ధంలో పడింది. నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, తాడికొండ, గురజాల, మాచర్ల, పెదకూరపాడు, గుంటూరు - 2, పత్తిపాడు నియోజక వర్గాల్లో పంటల సాగు ప్రశ్నా ర్థకంగా మారింది. గతంలో సుమారు 3.25 లక్షల ఎకరాలలో వరి సాగు అయ్యేది. గత రెండు ఖరీఫ్‌లలో పది వేల ఎకరాలలో కూడా వరి సాగు చేయలేకపోయారు. ఆగస్టు నెల ప్రారంభమైనా జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటే ఉన్నాయి. దీంతో ఖరీఫ్‌లో వరి సాగు కష్టమేనని రైతులు అ భిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం జలాశయాలకు సుమారు నాలుగు వందల టీఎంసీల నీరు చేరితేనే వరి సాగు అవుతుందనేది అంచనా. ప్రకృతి అనుకూలించి పుష్కలంగా నీరు వచ్చినా ముందస్తు రబీలోనే వరి సాగు చేసే అ వకాశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో కంది, మినుము, పెసర, శనగ వంటి ప్రత్యా మ్నాయ పంటలను రైతులు సాగు చేసే దిశగా వ్యవసాయ శాఖ వారిని చైతన్య పరచాల్సి. రెండేళ్ళు ప్రభుత్వం ఆయకట్టుపై దృష్టి సారించక పోవటంతో రైతులు దారు ణంగా నష్ట పోయారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉచిత విత్తన పంపిణీతో పాటు సబ్సిడీ ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

తోపుడు బండే జీవనాధారం !

- మనువరాలేమో మానసిక వికలాంగురాలు
- ఆదుకోవాలని వృద్ధురాలి వేడుకోలు

నరసరావుపేట టౌన్ : స్థానిక రజకవాడలో 13 ఏళ్ల వయసు వున్న ప్రత్యూష దివ్యాంగురాలు, మానసిక వికలాంగురాలు. తల్లి నాగమణి ఏడాదిన్నర వయసులో దూరంకాగా.. తండ్రి దుర్గి శివరమేష్ రైలు ఎక్కుతూ ఆరేళ్లక్రితం మృతిచెందారు. నాయనమ్మ శివలింగమ్మ ప్రత్యూష ఆలనపాలన చూస్తుంది. అద్దె ఇంట్లో వుంటూ ప్రతి రోజూ తోపుడు బండిపై రుమాళ్ళు, తువాళ్ళు, బనియన్లు, డ్రాయర్లు అమ్ముతూ జీవనం సాగిస్తుంది. ప్రత్యూష మంచంలోనే.. పెడితే తింటుంది, లేకపోయినా వుంటుంది. మధ్యలో ఆమెకు మూర్ఛలు వస్తూ వుంటాయి. శివలింగమ్మ జీవనం కోసం తోపుడు బండితో బయటకు వస్తే మంచంలోనే అనాథగా వుండాల్సిన పరిస్థితి. వికలాంగురాలైన ప్రత్యూష వద్ద వుంటే జీవనం గడవదు. తోపుడు బండితో బయటకు వస్తే ప్రత్యూషకు జరగదు. ఈ రెండింటి మధ్య శివలింగమ్మ మానసికక్షోభను అనుభవిస్తోంది. ప్రత్యూషను వదల్లేక, జీవనానికి మార్గంలేక ఆమె పడుతున్న బాధ వర్ణనాతీతం. కనీసం ఉండటానికి ఇల్లయినా లేదని, అద్దె ఇంట్లోనే నెట్టుకురావాల్సిన పరిస్థితిని అని చెప్పింది. ప్రభుత్వం స్పందించి తనకు శాశ్వత ప్రాతిపదికన ఆశ్రయం కల్పిస్తే వెసులుబాటు వుంటుందని తెలిపింది. ఇంటి వద్దే జీవనానికి మార్గం చూపిస్తే తన మనుమరాలు ప్రత్యూషకు భద్రత వుంటుందని వివరించింది. దాతలు సహకారం అందించాలని ఆమె వేడుకుంటోంది. ఆసక్తి ఉన్న వారు తన సమీప బంధువైన కె.శ్రీనివాసరావు (సెల్ నం: 96662 26635) ను సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.



మనుమరాలు ప్రత్యూషను ఎత్తుకున్న శివలింగమ్మ



తోపుడు బండి వద్ద దుస్తులు అమ్ముతున్న శివలింగమ్మ

విద్యార్థులే గంజాయి విక్రేతలు!

- సీరియస్‌గా పరిగణించిన అర్బన్ ఎస్పీ
- లింకులపై కూపీ లాగుతున్న పోలీసులు
- పెద్దఎత్తున గుట్కాలు, గంజాయి స్వాధీనం

గుంటూరు : విద్యార్థులు గంజాయి సేవించడమే కాదు... చివరకు గంజాయి విక్రయించే స్థాయికి చేరుకోవడం కలకలం రేపుతోంది. అర్బన్ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు అర్బన్ స్పెషల్ బ్రాంచ్ బృందాలు రెండు రోజులుగా విస్తృతంగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో గంజాయి విక్రయిస్తున్న విద్యార్థులు పట్టుబడటం గమనార్హం! ఆర్టీసీ కాలనీకి చెందిన షేక్ గౌస్ బాషా (డిగ్రీ రెండో సంవత్సరం), రాఘవనగర్‌కు చెందిన అవినాష్ (సీనియర్ ఇంటర్)లు గంజాయికి అలవాటుపడడమేకాదు డబ్బు కోసం ఏకంగా గంజాయి విక్రయాలకు తెరతీశారు. ఆర్ అగ్రహారంలోని కోనేరు వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి చిన్నచిన్న ప్యాకెట్‌లుగా చేసి, గంజాయి అవసరమైన విద్యార్థులు ఫోన్ చేస్తే వీరు వాహనంపై వెళ్లి విక్రయిస్తున్నారు. ఈ ఘటనను అర్బన్ ఎస్పీ విజయరావు సీరియస్‌గా పరిగణించి మరింత లోతుగా విచారిస్తున్నారు. గతంలో అర్బన్ పరిధిలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల వద్ద, గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు గంజాయి సేవిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అప్పట్లో అర్బన్ పరిధిలో సుమారు 10 నుంచి 15 మంది వ్యాపారులు గంజాయి విక్రయిస్తూ అనేకసార్లు స్పెషల్ బ్రాంచ్ పోలీసుల దాడుల్లో పట్టుబడ్డారు. ఆ తరువాత కూడా పలుసార్లు కొందరు వ్యాపారులు తిరిగి పోలీసులకు దొరికిపోయారు. వీరిపై నిఘా ఉంచడమే కాక ఇంకా ఎవరెవరు రహస్యంగా ఈ వ్యా పారం సాగిస్తున్నారు, వీరికి ఎక్కడెక్కడి నుంచి గంజాయి దిగుమతి అవుతుందనే దానిపై కూపీ లాగుతున్నారు.

గుట్కాల విక్రయాలపై దాడులు

అర్బన్ ఎస్పీ ఆదేశాల మేరకు రెండు రోజులుగా అర్బన్ పరిధిలోని గుట్కా విక్రయాలపై నిఘావర్గాలు దాడులు సాగిస్తున్నాయి. దీనిలో భాగంగా లాలాపేట ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సమాచారం మేరకు జిన్నాటవర్ సమీపంలోని సిద్దాబత్తిన వారి వీధిలో ఓ గదిపై దాడి చేసి శిఖాకొల్లు సాయికుమార్ నుంచి రూ. 10 వేల విలువైన నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. కిళ్లీ బంకు నిర్వహిస్తూనే పలు బంకులకు గుట్కాలు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లాలాపేట పరిదిలోని నల్లచెరువు, ఎత్తు రోడ్డు సమీపంలో కిళ్లీ బంకులో గుట్కాలు విక్రయిస్తున్న తవ్వా రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఏడుగొందుల సందులోని ఇంటిలో తనిఖీ చేయగా పెద్దఎత్తున గుట్కా ప్యాకెట్‌లు లభ్యమయ్యాయి. రమేష్‌ను విచారించగా చిలకలూరిపేటకు చెందిన శివ వద్ద గుట్కా ప్యాకెట్‌లు తెచ్చినట్లు పేర్కొన్నాడు.

నందివెలుగు రోడ్డులోని మణిహోటల్ సెంటర్‌లో కిళ్లీ బంకులకు గుట్కాలు సరఫరా చేస్తున్న సూర చలపతిరావును స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జెండా చెట్టు సెంటర్‌లోని అతని ఇంటిలో సోదాలు నిర్వహించగా మూడు బస్తాలు గుట్కాలు లభ్యమయ్యాయి. అర్బన్ పరిధిలోని పలు స్టేషన్లలో పెద్ద సంఖ్యలో పోలీసులు గుట్కా ప్యాకెట్లను సీజ్ చేశారు.

తుది దశకు కౌన్సెలింగ్

● బదిలీ అయిన ఉపాధ్యాయులు ఒకేరోజు చేరేలా ప్రణాళిక

● కౌన్సెలింగ్ నిర్వహణలో విద్యా శాఖ సిబ్బందే కీలకం !

గుంటూరు(విద్య): ఉపాధ్యాయులు బదిలీల కౌన్సెలింగ్ తుదిదశకు చేరుకుంది. కౌన్సెలింగ్‌కు ఇంకో వెయ్యి మంది మాత్రమే మిగిలివున్నారు. వీరందరికి గురు, శుక్రవారాల్లో కౌన్సెలింగ్ పూర్తయ్యే అవకాశం ఉంది. బదిలీలు పొందిన ఉపాధ్యాయులందరూ ఒకేసారి విధుల్లో చేరేలా విద్యాశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల 5 లేదా 7వ తేదీల్లో చేరేలా ఆదేశాలు ఇవ్వనున్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) కౌన్సెలింగ్‌లో బుధవారం 2601 నుంచి 3000 వరకు ఉన్న సీరియల్ నెంబర్స్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బుధవారం కూడా దాదాపు వెయ్యి మంది బదిలీ కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. గురువారం సీరియల్ నెంబర్ 3001 నుంచి 4400 వరకు కౌన్సెలింగ్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

బదిలీల కౌన్సెలింగ్ సందర్భంగా విద్యాశాఖ సిబ్బంది దాదాపు 15 రోజుల నుంచి రోజుకు సగుటున 18 గంటలు పనిచేస్తున్నారు. కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైన దగ్గర నుంచి విద్యాశాఖ కార్యాలయంలోని ఏ సెక్షన్, కంప్యూటర్ సెక్షన్ తదితర విభాగాల్లో పనిచేసే దాదాపు 20మంది సిబ్బంది బదిలీల విధుల్లోనే నిమగ్నమయ్యారు. ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసిన తరువాత సినీయార్టీ జాబితా తయారుచేయడం, తర్వాత అభ్యంతరాలు స్వీకరించి వాటిని పరిష్కరించడం, క్యాడర్ల వారీగా సినీయార్టీ జాబితాను రూపొందించి అందుబాటులో ఉంచడం, మరోవైపు ప్రభుత్వం నుంచి వచ్చే సూచనలకు అనుగుణంగా షెడ్యూల్‌లో మార్పులను ఉపాధ్యాయులకు తెలియజేయడం, జాబితాను విద్యాశాఖ వెబ్ సైట్‌లో ఉంచడం ఇలా దాదాపు 20 రోజుల నుంచి ఇదే పనిలో నిమగ్నమయ్యారు. ఆర్జేడీ కేవీ శ్రీనివాసులురెడ్డి, ఇన్‌చార్జి డీఈవో రఘుకుమార్, డీవైఈవోలు పిల్లి రమేష్, రామారావు తదితరుల నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా బదిలీల షెడ్యూల్‌ను దాదాపు విజయవతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ సగటున 600 నుంచి 1000మంది ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌లో పాల్గొంటున్నారు. వారికి వచ్చే సందేహాలను నివృత్తి చేసుకుంటా వారికి మార్గనిర్దేశం చేయడంలో సిబ్బంది కృషి అభినందనీయం. విద్యాశాఖలో ఇద్దరు ఏడీ-1, ఏడీ-2లతోపాటు డైట్ సీనియర్ అధ్యాపకుడు కృష్ణయ్య, గురజాల జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ప్రసాద్ తదితరులు సైతం బదిలీ కౌన్సెలింగ్‌లో తమ విధులు నిర్వర్తించారు.

భావోద్వేగానికి గురవుతున్న ఉపాధ్యాయులు

జిల్లాలో బదిలీ పొందిన ఉపాధ్యాయులందరూ ఒకేసారి స్కూల్స్‌లో చేరేలా విద్యాశాఖ ప్రణాళిక సిద్ధంచేసింది. ఉపాధ్యాయులు ఇప్పటికే ఒకసారి ఆయా ప్రాంతాల్లోని పాఠశాలలకు వెళ్లి పరిస్థితి పరిశీలించి వచ్చినట్లు సమాచారం. కొంతమంది ఉపాధ్యాయులకు తమ సొంత ఊరు లేదా మండలం దగ్గరలోని పాఠశాలలో పోస్టింగ్ రావడంతో అక్కడ వసతి సౌకర్యాలు పరిశీలించుకునే పనిలో నిమగ్నం అయ్యారు. దాదాపు ఒకేచోట 5 నుంచి 8 సంవత్సరాలు పని చేసి ఉండటంతో పనిచేసిన ప్రాంతాన్ని వదిలివెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని కొంత మంది ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురయ్యారు. పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని జ్ఞప్తికితెచ్చుకుని ఉద్వేగానికి లోనవుతున్నారు.



కౌన్సెలింగ్‌లో పాఠశాలలను ఎంచుకుంటున్న ఉపాధ్యాయులు

నాలుగు ఆర్‌వోబీలకు ప్రతిపాదన

● ముందుకు వచ్చిన రోడ్లు, భవనాల శాఖ ● రైల్వే శాఖ కలిసి వచ్చేనా!

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో ప్రధానంగా నాలుగు రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లు, భవనాల శాఖ ముందుకొచ్చింది. సత్తెనపల్లి-మాదిపాడు రోడ్డు, పిడుగురాళ్ల-జూలకల్లు, మంగళగిరి - నిడమర్రు, పెదపలకలూరు-పేరేచర్ల రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జీల నిర్మాణాన్ని ప్రతిపాదించింది. ఆర్ అండ్ బీ రాష్ట్ర శాఖ ద్వారా ఈ పనులు రైల్వేకు ప్రతిపాదించి ఇరుశాఖల ఆమోదంతో నిర్మించాల్సివుంటుంది. రైల్వేశాఖ ఇప్పటికిప్పుడు బడ్జెట్‌లో చేర్చలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో బ్రిడ్జీల ఆవశ్యకతను ప్రభుత్వానికి నివేదించి 100 శాతం నిధులను రాష్ట్రమే భరించేలా ఒప్పించాలని అధికారులు భావిస్తున్నారు.

సత్తెనపల్లి రైల్వేస్టేషన్ దాటుతూనే రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు ఉంది. సత్తెనపల్లి - మాదిపాడు రోడ్డులో ఉన్న గేటుమూసిన ప్రతీసారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. గుంటూరు-నడికుడి మార్గంలో రైళ్లు, గుడ్స్ రైళ్ల రాకపోకలు పెరిగిన కారణంగా సమస్య ఉత్పన్నమవుతోంది. రాత్రి వేళ రైళ్ల క్రాసింగ్ కారణంగా కొన్ని సందర్భాల్లో పావుగంటకు పైగా గేటు మూసి ఉంచుతున్నారు. దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ దాటి నడికుడి వైపునకు వెళ్లే రైలుమార్గంలో మరో లెవల్ క్రాసింగ్ గేటు ఉంది. పిడుగురాళ్ల-జూలకల్లు రోడ్డు మార్గంలో ఉన్న ఈ గేటు వల్ల కూడా ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అమరావతి రాజధాని నగరం, తాత్కాలిక సచివాలయం వెలగపూడిలో ఉన్న కారణంగా ఇటీవల కాలంలో మంగళగిరి-నిడమర్రు రోడ్డులో వాహన రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ఈ మార్గంలోనే గుంటూరు- విజయవాడ రైల్వేలైన్ ఉన్నది. డబ్లింగ్‌గా ఉన్న ఈ రైలుమార్గం కారణంగా రైళ్ల రాకపోకలు పెరిగాయి. దీంతో తరచుగా గేటు మూసేయాల్సి వస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. పేరేచర్ల వద్ద నుంచి నేరుగా గుంటూరు నగరంలోకి ప్రవేశించే పలకలూరు రోడ్డులో మరో రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు ఉంది. ఇక్కడి కూడా ఇదే సమస్య. నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ పలుమార్లు ఈ నాలుగు ఎల్‌సీ గేట్ల వద్ద ఆర్‌వోబీల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ఎట్టకేలకు ఆర్ అండ్ బీ ముందుకు రావడంతో త్వరలోనే ఈ నాలుగు బ్రిడ్జీల నిర్మాణానికి అనుమతులు వస్తాయని భావిస్తున్నారు. ఇటీవల కాలంలో రైల్వే శాఖ బ్రిడ్జీల నిర్మాణానికి ముందుకురావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులన్నీ భరించేటట్లు అయితే ఆర్‌వోబీలను మంజూరు చేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంటర్ అర్హతతో జాబ్‌మేళాలు

ఆర్జేడీ పరంధామయ్య

తెనాలి కల్చరల్ : పట్టణంలోని ఎయిడెడ్ జూనియర్ కళాశాలలను బుధవారం గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఇంటర్ మీడియట్ విద్య ఆర్జేడీ జె.పరంధామయ్య పరిశీలించారు. స్థానిక తాలూకా జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను, బోధన, తరగతి గదుల సౌకర్యాలను ప్రిన్సిపాల్ రవివర్మను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సమావేశమై నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్ఞానభూమి పోర్టల్ ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థుల సంఖ్య నమోదు, ఆన్‌లైన్ స్కాలర్‌షిప్‌ల వివరాలు పోర్టల్ ఉంటా యని తెలిపారు. ఆయా కళాశాలల యాజమాన్యం విద్యార్థుల డేటా ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇంటర్‌మీడియట్‌తో చదువు ఆపేసిన నిరుద్యోగులకు ప్రతినెలా జాబ్‌మేళాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో మొత్తం 45ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఆర్జేడీ పరంధామయ్య చెప్పారు. పొన్నూరు, చిలకలూరుపేట, ప్రత్తిపాడులోని కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. 2016లో గుంటూరు జిల్లా ఇంటర్‌మీడియట్ ఉత్తీర్ణతలో మూడో స్థానంలో ఉందని ఈ ఏడాది ప్రథమ స్థానంలో నిలపాలని ఆయా కళాశాల ప్రిన్సిపల్స్‌కు సూచించారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించే విధంగా బోధన ఉండాలని చెప్పారు. కరపత్రాలను ముద్రించి ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల ప్రత్యేకతలను ప్రజలకు చేరవచేయాలన్నారు. తాలూకా జూనియర్ కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపారని అందుకు కృషిచేసిన కళాశాల పీడీ సుధాకరరెడ్డిని అభినందించారు. సాధారణ విద్యతో పాటు వృత్తివిద్యా కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కళాశాలలో పారా మెడి కల్ కోర్సులను ప్రారం భించాలని, తెనాలి ప్రాంతంలో అవసరం ఉందన్నారు. అందుకు సంబంధించిన అనుమతుల కోసం కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం జీవిత విశేషాలను వివరించి మహనీయుల స్ఫూర్తితో ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు.



పోర్టల్ ప్రత్యేకతలను విద్యార్థులకు వివరిస్తున్న ఆర్జేడీ పరందామయ్య



రైల్వేస్టేషన్ స్టాళ్లలో..

మంత్రి ప్రత్తిపాటి తనిఖీలు

● ఎంఆర్‌పీ కంటే అదనంగా ధర వసూలు చేస్తున్న వ్యాపారస్థులు

● నలుగురిపై కేసు నమోదుకు ఆదేశాలు

పాత గుంటూరు: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గుంటూరు రైల్వేస్టేషన్‌లోని ఫుడ్‌స్టాళ్లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు ఆహార పదార్థాలు, శీతలపానీయాలు విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై ఆయన స్పందించి బుధవారం మధ్యాహ్నం రైల్వేస్టేషన్‌కు ఆకస్మికంగా వెళ్లారు. ఈ సందర్భంగా ఒకటి, నాలుగో నెంబర్ ప్లాట్‌ఫాంలపై ఉన్న ఫుడ్‌స్టాల్స్‌ని సందర్శించి అక్కడ జరుగుతున్న విక్రయాలు, వివిధ ఆహార పదార్థాల నాణ్యతని తనిఖీచేశారు. వాటర్ బాటిల్ రూ. 8కి విక్రయించాలి. ప్రయాణికుడు బాటిల్ తెచ్చుకొంటే రూ. 5కే కూలింగ్ వాటర్ ఇవ్వాలి. అయితే ఆర్‌వో ప్లాంట్ నిర్వాహకుడు బాటిల్‌తో సహా రూ. 10వసూలు చేస్తున్నారు. మార్కెట్‌లోకి కొత్తగా వస్తోన్న మా బ్రాండ్ మామిడిరసం బాటిల్‌కు ఐఎస్‌ఐ మార్క్ లేదు. అయినాసరే రైల్వే స్టేషన్‌లో విక్రయించడమే కాకుండా దాని ఎంఆర్‌పీ రూ.35 అయితే రూ. 40 వసూలు చేస్తున్నారు. బాదం మిల్క్ రూ. 20కి అమ్మాల్సి ఉంటే రూ. 25 ధర చెబుతున్నారు. మజ్జిగ ప్యాకెట్ రూ. 8 అయితే రూ. 10 వసూలు చేస్తున్నారు. దీనిపై రైల్వే శాఖ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా నలుగురిపై కేసు నమోదుకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

తూనికలు, కొలతల శాఖ అధికారులు ఇకపై నిరంతరం రైల్వేస్టేషన్లు, సినిమా హాళ్లు, బస్టాండ్‌లు, మాల్స్‌లో స్టాళ్లపై దాడులు నిర్వహిస్తారని, ఎవరైనా అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అయితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అదేపనిగా ఉల్లంఘిస్తుంటే వారి లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రైల్వేస్టేషన్, రైళ్లలో బయట నుంచి ఆహార పదార్థాలు తీసుకొచ్చి విక్రయించడానికి అవకాశం లేదు. అలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాల్సిందిగా రైల్వే ఉన్న తాధికారులకు నివేదిస్తామన్నారు. ప్రయాణికులు తమకెందుకులే అని మిన్నకుండి పోకుండా ఎవరైనా ఎంఆర్‌పీ కంటే అదనంగా ధర డిమాండ్ చేస్తే వెంటనే నిలదీయాలని, అలానే టోల్ ఫ్రీ నెంబర్ 1100కు ఫోన్ చేయాలని సూచించారు. దాడుల్లో మంత్రితో పాటు 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ శేషసాయిబాబు, తూనికలు, కొలతల శాఖ అధికారులు జిలానీబాషా, అల్లూరయ్య, రైల్వేస్టేషన్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, డివిజనల్ పీఆర్‌ఐ పి.రాజశేఖర్, టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి చిట్టిబాబు పాల్గొన్నారు.

విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడికి సన్మానం

వినుకొండరూరల్ : మండలంలోని పెదకంచర్ల ఉన్నతపాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పుట్టరాజు నారాయణరావు పదవీ విరమణ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం బుధవారం స్థానిక కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తన సాయశక్తులా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉపఖజానాధికారి సైదావలి, సంఘం సభ్యులు కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, అమ్మయ్య, నారసయ్య, దుబ్బల దాసు పాల్గొన్నారు.

తల్లిపాలు చిన్నారులకు శ్రేయస్కరం



వి.రూరల్ : రైల్వేపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ శారదారాణి, అంగన్‌వాడీలు



శావల్యాపురం: కొత్తలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు

వినుకొండరూరల్ : తల్లిపాలు బిడ్డలకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.శారదారాణి అన్నారు. స్థానిక రైల్వేపేట, ఇందిరానగర్, వెన్నపూస కాలనీలోని అంగన్‌వాడీకేంద్రాల్లోనూ, మండల పరిషత్ వద్ద గల అంగన్‌వాడీ కేంద్రంలోనూ తల్లిపాల వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, పుట్టిన వెంటనే బిడ్డలకు ముర్రుపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.జాన్‌బెంజిమెన్, అంగన్‌వాడీలు కె.సరస్వతి, నాగజ్యోతి, శారమ్మ, ఉమాశంకరి, పద్మ, నాగమణి, శంకుతల, మరియమ్మ పాల్గొన్నారు.

● **కొత్తలూరు(శావల్యాపురం) :** మండలంలోని కొత్తలూరులో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, రావమ్మ మాట్లాడారు. తల్లిపాలు బిడ్డలకు మంచి పౌష్టికాహారమని, ముర్రుపాలు తాగించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

● **ఈపూరు :** ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొల్లాపల్లి, ఈపూరు మండలాల్లోని పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా సీడీపీవో కె.ప్రవీణ మాట్లాడారు. బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యమని అన్నారు. ప్రతిఒక్కరూ పిల్లలకు తల్లిపాలను తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజారాణి, శివనాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● **నూజెండ్ల :** మండలంలోని మారెళ్లవారిపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ఎన్‌టీఆర్ అమృతహస్తం కింద గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.సరోజిని, దయమ్మ, మరియమ్మ, ఆశ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఈపూరు : బొమ్మరాజుపల్లిలో తల్లిపాల వారోత్సవ ర్యాలీ చిత్రం



నూజెండ్ల: మారెళ్లవారిపాలెంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

జీవో 279ను రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎ.మారుతివరప్రసాద్

వినుకొండ : 279 జీవోను రద్దు చేయకుంటే పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎ.మారుతివరప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ గేటు ఎదుట ఆ సంఘం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులను వీధి పాలు చేసే 279 జీవోను రద్దు చేయాలని, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర యూనియన్లు జేఏసీగా ఏర్పాటై మంగళవారం నుంచి మానవహారాలు, 4న మౌనప్రదర్శన, 7 నుంచి విజయవాడలో నిరాహార దీక్షను చేపడుతున్నట్లు తెలియజేశారు. సంఘం నాయకులు బూదాల శ్రీనివాసరావు, బండి కోటయ్య, బూదాల సాగర్, నాగయ్య, సుబ్బారావు, ఏసుపాదం, మార్తమ్మ, కొండమ్మ, నాగారాణి పాల్గొన్నారు.

చుక్కల భూముల క్రమబద్ధీకరణకు చర్యలు

వినుకొండరూరల్ : మండలంలోని చుక్కల భూములు క్రమబద్ధీకరించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ శనగల శివనాగిరెడ్డి తెలిపారు. మండలంలోని కొప్పుకొండలో చుక్కల భూములపై గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చుక్కల భూములు కలిగిన వారు వాటి దస్తావేజులు కలిగి ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో గానీ, వీఆర్వో వద్ద గానీ ఫారం-3 అప్లికేషన్‌ను తీసుకోవాలన్నారు. రైతులు తమ వద్ద భూమికి సంబంధించి ఎటువంటి ఆధారాలూ లేకపోతే ప్రభుత్వ భూమిగా ప్రకటిస్తామని తెలిపారు. చుక్కల భూములపై మీసేవలోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సీహెచ్. మురళీధరరావు, గ్రామసర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

మండలంలో అందరికీ ఉపాధి : ఎంపీడీవో



వినుకొండరూరల్ : మండలంలోని ప్రతిఒక్కరికీ ఉపాధి పథకం ద్వారా ఉపాధిని కల్పిస్తామని ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ తెలిపారు. మండలంలోని ఏనుగుపాలెం, గోనుగుంట్లవారిపాలెం గ్రామపంచాయతీల్లో ఈ పథకంపై బుధవారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ఉపాధి పనులు చేసి, నగదు ఇంకా రావాల్సిన వారి వివరాలు సేకరించి, వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఏనుగుపాలెం గ్రామపరిధిలో డీవోపీటీ మిషన్లు పాడైపోయ్యాయని, వాటికి మరమ్మతులు చేయించి, ఆపై నగదును వెంటనే అందజేస్తామన్నారు. ప్రజలు కాలువల, చెరువుల పూడికతీత పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో కోటయ్యానాయక్, ఎంపీటీసీ మాదినేని పెదసుబ్బారావు, ఉపాధి హామీ సిబ్బంది, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్యానికి చర్యలు

వినుకొండ : పారిశుధ్యానికి చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి నీరు నిలబడటంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి నీటిని సైడ్ డ్రైనేజీలోకి తరలింపునకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవుపలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. శివకుమారి

'రిక్షా కార్మికుడి మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి'

వినుకొండ : రిక్షా కార్మికుడి మృతిపై న్యాయవిచారణ జరిపించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. శివకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రి వైద్యుల నిర్లక్ష్యానికి రిక్షాకార్మికుడు సాగినబోయిన మస్తాన్‌రావు మృతిచెందాడని, బాధిత కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారాన్ని చెల్లించి విధుల్లో ఉన్న డాక్టర్స్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడు ఆసుపత్రిలో చేరిన గంటన్నర వరకు వైద్యులు అందుబాటులోకి రాకపోవడంతోనే కార్మికుడు మృతిచెందాడని ఆరోపించారు. ఈనెల 14న శ్రామిక మహిళా రాష్ట్ర సదస్సు గుంటూరులో జరుగుతోందని, పెద్దఎత్తున సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు కె.హనుమంతరెడ్డి, గుంజరి ఏసు, ఎం.చిదంబరం, భువనగిరి వెంకటేశ్వర్లు, జెన్నమ్మ, సూర్యాకాంతం, కరుణ, నాసర్‌బీ పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ : నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ కన్వీనర్లు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలందరూ శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ లోపాలను నిశితంగా పరిశీలించి, వాటిపై కార్యాచరణ రూపొందించి, పోరాటాలు చేయాలన్నారు. గ్రామకమిటీ, బూత్ కమిటీ సభ్యులు గ్రామాల్లో సమష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నవరత్నాల హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై దాడి

నూజెండ్ల : మండలంలోని భూమాయపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షాపుపై దాడి చేసి, ఒకరిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కర్ల బుధవారం తెలిపారు. గ్రామంలోని పలువురి ఫిర్యాదుల మేరకు గ్రామంపై ఆయన, సిబ్బంది దాడులు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ అనే మహిళ మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆమెపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నాటుసారా తయారు చేయడం, అక్రమంగా మద్యం విక్రయించడం, బహిరంగంగా మద్యం తాగడం నేరంగా పరిగణించబడుతాయని సీఐ హెచ్చరించారు.

చుక్కల భూములపై గ్రామసభ

నూజెండ్ల : మండల కేంద్రంలో చుక్కల భూములపై గ్రామసభను రెవెన్యూ అధికారులు బుధవారం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ ఆర్ఎస్ఆర్ రికార్డును ప్రజలకు అందుబాటులో ఉంచి, చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన దరఖాస్తు నమూనాలను తెలియజేశారు. 35 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ పి.నాసరయ్య తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లదిమ్మె బాలపేరిరెడ్డి, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో సంతోషకుమారి పాల్గొన్నారు.



కలశ పూజను నిర్వహిస్తున్న ఆలయకమిటీ సభ్యులు, భక్తులు

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వినుకొండ : స్థానిక శ్రీనివాసనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీఅలివేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచన, అష్టోత్తర శతకలశ స్థాపన పూజను నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఋత్వీశ్వరణ, మేదినిపూజ, గరుడ ప్రతిష్ఠాపన నిర్వహించారు. అనంతరం స్వామివారిని శేషవాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రెడ్డి బంగారయ్య, ద్రోణాదుల వెంకటప్పారావు, రామకోటేశ్వరరావు, కృష్ణప్రసాద్, ఆలయ పూజారులు నరసింహాచారి, కేశవాచారి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నమూనాల సేకరణ

నూజెండ్ల : మండలంలోని వి.అప్పాపురంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల నమూనాలను బుధవారం సేకరించారు. క్వాలిటీ కంట్రోల్ డీఈ రమణారావు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించిన సిమెంటు రోడ్లను శాస్త్రీయ పరీక్షల కోసం రెండో విడతగా 8 చోట్ల నమూనాలను సేకరించారు. క్వాలిటీ కంట్రోల్ ఏఈ కోటేశ్వరరావు, ప్రాజెక్టు ఏఈ శ్రీనివాసరావు, సర్పంచ్ ఎన్.బుల్లీశ్వరరెడ్డి ఉన్నారు.

చంద్రన్నబీమా అందజేత

వినుకొండరూరల్ : మండలంలోని బ్రాహ్మణపల్లిలో చంద్రన్నబీమా లబ్ధిదారుడికి రూ.5వేలు నగదును ఏపీఎం రమేష్‌బాబు బుధవారం అందించారు. గ్రామానికి చెందిన వినుకొండ వీరమ్మ మృతిచెందడటంతో నామినిగా ఉన్న సైదులుకు మట్టిఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశామని, త్వరలో మిగిలిన నగదునూ అందించే ందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు శివమల్లారెడ్డి, బీమా మిత్ర లక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలు లాభదాయకం



నర్సరీలను తనిఖీ చేస్తున్న ఉద్యాన వన శాఖ అధికారులు

● ఉద్యానవన సహాయ సంచాలకులు సుబ్బారెడ్డి

వినుకొండరూరల్ : ఉద్యానవన పంటలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మల్చుకోవచ్చని ఉద్యానవన సహాయసంచాలకులు ఎం.వీ.సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని శివాపురం, వెంకుపాలెం, యోగిరెడ్డిపాలెం గ్రామాల్లో నర్సరీలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినుకొండలోని రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు హార్టికల్చర్ హబ్‌గా మార్చాలని సూచించారని, ఇందులో భాగంగా రైతులు ఎక్కువగా ఉద్యాన వన పంటలైన నిమ్మ, జామ, మామిడి, బొప్పాయి, దానిమ్మ పంటలను వేయాలన్నారు. ప్రభుత్వం ఉద్యాన వన పంటలను ప్రోత్సహించేందుకు రాయితీపై తైవాన్ స్ప్రేయర్లు, పట్టలను, మినీట్రాక్టర్లను అందజే స్తోందని కావాల్సిన రైతులు పొలం పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డుతో ఉద్యాన వన శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఉద్యానవన శాఖాధికారి పులివర్తి శ్రీనివాసులు, ఎంఐ ఇంజనీర్ అనూష పాల్గొన్నారు.

సినిమా గైడ్

అరుణా	దండుపాళ్యం-2
వెంకటేశ్వర	ఫిదా
సురేష్	శమంతకమణి
కీర్తి	గౌతమ్‌నంద

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్:రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

గిరిజనులకు భూములు పంచాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బొల్లాపల్లి : అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి గిరిజనులకు భూములు పంచాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మారుతివరప్రసాద్ అన్నారు. ఈ మేరకు తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో పది సంవత్సరాలుగా ఎర్రవేణి చెంచుకాలనీ, సోమ్లువాగు, ఏనెమిది, పలుకూరు తండాల గిరిజనులు అటవీహక్కుల కమిటీగా ఏర్పాడ్డారని, రెవెన్యూ ఫారెస్ట్‌లోని బీడు భూములను సాగు చేసుకుంటున్నారని అన్నారు. వారికి పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, బండి కోటయ్య పాల్గొన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

నూజెండ్ల : ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఏపీడీ సురేంద్రబాబు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడారు. గ్రామస్థాయిలో నిర్వహించాల్సిన ఏడు రికార్డుల్లో తప్పనిసరిగా పనుల వివరాలు నమోదు చేయాలన్నారు. కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, మొక్కలు పెంచేందుకు అనువైన స్థలాన్ని గుర్తించి, గుంతలు తవ్వించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి.రవికుమార్ పాల్గొన్నారు.

ప్రోత్సాహక నగదు అందజేత

శావల్యాపురం: రాయపాటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంపీ రాయపాటి సాంబశివరావు ఒక్కొక్క మరుగుదొడ్డికి రూ. వెయ్యిలు ప్రోత్సాహకం ఇస్తున్న సందర్భంగా లబ్ధిదారుడు గోనుగుంట్ల ధనుంజయ్‌కు బుధవారం గుంటూరులో ఆయన కుమారుడు రాయపాటి రంగారావు అందజేశారు. మండలంలోని పోట్లూరుకు చెందిన 107 మరుగుదొడ్ల లబ్ధిదారులకు రూ.1.07లక్షల చెక్కును ఇచ్చినట్లు ధనుంజయ్ తెలిపారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా రాధాకృష్ణ

శావల్యాపురం ఇన్‌చార్జి ఎంపీడీవోగా వినుకొండ ఎంపీడీవో రాధాకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎన్. విజయ్‌కుమార్ పదవీ విరమణ చేయగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.

ఇరుగ్రూపుల దాడి

● ముగ్గురికి గాయాలు ● కొండముట్లలో ఘటన

కొండ్రముట్ల(ఈపూరు) : ఆస్తిగొడవల నేపథ్యంలో ఇరుగ్రూపుల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ముగ్గురు గాయపడ్డారు. క్షతగ్రాతులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొండ్రముట్ల గ్రామానికి చెందిన బొరిగొర్ల రాజులుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో చిన్నకుమార్తె వీరాంజమ్మకు నూజెండ్ల మండలం కంభంపాడుకు చెందిన సంకుల బాలరాజుతో వివాహం జరిగింది. బాలరాజు, వీరాంజమ్మ కొండ్రముట్లలోనే నివాసముంటున్నారు. ఈ క్రమంలో బొరిగొర్ల రాజులుకు, అతని సోదరుడు రోశయ్యకు కొంతకాలంగా ఆస్తి గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రీ మరోసారి గొడవైంది. ఈ క్రమంలో రాజులుపైనా, అతని అల్లుడు బాలరాజుపైనా, కుమార్తె వీరాంజమ్మపైనా రోశయ్య, అతని కుమారులు దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఇరుగ్రూపులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.

10 నుంచి చుక్కల భూములకు దరఖాస్తుల స్వీకరణ

బొందిలిపాలెం(శావల్యాపురం) : చుక్కల భూములకు చెందిన దరఖా స్తులను ఈనెల 10 నుంచి స్వీకరిస్తామని తహసీల్దార్ కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని బొందిలిపాలెంలో బుధవారం చుక్కల భూములపై రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ వరకు ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు తీసుకోబోతున్నామని తెలిపారు. 12 సంవత్సరాల పాటు తమ ఆధీనంలోని భూమికి రిజిస్ట్రేషన్ పేపర్లు లేదా దస్తావేజులు, ఈసీ, పాస్‌పుస్తకం నకలుతో ఫారం-3 పూర్తి చేసి ఇవ్వాలని తెలియజేశారు. సర్పంచ్ బత్తుల వెంకటేశ్వర్లు, డీటీ పుల్లారావు, వీఆర్వో ఏసురత్నం పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

కొత్తలూరు(శావల్యాపురం) : మండలంలోని కొత్తలూరులో బుధవారం వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది నిర్వహించారు. కందిని అంతర్గత పంట వేసుకొని అధిక లాభాలు పొందవచ్చని రైతులకు ఎంపీఈవో హరి తెలిపారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మి, ఏవో వరలక్ష్మి

వ్యవసాయ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

వినుకొండరూరల్ : ప్రభుత్వం అందించే వ్యవసాయ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ లక్ష్మి అన్నారు. మండలంలోని ఏనుగుపాలెం, హస్సన్నాయునిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కౌలు రైతులందరూ వ్యవసాయ శాఖ జారీ చేసే పంట సాగు ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాలని, తద్వారా రాయితీపై విత్తనాలు, యంత్రపరికరాలు, పరిహారం, పంటల బీమా సదుపాయాలు రైతులకు అందజేస్తామని తెలిపారు. ఏవో జి.వరలక్ష్మి మాట్లాడుతూ పంటలు వేసిన రైతులందరూ ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని, పంటల సాగు చేసుకునే రైతులు తమ పొలాల సర్వే నంబరు, ఎన్ని ఎకరాల్లో ఏ పంటలు వేస్తున్నారో వ్యవసాయ శాఖకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏనుగుపాలెం ఎంపీటీసీ మాదినేని సుబ్బారావు, ఎంపీఈవో కె.సుకన్య, ఆత్మపీపీపీ ఎస్.భార్గవి ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో గ్రామసభ

ఈపూరు: మండలంలోని వనికుంట, కొండాయపాలెంలో గ్రామసభను బుధవారం నిర్వహించారు. సబ్‌లో హౌసింగ్ ఏఈ సాంబయ్య మాట్లాడుతూ గత పల్స్ సర్వేలో గృహాలు లేని కుటుంబాల గురించి తెలుసుకునేందుకు ఈ సభను నిర్వహించామని తెలిపారు. అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో నన్నేసా, పి.సుబ్బరాయుడు, రాజు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ తల్లి గుడి ప్రతిష్ఠ

బొల్లాపల్లి : మండలంలోని మర్రిపాలెం గ్రామంలో పోలేరమ్మ తల్లి గుడి ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బొల్లా బ్రహ్మానాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు కౌన్సెలింగ్

తెనాలి క్రైం : బస్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు బుధవారం డీఎస్పీ జీవీ రమణమూర్తి, టూ టౌన్ సీఐ బి.కళ్యాణ్‌రాజ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇద్దరు సీనియర్ ఇంటర్ విద్యార్థులు మంగళవారం ఘర్షణ పడిన నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపల్ సమాచారం మేరకు కళాశాలకు వెళ్లి వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు. వివాదం నేపథ్యంలో ఘర్షణ పడిన విద్యార్థి తరపు ఒక వ్యక్తి టూ టౌన్ కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నాడని ఉన్నతాధికారులు చూస్తుండటం మినహా చేసిందేమీ లేదని పోలీసు వర్గాలు గొణుక్కుంటున్నాయి.

రెండు వాహనాలు సీజ్

తెనాలి క్రైం : మండలంలలోని నందివెలుగు అడ్డరోడ్డు వద్ద బుధవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో రికార్డులు సక్రమంగా లేని రెండు వాహ నాలు సీజ్ చేసినట్లు తెనాలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నంది వెలుగు-విజయవాడ ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించి ధ్రువపత్రాలు సక్రమంగా లేని రెండింటిని గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. వాహనదారులు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని, వాహన ధ్రువపత్రాలు సక్రమంగా ఉండాలని సూచించారు. తనిఖీల్లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయాలి

తెనాలి క్రైం : మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం చేపట్టే ధర్నా విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపునిచ్చారు. బుధవారం సమాఖ్య గౌరవాధ్య క్షుడు షేక్ అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ, అపరి ష్కృతంగా ఉన్న మున్సిపల్ పాఠశాలల ఉపా ధ్యాయ సమస్యలు పరిష్కరించాలని సమాఖ్య పిలుపులో భాగంగా పట్టణ చినరావూరు పార్కు వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా ప్రారంభ మవుతోందని తెలిపారు. మున్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్య అంటూ ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యను అందించాల్సి ఉండగా, ఫౌండేషన్ కోర్సుల పేరుతో కొద్ది మందికే ప్రత్యేక బోధన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆరోపించారు. అన్ని తరగతులకు తెలుగు మాధ్య మాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సర్వీసు రూల్స్‌కు సంబంధించి ఉత్తర్వులలో ఉన్న అసంబద్ధాలను సవరించాలని కోరారు. పాత పద్ధతిలో పదోన్నతులు చేయాలని సూచించారు. పీఈటీ పోస్టులు భర్తీ తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ ధర్నా చేపట్టినట్లు వివరించారు. ఆప్టో ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తరలిరావాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

స్వచ్ఛ తెనాలిలో చైర్మన్ వెంకట్రావు

తెనాలి రూరల్ : స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు పేర్కొన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛ తెనాలిలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ తెనాలి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 20వ వార్డులో మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించి చేపలు శుభ్రం చేస్తున్న మహిళలతో మాట్లాడారు. వ్యర్థాలను ఒక డబ్బాలో వేసి పురపాలక సంఘ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. తిరుపతిరాయుడు వీధి, తులసీరామ్‌చౌక్, రామాలయం వీధి, ఉప్పుబజారు, మెయిన్‌రోడ్డు వంటి ప్రాంతాలలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాల్వలోకి నేరుగా సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలు వదిలేస్తున్నారని, పందుల సంచారం ఎక్కువగా ఉందని, కాల్వలు నిర్మించాలని వంటి పలు సమస్యలు స్థానికులు వారి దృష్టికి తెచ్చారు. రామాలయం వీధిలో పురపాలక ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ స్వచ్ఛ తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మానస పుత్రికని అన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ తెనాలి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20వ వార్డులోని ఖాళీ స్థలాల్లో పందుల సంచారం ఎక్కువగా ఉందని స్థానికులు తమ దృష్టికి తెచ్చారని, త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ పారిశుధ్యం, ఇతర సమస్యలను స్వచ్ఛ తెనాలి ద్వారా గుర్తించవచ్చని అన్నారు. రెండేళ్లుగా ప్రతి నెలా 2వ తేదీన నిర్విరామంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో పందుల నిర్మూలనకు ఆ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి ఇళ్ల వద్ద మాత్రమే పందులను పెంచుకోవాలని, రోడ్లపై వదిలేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌన్సిలర్లు రవీంద్ర, దమయంతి, సుబ్బారావు, ప్రేమ్‌కుమార్, గాయత్రి, శారద, అసిస్టెంట్ కమిషనర్ విజయసారథి, టీపీబీవో శారద, ఎంహెచ్‌వో డాక్టర్ రమణ, కృష్ణ బలిజ ఫెడరేషన్ చైర్మన్ కావేటి సామ్రాజ్యం, టీడీపీ నాయకులు ఖుద్దూస్, గడవర్తి సుబ్బయ్య, అమిరినేని రాజా, మువ్వల శ్రీనివాసరావు, మురళీకృష్ణ, యక్కల శ్రీమన్నారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న చైర్మన్ వెంకట్రావు

ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలి

తెనాలి రూరల్ : వెద పద్ధతిలో వరి సాగు చేస్తున్న పొలాలలో ఎలుకల ఉధృతి అధికంగా ఉన్నందున వాటి నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి పి.వెంకటనరసయ్య తెలిపారు. రూరల్ మండలం తేల ప్రోలు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, వెద సాగులో ఎలుకల ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అన్నారు. ఎలుకలు చల్లిన విత్తనాలతో పాటు మొలకెత్తిన పంటను కూడా నష్టపరుస్తాయని అన్నారు. పొలంలో ఎకరాకు 20 ఎలుకల నివారణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని లేదా విషపు ఎరను తయారు చేసుకుని ఎలుకల బొరియలలో వేసుకుని ఎలుకల ఉధృతిని తగ్గించుకోవాలన్నారు. బ్రోమోడైలిన్ మందును 10 గ్రాములు అర కిలో నూకలు, 10 గ్రాముల వంట నూనె మిశ్రమాన్నికలిపి విషపు ఎరను తయారు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేజండ్ల రోశయ్య, ఉపసర్పంచ్ షేక్ హనీఫ్, ఎంపీఈవో సురేష్, రైతులు మహ్మద్ ఖాన్, అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో వెంకటనరసయ్య

వృద్ధులకు అల్పాహారం పంపిణీ

తెనాలి టౌన్ : స్థానిక చెంచుపేటలోని శబరి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం సభ్యులు రామకృష్ణ సహకారంతో అల్పాహారం, పండ్లు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కౌన్సిలర్ షేక్ గఫూర్ మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం ఎంతో పుణ్యప్రదమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, స్వరూపరాణి, కర్రి ఉమామహేశ్వరి, ఇందిర, బాపిలాల్, శివలాల్, పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు

రామలింగేశ్వర దేవస్థానానికి రథం వితరణ



ఈవో నాగమల్లేశ్వరికి రథాన్ని అందజేస్తున్న దాతలు

తెనాలి కల్చరల్ : స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీదుర్గా సమేత శ్రీరామేశ్వర దేవస్థానానికి పట్టణానికి చెందిన భక్తులు పాలడుగు గోపాలకృష్ణ, అనంతలక్ష్మి, రామకృష్ణ, దివ్యతేజ దంపతులు స్వామి ఉత్సవమూర్తులను ఊరేగించే రథాన్ని వితరణ చేశారు. సుమారు రూ.నాలుగు లక్షలు విలువ చేసే రథాన్ని తమ తల్లిదండ్రులు పాలడుగు రామనాథం, శ్రీదేవిల జ్ఞాపకార్థం అందిస్తున్నట్లు చెప్పారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ అబ్బూరి సామ్రాజ్యలక్ష్మి, ఈవో ఎన్‌వీ నాగమల్లేశ్వరి, ప్రధాన అర్చకుడు రాఘవేంద్రరావుకు రథాన్ని అందజేశారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విప్రధర్మ స్థలికి రూ.1.60 లక్షల వితరణ



నగదును అందజేస్తున్న దాత శివ కుటుంబరావు

తెనాలి కల్చరల్ : వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చినరావూరులో నిర్మిస్తున్న అపర కర్మశాల విప్ర ధర్మస్థలికి గంగానమ్మపేట పాతశివాలయం అర్చకుడు పొత్తూరు శివకుటుంబరావు బుధవారం రూ.1.60 లక్షలు వితరణ చేశారు. సమాఖ్య కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు భాగవతుల కామేశ్వరరావు, తాడేపల్లి సూర్యనారాయణమూర్తి, తురుమెళ్ల దక్షిణామూర్తిలకు నగదును అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, సత్యనారాయణ మూర్తి, బి.శంకరశాస్త్రి, రాంబాబు, అన్నపూర్ణశాస్త్రి, సుబ్బారావు తదితరులు దాతను సత్కరించారు.

కేసులు ఉపసంహరించుకోవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

తెనాలి టౌన్ : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నిరవధిక నిరాహార దీక్ష 9వ రోజు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగింది. సమితి జిల్లా అధ్యక్షుడు ఉన్నం ధర్మారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ నుంచి తమ నాయకులకు, కార్యకర్తలకు ప్రాణహాని ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. ఆలపాటిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. దీక్షలో పొన్నం రమేష్, కొండమూది బోసు, కె.సుధాకర్, ఎన్.భూషణం, కె.మోహన్ పాల్గొన్నారు.

తెనాలి రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా- 42, వంకాయ-22, బెండ- 20, మిర్చి- 38, కాకర-12, బీర-8, క్యాబేజి- 18, క్యారెట్-54, దొండ-12, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-20, గోరుచిక్కుడు-24, దోస-12, సొర-14, పొట్ల-8, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-26, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 32, కీర-30, బీన్స్-64, క్యాప్సికం-50, నిమ్మకాయలు (డజను)-12



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాలభోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాలభోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- గౌతమ్‌నంద, **స్వరాజ్-** శమంతకమణి , **వీనస్-** దండుపాళ్యం 2, **గెయిటీ** - బాహుబలి, **ప్రియ- ఫిదా**, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - సింహాద్రి, **లక్ష్మి-** నిన్ను కోరి, **శ్రీలక్ష్మి** - వైశాఖం, **సంగమేశ్వర-** గౌతమ్ నంద, **మినీ సంగమేశ్వర-** వాసుకి

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 08644-225900

అంగన్‌వాడీలకు నూతన శోభ

- పురపాలక సంఘం చొరవ
- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎల్‌ఈడీ టీవీలు
- సరికొత్త యూనిఫాం, పుస్తకాలు, కుర్చీలు
- కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా ఆంగ్ల మాధ్యమం, పాఠశాలల అలంకరణ



కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ టీవీ





రామలింగేశ్వరపేటలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రం, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలు, బల్లలు

తెనాలి రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీస్కూల్స్‌గా అవతరించాయి. పురపాలక సంఘం అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో చాలా వరకు అంగన్‌వాడీ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలకు మారుతున్నాయి. రెండు లేదా మూడు అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి ఒక పురపాలక సంఘ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నారు. నిన్న మొన్న అద్దె భవనాలలో, ఇరుకు గదులలో నానా ఇబ్బందులు పడిన చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ విధానం ద్వారా కొంత ఊపిరి పీల్చుకున్నట్లు అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా పురపాలక సంఘం చేస్తున్న ఆలోచనలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిలో నిర్వహణలో పురపాలక సంఘం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల స్వయంగా అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి అక్కడి అవసరాలను కార్యకర్తల ద్వారా తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. చినపాడు, రామలింగేశ్వరపేట, ఐతానగర్ వలు ప్రాంతాలలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త రకం రంగులు, గోడలపై చిన్న పిల్లలకు సంబంధించిన వివిధ రకాల బొమ్మలు, పలు రంగులతో వేయడంతో కేంద్రాలు నూతన శోభను సంతరించుకోవడంతో పాటు కళకళలాడుతున్నాయి. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు ఆకర్షించే విధంగా పురపాలక సంఘం, దాతల సహకారంతో చిన్నారులకు యూనిఫాం, కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన అన్న అమృత హస్తంలో భాగంగా గ్రామాలలో పంచాయతీ నిధుల నుంచి వంట పాత్రలకు రూ.5 వేలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. పట్టణాలలో మాత్రం దాతలు ముందుకు వచ్చి వంట పాత్రలు అందజేస్తున్నారు. ఐతానగర్‌కు చెందిన కన్నెగంటి మురళి సారథ్యంలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏడు అంగన్‌వాడీ కేంద్రాల వారికి సామగ్రి అందించేందుకు ముందుకు వచ్చారు. కొన్ని ప్రాంతాలలో స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్నారు. కేంద్రాలలోనూ ఈ ఏడాది నుంచి ఆంగ్ల మాధ్యమం బోధించాలన్న నిబంధనలను ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు. పురపాలక ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలు చేరడంతో చిన్నారులు, అన్న అమృత హస్తంలో భాగంగా పౌష్టికాహారం తీసుకునేందుకు వచ్చే గర్భవతులు, బాలింతలతో ప్రాథమిక పాఠశాలలు కళకళలాడుతున్నాయి. కేంద్రాలు ప్రీస్కూల్ మార్చడంతో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అక్కడే బోధించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం ఒకటో తరగతిలో చేరేందుకు మరొక ప్రాంతానికి వెళ్లకుండా అదే ప్రాంగణంలో చేరే అవకాశం ఈ విధానంలో ఉండటంతో తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం, దాతల సహకారంతో ఇచ్చిన ఎల్‌ఈడీ టీవీలలో చిన్నారులను ఆకర్షించేలా కార్టూన్స్, వివిధ చిత్రాలు, ఆటలు వంటివి చూపిస్తున్నారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో ఇంటి వాతావరణం కనిపిస్తుండటంతో ఉత్సాహంగా అంగన్‌వాడీబాట పడుతున్నారు.

మరింత అభివృద్ధి చేస్తాం



అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నాం. అందుకోసం అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించిన భవనాలను చిన్నారులను ఆకర్షించే విధంగా రంగులు వేయించాం. పిల్లలకు అవసరమైన బల్లలు, కుర్చీలు, యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. మెరుగైన వసతులు కల్పించి మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతాం. దాతలు కూడా ముందుకు వస్తున్నారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే పురపాలక సంఘం కూడా సహకరిస్తుంది. **- శకుంతల, కమిషనర్**

భాగస్వామ్యంతో మరిన్ని సేవలు



పురపాలక సంఘ భాగస్వామ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధి చేస్తున్నాం. పట్టణ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పురపాలక సంఘం అభివృద్ధిలో భాగస్వామి అవుతుంది. గ్రామాలలో పంచాయతీ వారు కూడా తమ వంతు సహకారం అందిస్తున్నారు. చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని, ఆరోగ్య సలహాలు అందించి మాతా, శిశు మరణాలు తగ్గించడమే స్త్రీ శిశు సంక్షేమ శాఖ లక్ష్యం. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. **- శైలజ, సీడీపీఓ**

నేటి నుంచి మండలంలో గ్రామసభలు

తహసీల్దార్ వెంకటరమణమూర్తి



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటరమణమూర్తి

కొల్లిపర : మండలంలోని గ్రామాల్లో పీఎం ఆవాస్, ఎన్టీఆర్ గ్రామీణ యోజన పథకం ద్వారా గృహాల మంజూరు, లబ్ధిదారుల ఎంపికపై గురువారం నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకటరమణమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ఆగస్టు 3వ తేదీన కుంచవరం, దంతలూరు, చివలూరు, సిరిపురం, బొమ్మువానిపాలెం, అన్నవరం 4న మున్నంగి, పిడపర్రు, అత్తోట, చెముడుబాడు, దావులూరు 5న కొల్లిపర, తూములూరు, వల్లభాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో ఇళ్లు మంజూరైన వారికి అర్హత పత్రాలు అందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసనాయక్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలతోనే శిశువులకు ఆరోగ్యం

సీడీపీఓ శైలజ

తెనాలి రూరల్ : తల్లి పాల తోనే శిశు వులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తెనాలి ప్రాజెక్టు అధికారి బి. శైలజ తెలిపారు. స్థానిక 30వ వార్డులోని ఇందిరాకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవ లో ఆమె పాల్గొన్నారు. కేంద్రంలో అమలవుతున్న అన్న అమృతహస్తం తీరును పరిశీలించారు. బాలింతలు, గర్భవతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీఓ శైలజ మాట్లాడుతూ, తల్లి పాలలో మంచి పోషక విలువలు ఉన్నాయని, దానితో పాటు తల్లిపాల వల్ల చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు వంటివి అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.శేషుకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు రత్న, రాహేలు, శాంతకుమారి పాల్గొన్నారు.

ఎలుకలను సామూహికంగా నివారించుకోవాలి

ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు



పంపిణీ చేస్తున్న ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు

అత్తోట(కొల్లిపర): రైతులు సామూహికంగా ఎలుకలను నివారించుకోవాలని ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోట, కుంచవరం గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఒక్కొక్క ఎలుక రోజుకు వంద వరి మొక్కలను నాశనం చేస్తుందన్నారు. రైతులు గట్లపైన ఎటువంటి గడ్డిలేకుండా చూసుకోవాలన్నారు. రంధ్రాలు ఉంటే వాటిని పూడ్చాలన్నారు. వ్యవసాయాధికారుల సలహా మేరకు బొమాడయోలిన్ మందును ఎలుకల బొరియల్లో వేయాలన్నారు. ప్రస్తుతం రైతులు వెద పద్ధతి ద్వారా వరి సాగు చేయడం వలన అధిక దిగుబడి పొందవచ్చన్నారు. వెద పద్ధతి ద్వారా ఖర్చులు కూడ తగ్గించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో, వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పిడపర్రులో ఎమ్మెల్యే పర్యటన

కొల్లిపర : మండల పరిధిలోని పిడపర్రు, అన్నవరంలంక గ్రామాల్లో గురువారం సాయంత్రం 3గంటలకు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పర్యటించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిడపర్రు, అన్నవరంలంక గ్రామాల్లో కోటి రూపాయలతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలియజేశారు.

హామీలను విస్మరించిన టీడీపీ ప్రభుత్వం

వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త శివకుమార్

వల్లభాపురం(కొల్లిపర): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను టీడీపీ ప్రభుత్వం విస్మరించినట్లు వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నా బత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో గడపగడపకు వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరుతో పేదప్రజలను మోసగిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఎంవీ శివరామకృష్ణారెడ్డి, ఎంపీపీ తోడేటి వంటి, జడ్పీటీసీ భట్టిప్రోలు వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు కనపాల సుశీల, కట్టా భారతి, మండల ఉపాధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పచ్చవ రమేష్, పాముల సునీత, నలుకుర్తి రత్నకుమారి, వైసీపీ నాయకులు లంకిరెడ్డి అప్పిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, లంకిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, అవుతు పోతురెడ్డి, వంగా భూషిరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, ఆరిగ చంద్రశేఖర్ రెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, కల్లం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, మండ్రు రాజు, పిల్లి గంగాధర్ పాల్గొన్నారు



పత్రాన్ని అందజేస్తున్న వైసీపీ సమన్వయకర్త శివకుమార్

గృహ నిర్మాణాలకు గ్రామసభలు

భట్టిప్రోలు: ఎన్టీఆర్ గృహ నిర్మాణం ద్వారా మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గుమ్మడి సాంబశివరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల మూడు నుంచి 10వ తేదీ వరకు రెండు టీంలుగా 15 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు జరుగుతాయన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణాలు 1712=204 చదరపు అడుగులకు తగ్గకుండా 400 చ.అడుగుల వరకు కొలతలు పాటించాలని లేకుంటే బిల్లులు నిలిపివేస్తారని తెలిపారు. గ్రామసభలలో బిల్లులు చెల్లింపులు ఏప దశల్లో జరుగుతాయి, అభ్యంతరాలను హౌసింగ్ శాఖ అధికారులు నివృత్తి చేస్తారు. గ్రామ సభలను సద్వినియోగపరుచుకోవాలని సాంబశివరావు కోరారు. గురువారం ఉదయం పల్లెకోన, రాచూరు, సూరేపల్లి, కోనేటిపురంలలో గ్రామ సభలు జరుగుతాయన్నారు.

గ్యాస్‌పై సబ్సిడీ కొనసాగించాలి

చుండూరు : అంతర్జాతీయంగా పెట్రో ఉత్పత్తి ధరలు క్రమంగా తగ్గుతుంటే కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి సామాన్యులపై భారం మోపుతుందని సీపీఎం డివిజన్ కార్యదర్శి ములకా శివసాంబిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వంట గ్యాస్‌పై సబ్సిడీని పూర్తిగా రద్దయ్యే వరకు నెలకు రూ.4 వంతున తగ్గించాలన్న నిర్ణయాన్ని కేంద్రం తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేస్తే ధరలు మరింత పెరుగుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఎరువుల ధరల పట్టిక



వేమూరు : జీఎస్టీ ఆధారంగా ఎరువుల ధరలను ప్రకటించినట్లు ఏవో విజయబాబు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఎరువుల దుకాణాల వద్ద ధరల పట్టికను ఏర్పాటు చేశారు. నిమ్ యూరియా రూ.295, డీఏపీ గరిష్ఠం రూ.11 13, ఎంఓపీ రూ.580, కాంప్లెక్ 20-20 రూ.1122, 14-35 రూ.1122. ఈ ధరల ఆధారంగా రైతులు ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు.

తల్లి పాల వారోత్సవాలు



వేమూరు : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని జంపనిలో బుధవారం తల్లి పాల వారోత్సవం నిర్వహించారు. ఏరియా సూపర్‌వైజర్ హిమబిందు అధ్యక్షత వహించారు. ఏడు అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాలింతలు, గర్భి ణులు, ఆయాలు, కార్యకర్తలు హాజరయ్యారు.

అర్హులందరికీ అనుమతులు

ఎంపీడీవో శ్రీనివాసులు



బోడపాడు(అమృతలూరు) : మండలంలో అర్హులందరికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బోడపాడు, ప్యాపర్రు, కోరుతాడిపర్రు, వామనగుంటపాలెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద అర్హులను ఎంపిక చేశారు. బోడపాడులో ఆయన మాట్లాడుతూ ఎస్ఈసీసీ 2011 సర్వే ప్రకారం అర్హులను ఎంపిక చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేస్తూ గృహ నిర్మాణాలకు అనుమతుల పత్రాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ కింద రూ లక్షన్నర, ఎన్టీఆర్ హౌసింగ్ (గ్రామీణ) కింద రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు దావులూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా మంజూరు ప్రతాలను లబ్ధిదారులకు అందజేశారు. కేటీపర్రు, వామనగుంటపాలెం గ్రామసభల్లో తహసీల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌కి అధికారుల నిర్లక్ష్యపు షాక్

- ముళ్ల కంప, పిచ్చిమొక్కలే ప్రహరీ
- శిథిలావస్థకు చేరిన కార్యాలయం



శిథిలావస్థలోని కార్యాలయ భవనం



సబ్‌స్టేషన్‌కు ప్రహరీగా మారిన ముళ్లకంప

చుండూరు : చుండూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌కి ముళ్ల కంప, పిచ్చిమొక్కలే ప్రహరీలా రక్షణ కల్పిస్తున్నాయి. విద్యుత్ శాఖకి గోడల నిర్మాణ ఖర్చు తగ్గించి సబ్‌స్టేషన్ని పిచ్చిమొక్కల వనంగా మార్చాయి. 1997లో అప్పటి మండల అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరెడ్డి చుండూరుకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కృతనిశ్చయంతో అందుకు అవసరమైన స్థలాన్ని తన తల్లి పేరిట విరాళంగా ఇచ్చారు. మ్యాచింగ్ గ్రాంటుగా ఆర్థిక సాయం అందజేశారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు గడుస్తోంది. విద్యుత్ శాఖ అధికారులు దీనికి ప్రహరీ నిర్మించడం మరిచారు. ఇక్కడ మొలచిన పచ్చిగడ్డి, పిచ్చిమొక్కలు మేసేందుకు పక్క పంట పొలాల్లోకి వచ్చిన పశువులు, మేకలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి ప్రవేశిస్తున్నాయి. పాములకు రాత్రి, పగలు తేడా ఉండటం లేదు. రాత్రివేళ డ్యూటీ చేసేవారు భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ కార్యాలయ భవనానికి సరైన నిర్వహణ లేకపోవడంతో పైకప్పుకి చెదలు పట్టి పెచ్చులూడింది. ఫ్లోరింగ్ కుంగి శిథిలావస్థకు చేరింది. ఈ సమస్యలపై గ్రామస్తులు అనేకసార్లు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కలిసి వివరించినా పరిశీలిస్తాం అనే సమాధానం వస్తోంది. అనుకోని ప్రమాదం జరగక ముందే సబ్‌స్టేషన్‌కు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దుగ్గిరాల సొసైటీ గోదాము ప్రారంభం

దుగ్గిరాల: మండల కేంద్రం దుగ్గిరాలలోని సొసైటీ గోదామును చైర్మన్ పాటిబండ్ల హరిప్రసాద్ బుధవారం ప్రారంభించారు. రూ.9.5లక్షలతో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మించామని, ఏటా రూ.4.5 కోట్ల వరకు ఎరువులు వ్యాపారం జరుగుతోందని వివరించారు. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా నిల్వ పెట్టుకునేందుకు గానూ గోదామును నిర్మించినట్లు వివరించారు. ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, యార్డు మాజీ చైర్మన్‌లు పరుచూరి సుబ్రహ్మణ్యం, పాటిబండ్ల కృష్ణప్రసాద్, మాజీ సర్పంచ్ కొరిటాల సురేష్, పెందుర్తి రవికాంత్, మాజీ జడ్పీటీసీ యడ్ల వెంకట్రావు, కో ఆప్షన్ సభ్యుడు యూసూబ్, గురిందపల్లి రవి, కసుకుర్తి గోవిందరావు, దుగ్గిరాల జీడీసీసీ బ్యాంకు మేనేజర్ దొప్పలపూడి శ్రీనివాసరావు, సొసైటీ సిబ్బంది పర్వతనేని నాగేశ్వరరావు, సూర్యనారాయణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరికాయ కొడుతున్న సొసైటీ చైర్మన్ హరిప్రసాద్

ఎమ్మార్పీఎస్ దీక్షకు టీడీపీ మద్దతు



మద్దతు ప్రకటిస్తున్న టీడీపీ ఎస్సీ సెల్ నేత కిరణ్

దుగ్గిరాల: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోరుతూ ఏడు రోజులుగా రిలే నిరాహారదీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నేతలను టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోపాటి కిరణ్ బుధవారం పరామర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టే వరకు పోరాటం కొనసాగిస్తామని చెబుతున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను కలిసి మద్దతు ప్రకటించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ త్వరితగతిన చేపట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దీక్షలో పులివర్తి నతానియేలు, నలకుర్తి కోటేశ్వరరావు, పేరుకలపూడి ఎంపీటీసీ సభ్యుడు నాదెండ్ల రాంబాబు, శృంగారపాటి గోపి, పేరుకలపూడి బుజ్జి, రాజేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం

సీడీపీఓ అనురాధ

కొల్లూరు : తల్లిపాలే బిడ్డలకు శ్రేష్ఠమని సీడీపీఓ ఎ. అనురాధ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కిష్కింధపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అమృతలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి అనురాధ మాట్లాడారు. శిశువు జన్మించిన ఆరు నెలల వరకు తల్లి పాలు అందించడం శ్రేయస్కరమన్నారు. తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు పాలు పట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్, సూపర్‌వైజర్ దానమ్మ, కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చార్జీలు 10 శాతం పెంపు

సబ్ రిజిస్ట్రార్ శ్రీమధుసూదనప్రసాద్

తెనాలి టౌన్ : మార్కెట్ వాల్యూ రివిజన్ పిదప తెనాలి టౌన్‌లో పది శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ శ్రీమధుసూదనప్రసాద్ తెనాలి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలైన బుర్రి పాలెం, శలపాడు, నేలపాడు గ్రామా లలో ఎటువంటి మార్పులు, పెరుగుదల లేకుండా లోగడ ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. టౌన్‌లో రిజిస్ట్రేషన్ పెంపుదల వలన రెవెన్యూ 50 శాతం నుంచి 55 శాతం పెరగవచ్చని భావిస్తున్నారు.

9న సామూహిక ఎలుకల నివారణ



మాట్లాడుతున్న ఎంఏవో లక్ష్మి

ప్యాపర్రు (అమృతలూరు) : సామూహిక ఎలుకల నివారణ ఈనెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మి బుధవారం తెలిపారు. మండల పరిధిలోని ప్యాపర్రు, బోడపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. లక్ష్మీ మాట్లాడుతూ వరి సాగులో సిఫార్సు మేరకు రసాయన ఎరువులు వాడాలన్నారు. అధిక యూరియా వాడకంతో మంచి కన్నా చెడు ఫలితాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీఈవో మహేష్‌బాబు, తేజ, మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెద సాగులో యాజమాన్య పద్ధతులు



రైతులకు సూచనలిస్తున్న ఏవో ప్రేమ్‌సాగర్

కొల్లూరు : వరి వెద సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏవో ప్రేమ్‌సాగర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలుమూరులో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వెద పద్ధతిలో వరి విత్తనాలు విత్తిన 20-30 రోజుల మధ్యలో కలుపు నివారణకు మందులు పిచికారీ చేసుకోవాలన్నారు. విత్తనాలు మొలకెత్తిన 15 రోజుల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. నీటి తడులను భూమి స్వభావాన్ని బట్టి ఇవ్వాలని పేర్కొన్నారు. నీరు త్వరగా ఇంకిపోయే భూముల్లో 3-7 రోజులకు మళ్లీ నీటి తడులు అందించాలని సూచించారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పైరు బాగా దుబ్బు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, ఎంపీఈవోలు బిందు, భార్గవి, విజయ్, పవన్, రైతులు పాల్గొన్నారు.

హామీ అమలు చేయాలని డిమాండ్

చుండూరు: ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాళహస్తి గోపి డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం దుండిపాలెంలో ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఇది అమలు జరిగే వరకు నిరసనలు కొనసాగుతాయన్నారు. ఇటీవల తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంద కృష్ణమాదిగపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని లేదంటే ఎమ్మార్పీఎస్ నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి బాలానాయక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గృహాల మంజూరుకు గ్రామసభలు

కొల్లూరు : ఎన్టీఆర్ గృహాల మంజూరు నిమిత్తం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జీవీ సత్యనారాయణ బుధవారం తెలిపారు. స్మార్ట్ పల్స్ సర్వేలో జిల్లా 3,20,855 కుటుంబాలకు గృహాలు లేవని తెలిసిందన్నారు. గృహాల కోసం వచ్చిన దరఖాస్తులను గ్రామ జాబితాగా రూపొందించామని తెలిపారు. గురువారం నుంచి జరిగే గ్రామసభల్లో వాటిని ఆమోదించినా తదుపరి జిల్లా స్థాయి కమిటీ కూడా ఆమోదించాల్సి ఉంటుందన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే సభలకు దరఖాస్తుదారులు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

బాలిక కిడ్నాప్‌లో సహకరించిన ఇద్దరి అరెస్టు

యడ్లపాడు : మండలంలోని బోయపాలేనికి చెందిన బాలిక కిడ్నాప్ కేసులో సహకరించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది మార్చి 12న బోయపాలేనికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన భవానీశంకర్ మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు భవానీశంకర్, అతనికి సహకరించిన బాణావత్ సారమ్మాబాయి, వాంకడావత్ శ్రీనునాయక్‌లపై కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడైన భవానీశంకర్‌ను ఏప్రిల్ 2న అరెస్టు చేశారు. మిగిలిన ఇద్దరిని బుధవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు.

వీరేం పాపం చేశారు ..?

మెనూలో చూపిస్తున్న తేడా

ఎస్సీ, బీసీ హాస్టళ్లలో నెలకోసారి చికెన్

గిరిజన వసతి, గురుకుల పాఠశాలలో ఆ ఊసేలేదు

కష్టతరంగా మారిన మధ్యాహ్న భోజనం నిర్వహణ



పాఠశాలలోని విద్యార్థులు

చిలకలూరిపేట అర్బన్ : ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు అందిస్తున్న మెనూలో వ్యత్యాసం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గిరిజన విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. ఎస్సీ, బీసీ వసతి గృహాల్లోని విద్యార్థులకు ఒక రకంగా, గిరిజన విద్యార్థులకు మరో రకంగా మెనూ అమలవుతోంది. ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో కుదిరిన రేట్ల ప్రకారం ఎస్సీ, బీసీ వసతి గృహాలకు కొత్త మెనూ అమలు చేస్తున్నారు. కాగా గిరిజన వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు జీసీసీ (గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్) నుంచి పలు సరుకులు సరఫరా చేసి మిగిలిన సరుకులను బయటి మార్కెట్ నుంచి కొనుగోలు చేస్తున్నారు.

చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని గత ఏడాది నుంచి గురుకుల పాఠశాలగా మార్పు చేశారు. ఇందులో 3 నుంచి 6వ తరగతి వరకు ఉన్న 140 మంది విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. అయితే వసతి గృహం నుంచి గురుకుల పాఠశాలగా మార్పు చెందినప్పటికీ విద్యార్థులకు అందించే మెనులో మార్పు తీసుకురాలేదు. వసతి గృహం కాలం నాటి మెనూనే ఇప్పటికీ అధికారులు కొనసాగిస్తున్నారు. గత ఏడాది వరకు మధ్యాహ్న సమయంలో పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకంలో ఇక్కడి విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రస్తుతం వసతి గృహాన్నే గురుకుల పాఠశాలగా మార్చినప్పటికీ విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని అధికారులు మరిచారు. దీనితో మధ్యాహ్న భోజనం గురుకుల పాఠశాల నిర్వాహకులకు కష్టతరం గా మారింది. అలాగే నెలనెలా ఇతర వసతి గృహాల విద్యార్థులకు అందించే చికెన్ ఇక్కడి విద్యార్థులకు అందట్లేదు. అదేమని ప్రశ్నిస్తే సంక్షేమశాఖ జారీ చేసిన మెనూలో చికెన్ లేదని గురుకుల పాఠశాల అధికారులు చెబుతున్నారు.

మెస్‌చార్జీలు అందరికీ సమానమే..

ఎస్సీ, బీసీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం సమానంగా మెస్‌చార్జీలను విడుదల చేస్తోంది. 3 నుంచి 7వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు రూ.750, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నెలకు రూ.850, కళాశాల విద్యార్థులకు నెలకు రూ.1050 విడుదల చేస్తోంది. ఆయా వర్గాలకు చెందిన విద్యార్థులకు సమానంగా మెస్‌చార్జీలు విడుదల అవుతున్నా, అందించే మెనూలో వ్యత్యాసం ఉండటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాత మెనూ ప్రకారమే వారానికి నాలుగు కోడిగుడ్లు, ఐదు అరటి పండ్లు అందించాలి. అయితే ఈ విద్యా సంవత్సరం కొత్త మెనూ ఏర్పాటు చేయకపోవడం, నెలనెలా అందించే మెస్‌చార్జీలు సరిపోకపోవడంతో సాయంత్రం వేళ అందించే స్నాక్స్, కోడిగుడ్డు, అరటి పండు వంటి వాటికి కోత విధిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక చికెన్‌ను తమ మెనులో అధికారులు చేర్చకపోవడంతో విద్యార్థులు అసంతృప్తి చెందుతున్నారు.

మెనూలో వ్యత్యాసం తగదు



ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థుల మెనూలో వ్యత్యాసం ఉండడం దురదృష్టకరం. అన్ని వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం సమానంగా మెస్‌చార్జీలను విడుదల చేస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల మెనూలో తేడాలున్నాయి. 2012 డిసెంబరు 9న విడుదల చేసిన మెస్‌చార్జీలనే నేటికీ అమలు చేయడం దారుణం. గిరిజన వసతి విద్యార్థులకు కూడా నెలకొక సారి చికెన్ అందించాలి.

- బి.శ్రీనునాయక్, గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు

పాత మెనూనే పాటిస్తున్నాం



కొత్త మెనూ లేని కారణంగా పాత దాని ప్రకారమే విద్యార్థులకు భోజన వసతులు కల్పిస్తున్నాం. గురుకుల పాఠశాలగా మారినప్పటికీ విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై స్పష్టమైన ఆదేశాలు లేవు. అయినప్పటికీ దానిని అందిస్తున్నాం. విద్యార్థులకు అందించే చికెన్ మెనూలో లేదు.

- రాజమ్మ, వసతిగృహ సంక్షేమాధికారి



చిలకలూరిపేట ఎస్టీ బాలుర గురుకుల పాఠశాల

మహిళాభివృద్ధితో దేశాభివృద్ధి

అరుణ్‌కుమార్ మహంతి



కుట్టు మిషన్‌లు అందుకున్న మహిళలతో డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి

చిలకలూరిపేట : మహిళాభివృద్ధితో కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్‌కంటి మహంతి అన్నారు. పట్టణంలోని పోలిరెడ్డిపాలెంలో ఉన్న సున్నస్ డైక్‌మెన్ సెంటర్ ఫర్ ఉమెన్‌లో కుట్టు నైపుణ్యశిక్షణ పూర్తిచేసుకున్న 32మంది పేద మహిళలకు మహంతి బుధవారం కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కుటుంబాలకు ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు చేతివృత్తులలో ప్రావిణ్యం పొందాలని సూచించారు. పేద కుటుంబాలకు చెందిన మహిళలు కుట్టు, పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, చాక్‌పీసుల తయారీ, మోడల్ దుస్తుల తయారీలో నైపుణ్యం సాధిస్తే కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చునన్నారు. మహిళలు తమ సొంతకాళ్ల మీద నిలబడేలా ఏఎంజీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ, కుట్టుమిషన్‌ల పంపిణీ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఎంజీ సీఏవో విజయకుమార్, సీపీవో బి.కృపారావు, ఎవాంజికల్ మేనేజర్ బి.జాన్‌రాజు, ఏఎంజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి 43మంది విద్యార్థుల ఎంపిక

గణపవరం(నాదెండ్ల) : మండలంలోని సీఆర్ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా 25 ఆంధ్రాబెటాలియన్ గుంటూరు నుంచి వచ్చిన సుబేదార్ కమల్‌సింగ్, హవల్దార్ ఎ.శ్రీనివాసులు, లాన్స్ నాయక్, సీహెచ్ వెంకట్రావు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 43 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెట్ ఎం బాబూరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఎంపికయిన విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, ఆత్మస్థైర్యం, మానసిక ప్రశాంతత ఎన్‌సీసీ ద్వారానే సాధ్యమవుతాయని వివరించారు.

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.46, వంకాయ - రూ.44, బెండకాయలు - రూ.28, పచ్చిమిర్చి - రూ.45, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.22, దొండకాయలు - రూ.36, గోరు చిక్కుళ్లు - రూ.30, దోసకాయలు - రూ.20, పొట్లకాయ - 1రూ.25, సొరకాయ - 1రూ.10, మునగకాయ - 1రూ.5, అరటి - 1రూ.8, బంగాళదుంప - రూ.18, క్యారెట్ - రూ.60, క్యాబేజి - రూ.18, క్యాలీఫ్లవర్ - రూ.32, బీట్‌రూట్ - రూ.40, చేమదుంప - రూ.36, ఉల్లిపాయలు - రూ.15

సినిమా గైడ్

కృష్ణమహల్	రారండోయ్ వేడుకచూద్దాం
విజయభాస్కర్	గౌతమ్‌నంద
కేఆర్ మినీ	బాహుబలి-2
భాస్కర్	నిన్నుకోరి
మంగాడీలక్స్	ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్
శ్రీనివాసా	పటేల్‌సార్
విజయలక్ష్మి	కదిలే బొమ్మలు
విశ్వనాథ్	దేవుడు చేసిన మనుషులు
రామకృష్ణ	వైశాఖం
కళామందిర్	దువ్వాడ జగన్నాధం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్(స్క్రీన్-1	పిడా
సిటి సెంటర్(స్క్రీన్-2	వాసుకి
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	గౌతమ్‌నంద

చౌక దుకాణాల్లో సరుకుల పంపిణీకి ఆటంకం

చిలకలూరిపేట అర్బన్ : నియోజకవర్గంలో ఈ-పాస్ యంత్రాలు మొరాయించడంతో చౌకదుకాణాల్లో బియ్యం, పంచదార పంపిణీకి ఆటంకం కలిగింది. దీనితో నియోజకవర్గంలో 165 చౌక దుకాణాల్లో సరుకులు పంపిణీకి బ్రేక్ పడింది. ప్రతి నెలా మొదటి రెండు రోజుల్లో సరుకుల పంపిణీ 10 శాతం పైగా పూర్తయ్యేది. అయితే రెండు రోజులుగా సాంకేతిక సమస్య తలెత్తడంతో నామమాత్రంగా సరుకుల పంపిణీ జరిగింది. ఉదయం అరగంట పాటు పనిచేసిన మెషీన్లు తర్వాత మొరాయిస్తున్నాయి. దీనితో రెండు రోజులుగా దుకాణాల వద్దకు వెళ్లిన రేషన్ లబ్ధిదారులు నిరాశతో వెనుతిరుగుతున్నారు. అయితే ఈ-పోస్ మిషన్లు మొరాయించడానికి న్యూవెర్షన్ 4.6 అప్‌డేట్ కాకపోవడంతో సమస్య తలెత్తిందని సీఎస్‌డీటీ పోలా నాగేశ్వరరావు తెలిపారు. అయితే ఈ నెల నుంచి చౌక దుకాణాల పరిధిలో నగదు రహిత సరుకులను రద్దు చేస్తూ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ డీలర్లు పంపిణీ చేసిన సరుకులలో 10 శాతం నగదు రహితంగా అందించడటం విశేషం.

తల్లిపాలపై అవగాహన ర్యాలీ



నాదెండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

చిలకలూరిపేట : స్థానిక ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో కాపులరులోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులకు పౌష్టికాహారం, బిడ్డలకు ముర్రుపాల వల్ల కలిగే ప్రయోజనాలను అవగాహన కలిగించారు. అనంతరం బాలింతలు, గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

సాతులూరు(నాదెండ్ల) : మండలంలోని సాతులూరులో తల్లిపాల వారోత్సవాల్లో భా గంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ బుధవారం అంగన్‌వాడీలు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచి పోపూరి విద్యారాణి మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని నిర్లక్ష్యం చేయకుండా చిన్నారులకు తల్లిపాలు ఇవ్వాలని కోరారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

చిలకలూరిపేట అర్బన్ : మున్సిపల్ టీచర్ల, పాఠశాలల సమస్యలు పరిష్కారం కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు పి.శ్రీనివాసరావు కోరారు. బుధవారం రాత్రి సీపీఐ కార్యాలయంలో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ ధర్నా చేపడుతున్నట్టు చెప్పారు. మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులందరూ పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాల్లో 365 రోజులు పచ్చిమేత

ఎంపీపీ యలగాల సాంబయ్య

చిలకలూరిపేట టౌన్ : పశుగ్రాస క్షేత్రాల్లో 365 రోజులపాటు పాడి గేదెలకు పచ్చిమేత దొరుకుతుందని తద్వారా పాడి రైతులకు మేలు జరుగుతుందని ఎంపీపీ యలగాల సాంబయ్య పేర్కొన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో చిలకలూరిపేట మండలంలోని 21 పంచాయతీ గ్రామాలకు చెందిన రైతులతో పశుగ్రాస క్షేత్రాల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభు త్వం కల్పించిన అవకాశాన్ని గ్రామాల్లోని రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు. పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాల దిగుబడిని పెంచి పాడి రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ప్రభుత్వం ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. వెలుగు, పశుసంవర్ధకశాఖ, ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ల ఆధ్వర్యంలో ఈ పథకం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పంచాయతీలో 5 ఎకరాలు గుర్తించి అందులో పశుగ్రాసం పెంచాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే మండలంలో పశుగ్రాస క్షేత్రాల సాగుకు 83 ఎకరాలు గుర్తించామన్నారు. ఎకరాకు పశుసంవర్ధకశాఖ నుంచి ఏడాదికి రూ.20 వేలు కౌలు, గడ్డి పెంచినందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.15వేలు అందిస్తామన్నారు. పెంచిన గడ్డి రైతులు 25 శాతం వాడుకొని మిగిలిన 75శాతం కేజీ రూపాయి చొప్పున గ్రామంలోని పాడి రైతులకు అమ్మాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. పసుమర్రు, కుక్కపల్లివారిపాలెం, కమ్మవారిపాలెం పశువైద్యాధికారులు సీహెచ్ మల్లయ్య, వెంకట్రావు, ఏడు కొండలు, వెలుగు ఏపీ, సీసీలు పాల్గొన్నారు.

దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఆసరా

● ఎస్సీ లబ్ధిదారులకు రాయితీపై గేదెల పంపిణీ ● మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట టౌన్ : దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తోందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నాదెండ్ల మండలంలోని 39 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.45 వేల రాయితీతో పాడిగేదెలను మంత్రి ప్రత్తిపాటి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 650 గేదెలను పంపిణీ చేశామన్నారు. ఒక్కో గేదెకు రూ.45 వేల చొప్పున సుమారు రూ.3కోట్లు ప్రభుత్వం రాయితీ మంజూరు చేసిందన్నారు. పాడిపరిశ్రమపై ఆధారపడి జీవించే ఎస్సీ కుటుంబాలకు నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం సమకూరేలా గేదెలను పంపిణీ చేశామన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి పేదవానికి ఉపాధితోపాటు ఆ కుటుంబం సంతోషంగా జీవించేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, తేళ్ల సుబ్బారావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా, నాదెండ్ల మండల టీడీపీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, సదా, యడ్లపాడు, చిలకలూరిపేట మండలాల టీడీపీ అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, జవ్వాజి మదన్, పశుసంవర్ధక శాఖ ఏడీ రాధాకృష్ణ, నాదెండ్ల తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో కాశియ్య, డీఆర్‌డీఏ ఏపీఎం ప్రియదర్శిని, ఫణిబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ మద్ది వెంకటఅప్పారావు, టీడీపీ పట్టణ మాజీ కార్యదర్శి బ్రహ్మస్వాములు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు గేదెలను పంపిణీ చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఆర్యవైశ్య విద్యానిధికి ఎన్‌ఆర్‌ఐ వితరణ

చిలకలూరిపేట అర్బన్ : అమెరికాలో నివాసం ఉంటున్న చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుడు నంబూరి వెంకట సంపత్ ఆర్యవైశ్య విద్యానిధికి 50 వేల రూపాయలు అందించారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన నగదును సంపత్ కమిటీ సభ్యులకు అందిం చారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన ఆర్యవైశ్య సామాజిక విద్యార్థులతో పాటు దాదాపు 20 శాతం మిగిలిన సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రతి ఏటా ఉపకార వేతనాలు అందచేస్తున్న కమిటీ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు, అధ్యక్షుడు రాఘవులు, నంబూరిప్రసాద్, దొరడ్ల సుబ్బారావు, చంద్రపట్ల వెంకటస్వామి, న్యాయవాది సతీష్, సభ్యులు జయకృష్ణ, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.


వితరణను విద్యానిధి కమిటీ సభ్యులకు అందిస్తున్న ఎన్‌ఆర్‌ఐ సంపత్

నేడు డయల్ యువర్ చైర్‌పర్సన్

చిలకలూరిపేట టౌన్ : గురువారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి తెలిపారు. పట్టణ ప్రజలు 08647- 252128 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు తెలియచేయాలని కోరారు.

రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా : అర్బన్ సీఐ

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు హెచ్చరించారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం పట్టణంలోని రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు శాంతియుత జీవనం కొనసాగించాలన్నారు. బెదిరింపులకు పాల్పడినా, లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించే పనులు చేసినా చర్యలు తప్పవన్నారు. సుమారు 20మంది రౌడీషీటర్లు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.

ఉన్నతమైన జీవనానికి విద్య దోహదం

యడ్లపాడు : ఉన్నతమైన జీవనానికి విద్య ఎంతో దోహదపడుతుందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక ఎర్రచెరువులోని ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు బుధవారం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకోసం వేలకోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. వసుధఫౌండేషన్‌లాంటి స్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్నాయన్నారు. ఎంఈవో మాట్లాడుతూ మండలంలో వసుధఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం క్రమంతప్పకుండా విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వసుధఫౌడేషన్ సభ్యులు వేగేశ్న అంజిరాజు, మండల అధ్యక్షుడు ఇస్కేపల్లి కృష్ణంరాజు, హెచ్‌ఎం వీఎన్ మల్లేశ్వరాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నోట్‌పుస్తకాలు అందజేస్తున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, ఎంఈవో డేవిడ్‌రత్నం

ఆర్వీఎస్‌సీవీఎస్ పాఠశాలలో పింగళి వెంకయ్య జయంతి

చిలకలూరిపేట : పట్టణంలోని ఆర్వీఎస్‌సీవీఎస్ పాఠశాలలో పింగళి వెంకయ్య జయంతిని బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1927లో విజయవాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలో గాంధీజీ సూచన మేరకు వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ జెండా ఎగురవేసే పద్ధతిని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏవీఎస్ శాస్త్రి, సీహెచ్‌వీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు జాతీయ జెండా ప్రాముఖ్యతను వివరిస్తున్న ఉపాధ్యాయులు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతిని బుధవారం స్థానిక మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జయకుమార, బొంతా భాగ్యారావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఆర్ కళాశాలలో వనం-మనం

గణపవరం(నాదెండ్ల) : మండలంలోని సీఆర్ కళాశాలలో బుధవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కళాశాల ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి మొక్కలు నాటడమే కాకుండా పెంచాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, ఎన్‌సీసీ బెటాలియన్ సుబేదార్ కమల్‌సింగ్, హవల్దార్ శ్రీనివాసులు, లాన్స్‌నాయక్ వెంకట్రావు, ఎన్‌సీసీ అధికారి బాబూరావు, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ తదితరులు

చిరువ్యాపారుల యూజర్ చార్జీలు ఎత్తివేయాలి

చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోని చిరువ్యాపారుల నుంచి వసూలు చేస్తున్న యూజర్ చార్జీలను ఎత్తివేయాలని సంఘం జిల్లా కార్యదర్శి తిరుమలరావు కోరారు. బుధవారం సంఘ నాయకులు పట్టణంలోని వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కనకారావును కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ రోడ్ల పక్కన వ్యాపారాలు నిర్వహించుకుంటున్న కొబ్బరిబోండాలు, తోపుడు బండ్లు తదితర చిరు వ్యాపారుల నుంచి పారిశుధ్య చర్యల్లో భాగంగా యూజర్ చార్జీలు వసూలు చేయడం తగదన్నారు. యూజర్ చార్జీల నుంచి మినహాయింపు కలిగిస్తూ ప్రభుత్వ జీవో కూడా ఉన్నదన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.55వేల విలువైన సామగ్రి పంపిణీ

సాతులూరు(నాదెండ్ల) : మండలంలోని సాతులూరు గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.55వేల విలువైన సామాగ్రిని బుధవారం అందజేశారు. పంచాయతీ తరపున ఒక్కొక్క కేంద్రానికి రూ.5వేల విలువైన సామాగ్రిని గ్రామంలోని 11 కేంద్రాలకు సర్పం చి వింధ్యారాణి, ఎంపీటీసీ నందిగం శివకోటేశ్వరరావులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


సామగ్రి అందిస్తున్న సర్పంచి వింధ్యారాణి

కారు అద్దం పగలగొట్టిన వారిపై ఫిర్యాదు

యడ్లపాడు : చిలకలూరిపేట వైపు నుంచి గుంటూరు వైపు వెళుతున్న కారు అద్దం పగలగొట్టిన ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. కారు డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో బోయపాలెం సెంటర్‌లో ప్రయాణికులు దిగేందుకు ఆపగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు రాళ్ళతో అద్దాన్ని పగులగొట్టారన్నారు. వారిలో ఒకరు తాను కానిస్టేబుల్‌నని, మరొకరు విలేకరినని బెదిరించారన్నారు. ద్విచక్రవాహనం నంబరును నమోదుచేసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు.

నేడు నిదానంపాటి అమ్మవారి జన్మదిన వేడుకలు

క్రోసూరు : నిదానంపాటి అమ్మవారి జన్మదిన వేడుకలు మండలంలోని ఆవులవారిపాలెం, పెరికపాడు గ్రామాల్లో గురువారం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాయంత్రం కోలాటం, కుంకుమ బండి ఊరేగింపు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

వరినాట్లు ప్రారంభం


వేల్పూరు వద్ద వరినాట్లు వేస్తున్న కూలీలు

ఎకరాకు రూ.30 వేల ఖర్చు

పెరిగిన కూలీల ఖర్చులు

రోజురోజుకి దిగజారుతున్న అన్నదాత పరిస్థితి

అచ్చంపేట : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రతి సంవత్సరం అప్పుల పాలవుతూనే ఉన్నాడు. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక, రైతులేనిదే రాజ్యం లేదా అంటూ రైతును అందలం ఎక్కిస్తుంటారు. కానీ ప్రజలకు ఆహారాన్ని అందించే రైతు పండించిన పంటకు ఆ రైతు ధర నిర్ణయించే అధికారం, ఆ హక్కు లేకపోవటం వల్ల రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతోంది.

మండలంలోని వేల్పూరు గ్రామంలో చెరువు కింద ప్రతి సంవత్సరం సుమారు 200 ఎకరాలు మాగాణి సాగుచేస్తుంటారు. అయితే ఎకరా దుక్కి దమ్ము చేస్తే 800 రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది. నారు పెంచే దగ్గర నుంచి నాటు వేసేందుకు బలం మందుల కట్టలు, పై మందులు, కలుపు కూలీ తదితర ఖర్చులన్నీ కలిసి 30 వేల రూపాయలకు పైగా ఖర్చవుతుంది. ప్రకృతి సహకరిస్తే ఎకరాకు 30 నుంచి 35 బస్తాల వరకు దిగుబడి ఉంటుంది. ఇంతచేసినా మిగిలేది తక్కువే. అదే కౌలు రైతులకు అయితే మిగిలేది గడ్డితప్ప ఏమీ ఉండదు. బస్తాకు 1700 రూపాయలకు తగ్గకుండా ధర ఉంటే నష్టాలబారిన పడకుండా రైతు సురక్షితంగా ఉంటాడు. లేకపోతే అప్పులబారిన పడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ అందిస్తూ రుణాలు రద్దు


మాగాణిలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్

చేస్తున్నా రైతులు నష్టాల బారిలోనే ఉంటున్నారు.

కానీ రైతుకు కావాల్సింది పండించిన పంటకు గిట్టుబాటు ధర. సరైన గిట్టుబాటు ధరలు లేకపోతే రైతుకు నష్టాలే మిగులుతాయి. మండలంలో 527 హెక్టార్లకు పైగా వరి సాగు చేస్తుంటారు. వేల్పూరు, ఓర్వకల్లు, చామర్రు, కొండూరు, తాళ్ళచెరువు, చిగురుపాడు గ్రామాల్లో చెరువు క్రింద సాగు చేస్తుంటారు. మిగిలినచోట్ల కాల్వ క్రింద బోర్ల ద్వారా సాగు చేస్తున్నారు.

ఖర్చులు పెరిగాయి



వరి మాగాణి సాగు చేయాలంటే ఖర్చులు అధికమయ్యాయి. ఎకరాకు రూ.30 వేలకు పైగా ఖర్చవుతుంది. మిగిలేది చాలా తక్కువ. సొంతభూమి కావటంవల్ల పశువులకు మేత కూడా ఉంటుందనే ఉద్దేశంతో సాగు చేస్తున్నాం. కూలీ రేట్లు పెరిగాయి. గిట్టుబాటు ధర రూ. 1700 పైగా ఉంటే వ్యవసాయంలో ఇబ్బందులు రావు.

- నల్లపాటి చిట్టిబాబు, వేల్పూరు, రైతు

గిట్టుబాటు ధరలు కల్పించండి



పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాబు ధర కల్పిస్తే రైతులకు మేలవుతుంది. గిట్టుబాటు ధర లేకపోతే నష్టాల బారినపడతారు. కూలి రేట్లు పెరిగాయి. వ్యవసాయ పనులు ముమ్మరమైన నేపథ్యంలో కూలీలకు డిమాండ్‌గా ఉంది.

- కుంభా నాగేశ్వరరావు, రైతు

పత్తి పొలంలో రోటావేటర్‌తో పనులు


తాడువాయి వద్ద ఆధునిక పరికరంతో వ్యవసాయ పనులు చేస్తున్న రైతు శ్రీనివాసరావు

అచ్చంపేట : మండలంలోని తాడువాయిలో ఆధునిక వ్యవసాయ పరికరం రోటావేటర్, గుంటకతో ఒకేసారి వ్యవసాయ పనులు చేస్తున్నారు. నూతన వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా ఈ పరికరం ద్వారా పనిలో వేగం, ఖర్చు తక్కువతో రైతు తన పొలాన్ని పాదు చేసుకోవచ్చు. దీనిని అనేక మంది రైతులు ఆసక్తిగా గమనించారు. ఆధునిక వ్యవసాయ పరికరం ద్వారా పత్తి చేలో గుంటక తోలుతూ కలుపు నివారించుకోవచ్చు.

చంద్రన్నబీమా చెక్కు అందజేత


చంద్రన్నబీమా పథకం చెక్కు అందజేస్తున్న వెలుగు అధికారులు

క్రోసూరు : మండలంలోని ఆవులవారిపాలెంలో అనారోగ్యంతో మృతిచెందిన అల్లరి కృష్ణ కుటుంబసభ్యులకు బుధవారం చంద్రన్న బీమా చెక్కును వెలుగు కార్యాలయ అధికారులు అందజేశారు. తక్షణ సాయంగా ఐదువేల రూపాయలను మృతుని భార్య కోటేశ్వరమ్మకు అందజేస్తున్నట్లు వెలుగు ఏపీఎం సలీం తెలిపారు. చంద్రన్నబీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయలు, సాధారణ మరణానికి 30 వేల రూపాయలు అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీమామిత్ర శాంతి, వెలుగు అధికారులు ఆదిలక్ష్మీ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆఖరిదశలో వేల్పూరు బ్రిడ్జి పనులు


వేల్పూరు బ్రిడ్జి పనులు చేస్తున్న కూలీలు

అచ్చంపేట : మండలంలోని వేల్పూరు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు చివరి దశలో సాగుతున్నాయి. గతేడాది పుష్కరాలకు ముందు డబల్‌రోడ్డు నిర్మాణం చేపట్టిన అధికారులు ఇక్కడ బ్రిడ్జి నిర్మించేందుకు ఎస్టిమేషన్లు వేశారు. ఈ నేపథ్యంలో నత్తనడకగా సాగిన బ్రిడ్జి పనులు చివరి దశలో ఉన్నాయి. పురాతనమైన బ్రిడ్జిని ఆనుకొని డబల్‌రోడ్డును ఆనుసంధానిస్తూ నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బుధవారం బ్రిడ్జి వద్ద సైడువాల్ పనులు సాగుతున్నాయి. తారు పోసేందుకు రోడ్డును పోశారు.

టీడీపీ ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శిగా రాజారత్నం

పెదకూరపాడు: టీడిపి మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పాటిబండ్లకు చెందిన పాటిబండ్ల రాజారత్నంను నియమించారు. ఈసందర్భంగా తనకు పదవి అప్పగించిన ఎమ్మెల్యే కొమ్మాలపాటికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతానని, పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

అందరికీ మరుగుదొడ్లు ఉండాలి

పెదకూరపాడు : మరుగుదొడ్లు లేని వారందరూ తప్పనిసరిగా దొడ్లు నిర్మించుకోవాలి ఎంపీడీవో కావూరి గీతారాణి అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో బుధవారం గ్రామసభ జరిగింది. సభలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గృహంలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలన్నారు. లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఒక్కొక్క నిర్మాణానికి రూ.12 వేలు ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి మేదరమెట్ల బాబురావు, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఎంపీటీసీ పగడాల సామ్రాజ్యం, హౌసింగ్ డీఈ శివలింగం, ఏఈ ఓబుల్ రెడ్డి, ఏపీవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం

తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623


క్రోసూరు మండలం

ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336

అచ్చంపేట మండలం

తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

టీడీపీ జిల్లా కార్యదర్శి రమేష్‌కి మాతృవియోగం


అనసూర్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న కుమారుడు రమేష్, భర్త రత్తయ్యలు, ఇన్‌సెట్లో అనసూర్య (పాతచిత్రం)

పెదకూరపాడు : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ మాతృమూర్తి, లింగంగుంట్ల వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు రత్తయ్య సతీమణి అనసూర్య (84) అనారోగ్యానికి గురై ప్రైవేట్ వైద్యశాల లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆమె మృతదేహానికి కుమారుడు రమేష్, భర్త రత్తయ్యలు పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మండల తెలుగురైతు అధ్యక్షుడు వట్టికూటి శివరామకృష్ణయ్య, సత్తెనపల్లి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెనుముచ్చు రామారావు, గ్రామ సర్పంచులు బెల్లంకొండ మీరయ్య, మేదరమెట్ల బాబురావు, గణేష్ మాధవరావు, షేక్ ఫాతిమూన్‌బి, తాళ్ళూరి మరియదాసు, ఎంపీటీసీలు షేక్ ముంతాజ్, కొండమీది వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు అయ్యేశ్వరరావు, పాటిబండ్ల అర్లయ్య, కొండవీటి శ్రీను, క్రాపా వీరసింహం, టీడీపీ మండల నేతలు ఏరువ బాలిరెడ్డి, కొల్లి చంద్రశేఖరరెడ్డి, మల్లెల నర్సయ్య, నెల్లూరి మల్లికార్జున్, మంచాల రమేష్, మండల తెలుగుయువత అధ్యక్షుడు మక్కెన సాగర్, ఒంటిపులి అంకమ్మరావు, సుబ్బారెడ్డి ఉన్నారు.

ప్రత్యామ్నాయ పంటలకు సబ్బిడీపై విత్తనాలు

క్రోసూరు : క్రోసూరు వ్యవసాయ సబ్-డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల రైతాంగం ప్రత్తి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, ఇతర పంటలు వేస్తే 75 శాతం సబ్బిడీపై విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందని క్రోసూరు ఏడీఏ కె.అమలకుమారి అన్నారు. బుధవారం క్రోసూరు మార్కెట్‌యార్డులో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఈ సంవత్సరం రైతులకు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఎరువులు అందజేస్తామన్నారు. రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని, పొలాల్లో సూక్ష్మధాతు లోపాలు ఉంటే పోషక విలువలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. క్రోసూరు మండలంలో భూముల్లో మెగ్నిషియం లోపా లు ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులంద రూ తప్పనిసరిగా ఈ-క్రాప్ ద్వారా తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. కౌలు రైతులు రుణ అర్హత పత్రాలు సాగు ధ్రువీకరణ పత్రాలు పొంది భూముల యజమానులతో సమానంగా ప్రయోజనాలు పొందాలన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారు లు సురేష్, ప్రవీణ, క్రోసూరు సొసైటీ అధ్యక్షుడు నీలం రామారావు, రుద్రవరం సర్పంచి బిక్కి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తలలో తల్లిపాల వారోత్సవాలు

అచ్చంపేట : మండలంలోని కస్తల గ్రామంలో 1, 2 అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరగనున్నాయి. లాభాపేక్ష ఆర్జించని, పరస్పర సహకారం, తల్లిపాల సంస్కృతి దానిపై గర్భిణులకు, బాలింతలకు, తల్లులకు తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ ఏ సాంబశివరావు, గ్రామసర్పంచి యంపరాల మధుసూదనరావు, ఎంపీటీసీ గుడేటి మార్తమ్మ, 2వ అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్త కె.నాగరత్నం, 1వ అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్త ఎస్‌కే రహిమున్నీసా, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచి బాబురావు, అధికారులు

పెదకూరపాడు : ప్రభుత్వం మంజూరు చేసిన అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని త్వరగా నిర్మించుకోవాలని పంచాయతీరాజ్ డీఈ సుధాకర్ అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో బుధవారం ఏడు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సర్పంచి మేదమెట్ల బాబురావు, డీఈ సుధాకర్‌లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి బాబురావు మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ భవనాలకు నిధులు మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కిశోర్, ఎంపీటీసీ పగడాల సామ్రాజ్యం, అంగన్‌వాడీ కార్యకర్తలు బోడపాటి నాగజ్యోతి, సారెకుక్క ఉమాదేవి, సుద తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష పత్రాలు కలిగిన రైతులకు జింక్ పంపిణీ



పొలం పిలుస్తోందిలో పాల్గొన్న వ్యవసాయశాఖ అధికారులు

పెదకూరపాడు : భూమిలో జింక్ లోపం ఉన్నట్లయితే భూసార పరీక్ష పత్రాలు కలిగిన రైతులకు ఉచితంగా జింక్ పంపిణీ చేస్తున్నట్లు ఏఈవో పి.శివపార్వతి అన్నారు. మండలంలోని కాశిపాడు, తమ్మవరంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు కాండానికి బ్రష్‌తో మందు పూసే పద్ధతితో ప్రయోజనం ఉంటుందన్నారు. మోనోక్రోటోఫాస్ 1:4 నిష్పత్తిలో 20, 40, 60 రోజులకు ఒకసారి కాండం పూత పద్ధతి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో పూజ్య, రైతులు పాల్గొన్నారు.

పెరటితోటల పెంపకంపై విద్యార్థులు ఆసక్తి చూపాలి

● కార్డ్స్ సంస్థ రీజియన్ కో ఆర్డినేటర్ సుబ్బారావు



కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్‌సీఎం విద్యార్థులకు కూరగాయల విత్తనాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

ముప్పాళ్ళ : పెరటితోటల పెంపకంపై విద్యార్థులు ఆసక్తి చూపాలని కార్డ్స్ సంస్థ రీజియన్ కో ఆర్డినేటర్ జి.సుబ్బారావు అన్నారు. ముప్పాళ్ళ ఆర్‌సీఎం పాఠశాలలో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు కూరగాయల విత్తనాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.మేరీ, ఉపాధ్యాయురాలు కె.శాంతమ్మ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరటితోటల పెంపకం వల్ల నాణ్యమైన, విషతుల్యం కాని కూరగాయలు పెంచుకోవచ్చన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పి.రంజన్‌బాబు 17 ఏళ్లుగా బాలబాటల ద్వారా కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా సమన్వయ కర్త జి.ఏలియ, ఆర్గనైజర్లు పి.ప్రేమ్‌కుమార్, జి.చిన్నా పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కారంపూడి: నల్లబజారుకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా బియ్యం టిక్కీలు ఉన్న వ్యాను తారసపడింది. వ్యాన్‌ను స్వాధీన పరుచుకున్నారు. దుర్గి నుంచి ఈ బియ్యం కారంపూడి మీదుగా వినుకొండకు వెళుతున్నట్లు విచారణలో తేలింది. అయితే, ఈ బియ్యం ఏ రేషన్‌షాపు నుంచి తీసుకువస్తున్నారో తేలవలసి ఉందని ఏఎస్ఐ షైంబర్ తెలిపారు.

ఉపాధిహామీ చట్టాన్ని రక్షించుకుందాం..

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీశ్వరరెడ్డి ● చలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



చలో పార్లమెంట్ పోస్టర్ల విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

క్రోసూరు : వ్యవసాయ కార్మికులు అందరూ పోరాడి సాధించిన ఉపాధిహామీ పథకానికి 65 వేల కోట్ల రూపాయలు సాధించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఆగస్టు 9న జరగనున్న చలో పార్లమెంట్ పోస్టర్లను బుధవారం క్రోసూరులోని సీపీఎం కార్యాలయంలో విడుదల చేశారు. లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి 250 రోజుల పని రోజుకు 300 వేతనం చెల్లించాలన్నారు. ఆహార భద్రత చట్టం ప్రకారం 35 కిలోల బియ్యం, 14 రకాల సరుకులు ప్రతి కుటుంబానికి ఇవ్వాలన్నారు. డబల్ బెడ్‌రూం ఇళ్ళు, రెండు ఎకరాల భూమి, ప్రతి పేద కుటుంబానికి ఇవ్వటంతో పాటు 60 ఏళ్ల నిండిన వ్యవసాయ కార్మికులకు 5 వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లతో ఆగస్టు 9న పార్లమెంట్ వద్ద ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, గంజిమాల మధుసూదనరావు, ఆవుల ఆంజనేయులు, తిమ్మిశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు.

దోభీఘాట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి


మున్సిపల్ అధికారులను ఆదేశించిన స్పీకర్

సత్తెనపల్లి : దోభీఘాట్‌లో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అధికారులను ఆదేశించారు. బుధవారం దోభీఘాట్‌లో ఆయన పర్యటించారు. పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. కచ్చా కాలువలు నిర్మించాలని, అర్హులకు ఇళ్ళపట్టాలు ఇవ్వాలని, ఇంటిపన్ను వేయాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. శివాలయం వద్ద నుంచి వాకింగ్ ట్రాక్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, కమిషనర్ శ్రీనివాసరావు, డీఎస్పీ మధుసూదనరావు, కౌన్సిలర్ బచ్చు మనోహర్ తదితరులు ఉన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు

ఓబుల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ



పెదకూరపాడు : గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద గ్రామసభలు జరుగుతున్నాయి. 3వ తేదీన బలుసుపాడు, కంభంపాడు, 4న తమ్మవరం, కాశిపాడు, అబ్బరాజుపాలెం, 5న జలాలపురం, పాటిబండ్ల, ముస్సాపురం, 7న పొడపాడు, 8న గారపాడు, హుస్సేన్‌నగరం, బుచ్చయ్యపాలెం, 9న కన్నెగండ్ల, లగడపాడు, రామాపురం, 10న పెదకూరపాడు గ్రామాల్లో సభలు జరుగుతాయి. పీఎంఏవై ద్వారా ప్రజాసాధికార సర్వేలో ఇళ్ళలేని వారికి 2లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి : హౌసింగ్ ఏఈ



లింగంగుంట్లలో ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని చెబుతున్న హౌసింగ్ డీఈ శివలింగం

పెదకూరపాడు : లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని హౌసింగ్ డీఈ శివలింగం అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మంజూరైన పీఎం ఏవై గృహనిర్మాణాలను ఆయన సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రజాసాధికార సర్వేలో ఇళ్ళులేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి అర్హులైన వారికి గృహాలు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి, సర్పంచి మేదమెట్ల బాబురావు, హౌసింగ్ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ పగడాల సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఆమంచి విజ్ఞాన కేంద్రంలో ట్యూషన్ సెంటర్ ప్రారంభం

క్రోసూరు : క్రోసూరులోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో బుధవారం విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యపై ఆసక్తి పెంచటానికి ఆమంచి విజ్ఞాన కేంద్రం కృషి చేస్తుందని ట్యూషన్ సెంటర్ కన్వీనర్ గంజిమాల రవిబాబు అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు షేక్ సుమకుమారి, పి.నరసింహారెడ్డి మాట్లాడుతూ ట్యూషన్ సెంటర్‌ను విద్యార్థులందరూ ఉపయోగించుకొని విద్యాభివృద్ధి సాధించాలన్నారు. ప్రజాసేవ, అభ్యుదయ భాగాల ప్రచారంపై శ్రద్ధ చూపుతున్న ఆమంచి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులను పలువురు పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో క్యాప్ కన్వీనర్ నర్రా పిచ్చయ్యచౌదరి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కర్నాటి కృష్ణారావు, వాసిరెడ్డి అమరయ్య, పిచ్చయ్య, జె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

చినమక్కెనలో గ్రామసభ

పెదకూరపాడు : మండలంలోని చినమక్కెనలో బుధవారం ఎన్‌ఆర్ఇజిఎస్ గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి కూలీలకు ఈసీజన్‌లో కూడా పనులు కల్పిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ ఓబుల్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి, ఏపీవో కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. నూతనంగా మంజూరైన మరుగుదొడ్లకు సంబంధించి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

తహసీల్దారు కార్యాలయ నిర్మాణపనులు ప్రారంభం

ముప్పాళ్ళ తహసీల్దారు కార్యాలయ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. పునాదులు తవ్వి పిల్లర్లు నిర్మించేందుకు కాంక్రీట్ పనులను కూలీలు చేస్తున్నారు.
- ముప్పాళ్ళ



వెస్ట్ శ్యాంప్ డ్రెయిన్‌కు మరమ్మతులు

* తప్పిన ముంపు సమస్య
* ఆయకట్టు రైతుల్లో సంతోషం



ఇసుక మేటలతో నిండి ఉన్న వెస్ట్ శ్యాంప్ డ్రెయిన్

బాపట్ల : వెస్ట్‌శ్యాంప్ డ్రెయిన్ మరమ్మతులతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జమ్ములపాలెం రోడ్డు దగ్గర నుంచి మరుప్రోలువారి పాలెం సామూహిక మంచినీటి పథకం చెరువు పక్కగా పేరలి డ్రెయిన్‌లో కలిసే వెస్ట్ శ్యాంప్ డ్రెయిన్ వల్ల ప్రతి ఏడాది ముంపు సమస్య తలెత్తుతూనే ఉంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ 7కిలోమీటర్ల పొడువున డ్రెయిన్‌లో ఉన్న ఇసుక మేటలను తొలిగించడమే కాకుండా అవసరమైన మేరకు లోతు తవ్వేందుకు 4లక్షల నిధులు కేటాయించారు. త్వరితగతిన మరమ్మతులు పూర్తిచేశారు. దీంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వరదనీరు వచ్చినప్పటికి డ్రెయిన్ గుండా వెళ్ళిపోతుందని రైతులు అంటున్నారు. గతంలో మరమ్మతులు సరిగ్గా లేక ముంపు సమస్య తలెత్తిందని, ప్రస్తుతం ఆ సమస్య ఉండదని వారు అంటున్నారు.



ఇసుక మేటలు తొలిగించిన తర్వాత డ్రెయిన్

స్వాతంత్ర్యదినోత్స పరేడ్‌కు ఏవీవీ హైస్కూల్ విద్యార్థి ఎన్నిక


బాపట్ల టౌన్ : తిరుపతిలో ఈ నెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర్యదినోత్సవ పరేడ్‌కు స్థానిక ఏవీవీ హైస్కూల్ విద్యార్థి షేక్ అబ్దుల్‌కలాం ఎన్నికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీఆర్‌వీ ప్రసాద్ తెలియజేశారు. బుధవారం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ వరకు ఆ విద్యార్థి శిక్షణ పొంది, 15న జరిగే పెరెడ్‌లో, ముఖ్యమంత్రి గౌరవ వందన కార్యక్రమంలో పాల్గొంటాడని తెలిపారు. ఈ పరెడ్‌లో పాల్గొన్న విద్యార్థికి ప్రభుత్వం సర్టిఫికెట్ ప్రదానం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ జె.ఎస్.హెర్బర్ట్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసు దాడి

బాపట్ల రూరల్ : పేకాట శిబిరంపై పట్టణ పోలీసులు బుధవారం దాడిచేశారు. అర్బన్ ఇన్‌స్పెక్టర్ ఆసోది వెంకటేశ్వరరెడ్డి కథనం ప్రకారం.. పట్టణ శివారులోని రైలుపేట దిబ్బలప్రాంతంలో పేకాట శిబిరంపై బుధవారం దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 3,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.

చిరస్మరణీయుడు పింగళి వెంకయ్య

బాపట్ల : జాతి అస్తిత్వానికి ప్రతీకైన మువ్వన్నెల జెండాకు రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య చిరస్మరణీయుడని ఏవీవీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. పింగళి 140వ జయంతి సందర్భంగా బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్రోద్యమానికి ఊపిరిగా నిలిచిన ఈ జెండా ద్వారా పింగళి వెంకయ్య అందరిలో స్ఫూర్తి నింపారన్నారు. జాతీయ జెండా రూపకల్పనకు తన శక్తియుక్తులను ధారపోశారని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పింగళి వెంకయ్య విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



దేశభక్తి పక్షోత్సవాలను ప్రారంభిస్తున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వరరెడ్డి

దేశభక్తి పక్షోత్సవాలు ప్రారంభం

బాపట్ల : జనవిజ్ఞాన వేదిక, పద్మశ్రీ ఘంటసాల చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు దేశభక్తి పక్షోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని ఏవీవీ హైస్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య స్ఫూర్తిని, ఆనాటి మహానాయకుల త్యాగనిరతిని నేటితరం విద్యార్థులకు అందించేందుకు విభిన్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఐదు రకాల పోటీలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బడుగు నాగేశ్వరరావు, ఎస్‌వీఆర్ ప్రసాద్, పురం వెంకటసాంబశివరావు, ఎ.జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వంటపాత్రల పంపిణీ

బాపట్ల టౌన్ : మండల పరిధిలోని ఈతేరు గ్రామ పంచాయతీలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలను పంపిణీ చేసినట్టు సర్పంచ్ కట్టా సువార్తమ అన్నారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడుతూ, ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5వేలు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆకుల కొండలరావు, మార్పు నాగేశ్వరరావు, ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్ దమ్ము రమేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రానికి వంటపాత్రలు పంపిణీ చేస్తున్న ఈతేరు సర్పంచ్ కట్టా సువార్తమ్మ తదితరులు

దళితులకు అన్నివిధాలా ప్రాధాన్యం కల్పిస్తున్నాం

నాయకుడు తానికొండ దయాబాబు

బాపట్ల టౌన్ : నియోజకవర్గంలో దళితులకు అన్ని విధాలుగా ప్రాధాన్యం కల్పిస్తున్నామని దళిత నాయకుడు తానికొండ దయాబాబు అన్నారు. బుధవారం స్థానిక క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని దళిత నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ భవన్‌కు ఎకరం 42సెంట్లలు కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దళితవర్గాలకు మేలు చేయటంలో ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ముందుంటారన్నారు. దశాబ్దకాలంపాటు ఏ రాజకీయనాయకుడు చేయని క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని ఎమ్మెల్సీ చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ క్రిస్టియన్‌భవన నిర్మాణంలో దళిత సోదరులందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవసహాయం, యోహాను, దగ్గుమల్లి ధర్మారావు, సుభాషణ్‌రావు, అడే వంశీ, శ్యామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 45, బీర: 20, బెండ: 30, టమోట: 40, దొండ: 24, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 40, బీట్‌రూట్: 35, చేమ: 25, బంగాళదుంప: 16, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 35, గోరుచిక్కుడు: 25.

సినిమా గైడ్

అన్నపూర్ణ	- ఫిదా
శ్రీనివాస	- గౌతమ్‌నంద్
అలంకార్	- దండుపాళ్యం-2
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	- డిజె దువ్వాడ జగన్నాథమ్
విజయలక్ష్మి(ఖాజీపాలెం)	- గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	- ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240



ఉప్పరపాలెం రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి తదితరులు

రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోన రూ. 2.5లక్షల సాయం

బాపట్ల : పట్టణంలోని ఉప్పరపాలెంలో నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే కోన రఘుపతి 2లక్షల 50వేల రూపాయలు సాయంగా ప్రకటించారు. బుధవారం రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనతో రామాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ షేక్ జయాద్‌పీర్, వైసీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, విద్యార్థివిభాగం పట్టణాధ్యక్షుడు ఆట్ల ప్రసాదరెడ్డి, దేవాలయ కమిటీ నాయకులు కేశన నాగేశ్వరరావు, యెనుముల నాగేశ్వరరావు, సూరగాని బుజ్జి, యేమినేని తిరుపతిరావు, ఉప్పాల పున్నయ్య, రవేంద్రబాబు, మన్నెం వాసు, కౌన్సిలర్ యార్లగడ్డ పార్వతి, పరిశారమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 3లక్షలు అందజేస్తాం

- టీడీపీ పట్టణ అధ్యక్షుడు దయాబాబు

బాపట్ల : రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ 3లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి అందజేయనున్నట్లు టీడీపీ పట్టణాధ్యక్షుడు తానికొండదయాబాబు తెలిపారు. పట్టణంలోని ఉప్పరపాలెంలో రామాలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, పార్టీ జిల్లా కార్యదర్శి తోట నారాయణ రావు, కౌన్సిలర్ పరిశా రమేష్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దయాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూత నందించడంలో ఎమ్మెల్సీ సతీష్ ముందంజలో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పర్యావరణ సమతౌల్యానికి మొక్కలు దోహదం



మొక్కలను నాటుతున్న బీజేపీ నాయకురాలు సమీరా యాస్మిన్

బాపట్ల టౌన్ : మొక్కల పెంపకంతో పర్యావరణ సమతౌల్యం సాధించవచ్చునని బీజేపీ నాయకురాలు సమీరా యాస్మిన్ అన్నారు. బుధవారం స్థానిక చంద్రకళా పార్క్‌లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ భారీ ఎత్తున మొక్కలు పెంచడం ద్వారా అధిక ఉష్ణోగ్రతలను తగ్గించవచ్చునని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందించవచ్చునని, పట్టణాన్ని హరిత పట్టణంగా తీర్చిదిద్దవచ్చునని తెలిపారు. స్వచ్ఛమైన గాలి ప్రజలకు మంచి ఆరోగ్యానిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఆనందంగా ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కె.రవి, బాబురావు, లక్ష్మి, సింధూ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవ సభలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శేషమ్మ

పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం

కర్లపాలెం : పసిబిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని, అమృతంతో సమానమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శేషమ్మ అన్నారు. కర్లపాలెం పంచాయతీలోని తారకరామనగర్ ఎస్టీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల విశిష్ఠత గురించి బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రెట్టా పద్మావతి, రమాదేవి, అనురాధ, దైవకృప, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



మండంలోని సమ్మెటవారిపాలెం, పేరలిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పేరలి భూములలో వేస్తున్న వరినాట్లను ఏవో జె.వాసంతి పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. వెంట ఏఈవోలు యశోద, శేషమ్మ, సృజనకుమారి, ఎంపీఈవోలు ధ్రువకుమార్, షబీనా,హైమావతి, గోపి తదితరులు పాల్గొన్నారు. **(కర్లపాలెం)**

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఆటో

- ఇద్దరికి తీవ్రగాయాలు

హైదర్‌పేట (బాపట్లరూరల్) : ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొనగా ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. రూరల్ ఎస్‌ఐ చల్లా సురేష్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని నందిరాజుతోట గ్రామానికి చెందిన కందుల శ్రీనివాసరావు, పరిశా శ్రీనివాసరావు ద్విచక్రవాహనంపై కర్లపాలెం నుంచి నందిరాజుతోట వెళుతున్నారు. హైదర్‌పేట సెంటర్‌లో బాపట్ల నుంచి కర్లపాలెం వైపు వెళ్లే ఆటో వారిని ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. కందుల శ్రీనివాసరావుకు కుడి మోకాలి నుంచి పాదం మధ్య ఎముకలు నుజ్జు నుజ్జు అవడమేగాక, తల వెనుక భాగానికి గాయాలయ్యాయి. అదేవిధంగా పరిశా శ్రీనివాసరావుకు కుడి మోకాలు, పాదం నుజ్జయ్యాయి. దీంతో వారిని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించాలని అక్కడి వైద్యులు సూచించడంతో వారిని గుంటూరు తరలించారు. ఇదిలా ఉండగా ప్రమాదానికి కారణమైన ఆటో ఆపకుండా వెళ్ళిపోతుండడంతో స్థానికులు వెంబడించినా ఫలితం లేకపోయింది. ప్రమాదానికి కారణమైన ఆటో గురించి వెతుకుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కలే ప్రాణాధారం

- బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్, అధ్యాపకులు

బాపట్ల : మొక్కలే ప్రాణాధారమని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ఎన్‌సీసీ క్యాడేట్లతో కలిసి బుధవారం ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా గానుగ, వేప, ఉసిరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మానవ మనుగడకు మొక్కలు ముఖ్యమని తెలిపారు. వాతావరణ కాలుష్యాన్ని, ఉష్ణోగ్రతలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్క చొప్పున నాటి, సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ క్యూఆర్ హైద్రి, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ టి.శ్రీనివాసరావు, క్యాడెట్లు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

- మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆదిశేషారెడ్డి



ఎన్‌సీసీ క్యాడేట్లతో కలిసి మున్సిపల్ హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న ఆదిశేషారెడ్డి

బాపట్ల : మొక్కల పెంపకం మనందరి బాధ్యత అని మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి.ఆదిశేషారెడ్డి పేర్కొన్నారు. హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం ఎన్‌సీసీక్యాడేట్లతో కలిసి ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ కత్తి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసులు చాలక విద్యార్థుల ఇక్కట్లు

మరిన్ని సర్వీసులు నడపాలని తల్లిదండ్రుల వినతి

సూర్యలంక (బాపట్ల) : సూర్యలంక సముద్రతీరంలోని కేంద్రీయ విద్యాలయానికి బాపట్ల పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో వెళుతుంటారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు ఆర్టీసీ బస్సులు, ఆటోలు తదితర వాహనాల్లో ప్రయాణిస్తారు. అయితే సర్వీసులు చాలక వారు ఇబ్బందిపడుతున్నారు. ప్రతిరోజు ఉదయం సమయంలో గడియారస్తంభం సెంటర్ దగ్గర నుంచి ఆంజనేయస్వామి దేవాలయం వరకు విద్యార్థులు రోడ్డుపక్కనే గుంపులుగా కనిపిస్తుంటారు. బస్సు వచ్చిన వెంటనే ఒకరినొకరు తోసుకుంటూ బస్సు ఎక్కుతుంటారు. బస్సు అందనివారు ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణిస్తుంటారు. దీనివలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు, కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. సమస్యపై స్పందించిన ఆర్టీసీ డిపో మేనేజర్ నాలుగు సర్వీసులను ఐదుకి పెంచారు. అయినా విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. సమస్యను దృష్టిలో పెట్టుకొని మరిన్ని సర్వీసులు పెంచాలని తల్లిదండ్రులతోపాటు కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు కోరుతున్నారు.



ఆటో వెనుకవైపు కూడా ఎక్కిన విద్యార్థులు

నిలిచిన కరకట్ట అభివృద్ధి పనులు



కంకర పైకి లేచి ప్రమాదభరితంగా మారిన కరకట్ట

రేపల్లె: కృష్ణా కరకట్ట అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. భట్టిప్రోలు మండలం వెల్లటూరు నుంచి పెనుమూడి, పెనుమూడి నుంచి గంగడిపాలెం వరకు కరకట్ట అభివృద్ధి పనులకు 2012లో అప్పటి ప్రభుత్వం 120 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. అప్పటి నుంచి నేటికీ పనులు సాగుతూనే ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరకట్టను అభివృద్ధి చేసేందుకు గ్రావెల్ తోలి దానిపై మెటల్ వేసి వదిలేశారు. వర్షాకాలం కావడంతో కంకర పైకి తేలి కరకట్ట రోడ్డు అధ్వానంగా తయారైంది. కరకట్ట వెంబడి ఉన్న పొలాలకు వెళ్లేందుకు కంకర రాళ్ల గుచ్చుకుపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ద్విచక్ర వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆగిన కరకట్ట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

పవన్‌ను వేరుచేసి మాట్లాడటం గర్హనీయం

● ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్

బాపట్ల : కాపుజాతి కోసం ఉద్యమిస్తున్న నెపంతో టీడీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ముద్రగడ పద్మనాభం తీరు నానాటికి దిగజారుతోందని ఎమ్మెల్సీ అన్నం సతీష్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు రాసిన లేఖలో ఆయనను వేరు చేస్తూ కాపుజాతిని మాజాతి అంటూ సంబోధించడం ముద్రగడ కుసంస్కారానికి నిదర్శనమన్నారు. కాపుజాతి అభివృద్ధిని కాంక్షించారు కాబట్టే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి కాపు రిజర్వేషన్ గురించి చర్చించి, జరుగుతున్న తీరును స్వయంగా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ముద్రగడ జాతిపట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టి అనుక్షణం కయ్యానికి కాలు దువ్వుతున్నారని మండిపడ్డారు. కాపు జాతి పట్ల, నిజాయతీ నిబద్ధత ఉంటే ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని కాపుజాతికి నష్టం కలుగకుండా ప్రవర్తించాలని ముద్రగడకు ఎమ్మెల్సీ అన్నం హితవు పలికారు.

రూ12..5 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అనగాని

రేపల్లె : అనారోగ్యంతో బాధపడుతున్న 15 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.12.50 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బుధవారం ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రేపల్లెకు చెందిన షేక్ జావెద్ బాషా, ఒలేటి చిట్టెమ్మ, కొలుసు రామకృష్ణ, కొత్తపాలెంకు చెందిన దాసరి రవికుమార్, ఆరుంబాకకు చెందిన షేక్ మొగదార్‌వలీ, తుమ్మా శ్రీకాంత్, పోటుమెరకకు చెందిన రేపల్లె వెంకటసుబ్బమ్మ తదితరులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, షేక్ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పట్టిసీమ నీటితో సాగులోకి బీడు భూములు

● సాగు నీరందక రెండేళ్ల నుంచి నాట్లు వేయలేని దుస్థితి ● సాగునీరందించడంతో ఆనందంలో ఐదు గ్రామాల రైతులు





కోడిపర్రులో పట్టిసీమ నీటి సాయంతో పోసిన నారుమడి, నిండుగా ప్రవహిస్తున్న నెంబర్ వన్ కాల్వ

వేమూరు : సాగు నీరందక రెండేళ్ల నుంచి బీడుగా వదిలేసిన భూములు పట్టిసీమ నీటితో ఈ ఏడాది సాగులోకి వచ్చాయి. మండలంలోని చావలి, కోడిపర్రు, పెనుమర్రు, భట్టిప్రోలు, అబ్బనగూడవల్లి గ్రామాల పరిధిలోని దాదాపు 1,200 ఎకరాలకు సాగు నీరు అందక వాటిని సంబంధిత రైతులు బీడు భూములుగా వదిలేశారు. కొల్లిపర మెయిన్ ఛానల్ నుంచి నెంబర్-1 కాల్వకు సాగు నీరందుతుంది. కాల్వ లెవలింగ్ సరిలేక, వారాబందీగా నీటిని వదులుతుండటంతో సంబంధిత భూములకు గతంలో నీరు అందేది కాదు. నీరు అందుతుందని ఆశతో ఇతర ప్రాంతాల్లో నారు పోసిన రైతులకు చుక్కెదురయ్యేది. విసుగెత్తిన రైతులు ఇక నాట్లు పడవన్న నిరాశతో 2015-16లో ఆ భూములను బీడు పెట్టేశారు. వాటిలో తుంగ, పిచ్చి మొక్కలు పెరిగాయి. ఈ ఏడాది కూడా ఆశలు వదులుకున్న తరుణంలో ముఖ్యమంత్రి చొరవతో ముందస్తుగానే పట్టిసీమ నీటిని పుష్కలంగా వదలడంతో నెంబర్-1 కాల్వకు నిండుగా నీరు ప్రవహిస్తోంది. ఈ ఛానల్ నుంచి శివంగుల కాల్వ, చినమొండి కాల్వలకు కూడా సాగునీరందింది. దీంతో బీడు భూముల రైతులు 10 రోజుల క్రితమే నారుమళ్లు పోశారు. బీడు భూములను దున్ని పదును చేస్తున్నారు. నాట్లు వేసుకునేందుకు కూడా పట్టిసీమ నీటిని అందిస్తే ముఖ్యమంత్రికి తామెంతో రుణపడి ఉంటామని పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఏటా సెప్టెంబర్ చివరి వరకు నీరందక నాట్లు ఆలస్యంగా వేసేవారు. అలాంటిది ఈ ఏడాది ఆగస్టు నెలలోనే నాట్లు వేసుకునేందుకు పట్టిసీమ నీరు ఇవ్వడంతో రెండో పైరు కూడా వేసుకునే అవకాశం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేం..



సాగు నీరు అందక రెండేళ్ల నుంచి 10 ఎకరాలు బీడుగా ఉంచి ఎంతో నష్టపోయా. పట్టిసీమ నీటితో బీడుగా వదిలిన భూముల్లో సకాలంలో నాట్లు పడనున్నాయి. దీనికి కారణమైన ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేం.

- గాజుల వెంకటేశ్వరసాయి, రైతు, చావలి

నాట్లుకు కూడా నీరందించాలి..



నారుమళ్లకు నీరు అందించినట్టే నాట్లు సమ యంలో కూడా పట్టిసీమ నీటిని అందిస్తే బాగుంటుంది. ఈ ఏడాది పట్టిసీమ నీటితో నా ట్లు వేసుకునే అవకాశం కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

- కొల్లిపర శివరామకృష్ణ, రైతు, పెనుమర్రు

రజకుల సంక్షేమానికి కృషి చేయాలి

● రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

తాడేపల్లి టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలని, రజకుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు కోరారు. పట్టణంలోని చాకలి ఐలమ్మ రజక సంక్షేమ సొసైటీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన గౌడప్రభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు ఐక్యత లేకపోవడం వల్లే నేటి వరకూ వారిని పాలకవర్గాలు ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకుంటున్నాయని అన్నారు. రజక వృత్తిదారులందరూ ఐక్యత సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాజ లక్ష్మీప్రసాద్, పర్వతమార్, బొజ్జ సుబ్బారావు, ఈమని రామారావు, వల్లభాపురం శ్రీనివాసరావు, రావూరి సాంబయ్య, నూతక్కి ఏడుకొండలు పాల్గొన్నారు.

నూజెండ్లలో ట్రైనీ కలెక్టర్ పర్యటన

నూజెండ్ల : ట్రైనీ కలెక్టర్ స్వానిల్ పుదేకర్ బుధవారం నూజెండ్ల మండలంలో పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నూజెండ్లలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పుచ్చనూతల పంచాయతీలోని రవ్వవరం వీఆర్వో కార్యాలయంలో గ్రామ రికార్డులను పరిశీలించారు. మీసేవ దరఖాస్తులను సరైన సమయంలో పూర్తి చేయకపోవడంపై రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. పంచాయతీలో ఉండాల్సిన రికార్డులు లేకుండా ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తారని ప్రశ్నించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను, ఆహార పదార్థాల పంపిణీ వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో టి.రవికుమార్, వీఆర్వో నాగరాజు, ఏపీవో కె.రామారావు, టీడీపీ నాయకులు ఆంజనేయులు, గుర్నాథరావు తదితరులు ఉన్నారు.

గుంటూరు నుంచి నిజాంపట్నంకు ఆర్టీసీ సర్వీసులు

● ఆర్టీసీ డీఎం వెంకటేశ్వరరావు



డీఎం వెంకటేశ్వరరావు

పొన్నూరు: గుంటూరు నుంచి ప్రముఖ హార్బర్ నిజాంపట్నం వరకు ఉన్న గ్రామాలను కలుపుతూ పొన్నూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడుపుతున్నట్లు స్థానిక డిపో మేనేజర్ కంచర్ల వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. గుంటూరు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌గా జ్ఞానం గారి శ్రీహరి ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో పరిధిలో రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాలకు ఆర్టీసీ ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా మండల కేంద్రమైన జడవల్లి, పిట్టలవానిపాలెం మండలంలోని కోమలి, భవనంవారిపాలెం (రెడ్డిపాలెం) గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు నడుపుతున్నామని తెలిపారు. గురువారం నుంచి జిల్లా కేంద్రమైన గుంటూరు నుంచి నిజాంపట్నం, నిజాంపట్నం నుంచి గుంటూరుకు పైగ్రామాలను కలుపుతూ ఉదయం ఒక సర్వీసు, సాయంత్రం 4 గంటలకు నిజాంపట్నం నుంచి గుంటూరుకు నైట్‌ఔట్ సర్వీస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు డీఎం వెంకటేశ్వరరావు వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భద్రత లేని ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు.

పవన్ ఆలోచనా విధానం అభినందనీయం

● డీసీఎంఎస్ చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: కాపు రిజర్వేషన్లపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సినీనటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమర్థించడం అభినందనీయమని డీసీఎంఎస్ చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోకు అనుగుణంగా కాపులకు రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. మంజునాథన్ కమిషన్ నివేదిక అందిన వెంటనే రిజర్వేషన్ల సాధనకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. స్వార్థ పూరిత రాజకీయాలకు కాపులు దూరంగా ఉండాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

'అంగన్‌వాడీ సెంటర్ల కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

నరసరావుపేట టౌన్: పట్టణంలో అంగన్‌వాడీల కుందింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మునిసిపల్ మేనేజర్ కేవీఎస్ఎన్ శర్మకు వినతిపత్రం అందజేశారు. పట్టణాలలో ఉన్న 3,126 అంగన్‌వాడీ కేంద్రాలను 1026 కేంద్రాలుగా కుదించాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కేపీజీఎం దేవి, ప్రాజెక్టు కార్యదర్శి డీ నిర్మల, సీఐటీయూ నాయకులు ఎన్ దేవయ్య, శిలార్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ప్రగతి పనులు

- చిలకలూరిపేట రోడ్డులో డివైడర్ నిర్మాణం నిలిపివేత
- రోడ్లపై కార్ల పార్కింగ్ కోసమేనా..?
- అధికార పార్టీ నేతలకు అధికారుల వత్తాసు

నరసరావుపేట: పట్టణంలో జరుగుతున్న ప్రగతి పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించిన సమయంలో వాటిని అధికారులు వివిధ కారణాలతో నిలిపివేయిస్తున్నారు. మునిసిపల్ యంత్రాంగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రగతి పనుల నిధులు దుర్వినియోగ మవుతున్నాయి. చిలకలూరిపేట రోడ్డులో ఓవర్ బ్రిడ్జి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు పట్టణ సుందరీకరణలో భాగంగా రూ.5 లక్షల వ్యయంతో మునిసిపాలిటీ డివైడర్ల నిర్మాణం చేపట్టింది. ఈ పనులను కాంట్రాక్టర్ ప్రారంభించాడు. అధికార పార్టీకి చెందిన నేతలు డివైడర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సదరు నేతలకు మునిసిపల్ అధికారులు వత్తాసు పలుకుతూ పనులు నిలిపివేయించారు. కేవలం రోడ్డు మధ్యలో కార్లు, ఆటోలు, మినీ లారీలు పార్కింగ్ చేసుకొనేందుకే ఈ డివైడర్ నిర్మాణం నిలిపి వేయటం గమనార్హం. ఈ ప్రాంతంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యకు కూడా డివైడర్ నిర్మాణంతో పరిష్కారం లభించేది. ప్రజా సమస్యను కూడా పరిష్కరించ కుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది.

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో మురుగు కాలువల నిర్మాణాలను పురపాలక సంఘం చేపట్టింది. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా వీటి నిర్మాణం జరగాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయి. గతంలో ఉన్న మురుగు నీటి పారుదలను మార్పు చేస్తూ కాలువలను నిర్మిస్తుండటం గమనార్హం. ఇదే పరిస్థితి ప్రకాష్ నగర్‌లోని పులి వాగు ప్రధాన కాలువ నిర్మాణ విషయంలో కూడా పురపాలకులు కనీస నిబంధనలు పాటించటం లేదు. ఈ రెండు చోట్ల కాలువలు నిర్మించే విషయంలో అధికార పార్టీ నేతల సూచనల మేరకు నిర్మాణ పనుల తీరునే మార్చివేయటం ఇక్కడ అధికారులకే చెల్లుబాటవుతున్నది. మురుగు కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. ఆక్రమణలు తొలగించి కాలువలు నిర్మించాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం పనులు చేపడుతున్నది. పులి వాగు కాలువ నిర్మాణం అస్తవ్యస్తంగా చేపట్టాల్సి వస్తుండటంతో ఈ పనులు నిలిపివేశారు. ప్లాన్ ప్రకారం ఈ కాలువ పనులు జరిగే పరిస్థితి లేదు.



మునిసిపల్ బంగ్లా నిర్మాణం కోసం కేటాయించిన స్థలం

మునిసిపల్ బంగ్లా నిర్మాణ పనుల్లోనూ తేడాలే...

మునిసిపల్ బంగ్లా నిర్మాణ పనులను రూ.కోటి వ్యయంతో పురపాలక సంఘం రైల్వే స్టేషన్ సమీపంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ ఉన్న స్థలంలో చేపట్టనున్నారు. ఇక్కడే అమృత్ పథకంలో భాగంగా మరో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించాల్సి ఉంది. తాగునీటి పథకం కోసం భవిష్యత్‌లో కూడా ఇక్కడ స్థలం అవసరం ఉంది. దీనిని పరిగణలోకి తీసుకోకుండా మునిసిపల్ బంగ్లాను నిర్మించే ప్రయత్నం మునిసిపాలిటీ చేస్తున్నది. బంగ్లా కోసం కేటాయించిన స్థలం అడుగున తాగునీటి ప్రధాన పైపులైన్లు ఉన్నాయి. వీటిని గుర్తించకుండానే భవన నిర్మాణానికి ప్లాన్ సిద్ధంచేసి అనుమతులు కూడా తీసుకున్నారు. భవనం కిందకు పైపులైన్‌లు వెళ్లే పరిస్థితి నెలకొనటంతో భవన నిర్మాణ ప్లాన్‌ను కూడా మార్చివేస్తున్నారు. టెండర్‌లో పేర్కొన్న ప్లాన్‌కు, నిర్మించబోయే భవనానికి పొంతన లేదు. ఇలా చట్టాన్ని కూడా మునిసిపల్ అధికారులు అతిక్రమిస్తున్నారు. భవన నిర్మాణ ప్లాన్‌లో మార్పులు చేసిన సందర్భంలో తిరిగి ఉన్నతాధికారుల నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. ఈ ప్రక్రియను కూడా ఇక్కడి అధికారులు అమలుచేసే పరిస్థితి లేదు. భవిష్యత్‌లో ఈ స్థలం తాగునీటి పథకం విస్తరణ కోసం ఉపయోగపడే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని మునిసిపల్ బంగ్లాను మరో ప్రాంతంలో నిర్మిస్తే ఈ స్థలం తాగునీటి పథకానికి ఉపయోగపడే అవకాశం ఉంటుందని ప్రజల అభిప్రాయంగా ఉంది. దీనిని కూడా అధికారులు పరిగణలోకి తీసుకుంటారో లేదో చూడాలి. టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అగ్రిమెంట్లు చేసిన తరువాత కూడా పనుల్లో మార్పులు చేస్తుండటం విమర్శలకు దారి తీస్తోంది.



చిలకలూరిపేట రోడ్డులో నిలిచిపోయిన డివైడర్ పనులు, మధ్యలో నిలిపిన వాహనాలు

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో వాగ్దేవి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట టౌన్: జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారని ప్రిన్సిపల్ సూదా సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్ - 18 బాలుర విభాగంలో నీలం వెంకటరాజా పోల్ వాల్ట్ విభాగంలో ప్రథమ స్థానం, తన్నీరు వెంకటేష్ వంద మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించారన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, కపలవాయి రాజేంద్ర ప్రసాదు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణ కిషోర్, పాశం కృష్ణారావు, వ్యాయామ అధ్యాపకుడు ఎం సైదారావు అభినందించారు.



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సూదా సురేష్ బాబు, రాయల శ్రీనివాసరావు తదితరులు

తల్లి పాలపై అవగాహన

రొంపిచర్ల, ఫిరంగిపురం: బుధవారం మండలంలోని మునమాక సెక్టార్ పరిధిలోని మునమాక, వడ్లమూడివారిపాలెం, విప్పర్ల సెక్టర్ పరిధిలోని మాచవరం గ్రామాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సూపర్ వైజర్లు మునమాక, విప్పర్ల సెక్టార్ల సూపర్‌వైజర్లు ఆనంద కుమారి, జోజమ్మ మాట్లాడుతూ ప్రతి తల్లి కాన్పు అయిన అరగంట లోపు తల్లిపాలను బిడ్డకు ఇవ్వాలని, అవి వ్యాధి నిరోధక శక్తిగా పని చేస్తాయన్నారు. ఆపరేషన్ ద్వారా కాన్పు అయిన తల్లి నాలుగు గంటల లోపు బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు.

కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు షేక్ షాన్‌వాజ్ బేగం, రేవతి, సంధ్య, విజయలక్ష్మి, లక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలను నిర్వహించారు. మునమాక ఉర్దూ పాఠశాల హెచ్ఎం షేక్ జబీనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఫిరంగిపురంలోని జెండా చెట్టు వద్ద మున్ని అంగన్ వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో సీడీపీవో ఎస్ నోరాణి, సూపర్ వైజర్ ఎంవీ రత్నం, అంగన్ వాడీ కార్యకర్తలు మున్ని, లక్ష్మి, సామ్రాజ్యం, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



మాచవరంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న సూపర్ వైజర్ జోజమ్మ

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దండు పాళ్యం - 2
విజేత	మాయమాల్
చిత్రాలయ	మన్యం పులి
శారదాంబ	నిన్నుకోరి
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	గౌతమ్‌నంద

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:45, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:60, క్యారెట్:80, బంగాళదుంప:30, దోస:20, దొండ: 30, క్యాబేజి:30, కాకర:50, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ:15, ములక్కాయ:ఒక్కటి రూ.10

కీళ్ల వ్యాధిగ్రస్థురాలికి మునిసిపల్ చైర్మన్ సాయం

నరసరావుపేట టౌన్: స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ సైదాబీ కీళ్ల నొప్పుల వ్యాధితో బాధపడుతూ ఐదు సంవత్సరాల నుంచి మంచానికే పరిమితమైంది. విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆమెకు తక్షణ సాయంగా రూ.5 వేలు నగదును ఆర్థికసాయంగా అందజేశారు. ఈ విషయాన్ని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు దృష్టికి తీసుకువెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందేవిధంగా కృషి చేస్తానని చెప్పారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా

ఎవరైనా దాతలు ముందుకువచ్చి సాయం చేయాలని, ఆసక్తి గల వారు 9502357871 నెంబర్‌ను సంప్రదించాలని బంధువులు తెలిపారు.

చుక్కల భూముల సమస్య పరిష్కారానికి కృషి: తహసీల్దార్

నకరికల్లు: చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి తెలిపారు. బుధవారం మండలంలోని చీమలమర్రి గ్రామంలో చుక్కల భూముల దరఖాస్తుల స్వీకరణకు గ్రామసభ నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ షేక్ జానీబాషా, వీఆర్వో మాదిరాజు చంద్రశేఖరరావులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే నివారించవచ్చు

శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నకరికల్లు: ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నివారించవచ్చని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. బుధవారం నకరికల్లు పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ కోడెల సత్యనారాయణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కోడెల మాట్లాడుతూ డాక్టర్ కోడెల సత్యనారాయణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఏడాదిలో 70 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. వ్యాధిపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. తొలుత డాక్టర్ కోడెల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ కోడెల ఘనంగా నివాళులర్పించారు. ఈ వైద్య శిబిరంలో 526 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 మందికి ప్రాథమిక దశలో ఉన్నట్లు గుర్తించారు. వారికి డాక్టర్ కోడెల సత్యనారాయణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఖర్చులు భరించి వైద్య సేవలు అందించనున్నారు. వైద్యులు రవికుమార్, కిరణ్‌కుమార్, నరేష్, చండీప్రియ వైద్య సేవలందించారు. పీఆర్వో సీ లక్ష్మణ్, క్యాంప్ కోఆర్డినేటర్ సదాశివరెడ్డి వైద్యశిబిరాన్ని సమన్వయం చేశారు.


నకరికల్లులో మాట్లాడుతున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి, తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు చింతపల్లి ఫకీర్ అహ్మద్, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు సంగుల కొండలు, ఇర్లా శ్రీహరి, భవనాశి కిషోర్, చింతా రాము, తిరుమలశెట్టి వెంకటరావు, మిరియాల కోటేశ్వరరావు, తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, పొనాది రాంబాబు, కాసా మల్లిఖార్జునరావు, చేజర్ల రాజేంద్రప్రసాద్, తుంగా గోవర్ధనరావు, తుంగా గోపి, చింతా గోపి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

ట్రాఫిక్ ఎస్ఐ ఉజ్వల్

నరసరావుపేట లీగల్: న్యాయస్థానాల్లో పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై పిటిషన్‌లు దాఖలు చేసిన నేపథ్యంలో పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా మార్పులను తీసుకురానున్నట్లు ఇటీవల ట్రాఫిక్ ఎస్ఐగా నియమితులైన ఉజ్వల్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని రూరల్ పోలీసు స్టేషన్‌లో నెలకొల్పిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మొదటగా రోడ్లపై ఉన్న వ్యాపార బండ్లను తొలగించనున్నట్లు పేర్కొన్నారు. తదుపరి ఆర్టీసీ సహకారంతో ఆర్టీసీ బస్సుల ట్రాఫిక్‌ను దారి మరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పల్నాడు ప్రాంతం నుంచి వచ్చే బస్సులను యదాతథంగా ప్రస్తుత మార్గంలోనే బస్టాండ్‌కు చేరేటట్లు, నరసరావుపేట నుంచి పల్నాడు ప్రాంతాలైన పిడుగురాళ్ళ, మాచర్ల, దుర్గి తదితర ప్రాంతాలకు వెళ్ళే బస్సులను ఆర్టీసీ బస్టాండ్ నుంచి మల్లమ్మ సెంటర్, బరంపేట వినాయకుని గుడి, బైపాస్ రోడ్డు నుంచి రెడ్డి కళాశాల పక్కన నుంచి పల్నాడు బస్టాండ్‌కు వచ్చే విధంగా ట్రాఫిక్‌ను మరలించనట్టు ఆయన తెలిపారు. అదే విధంగా నరసరావుపేట నుంచి గుంటూరుకు వెళ్ళే బస్సులు వెళ్ళేటప్పుడు ప్రస్తుత మార్గంలోనే వెళ్ళేటట్లు, గుంటూరు నుంచి నరసరావుపేట వచ్చేటప్పుడు పట్టణ శివారు ఆర్‌కే దాబా వద్ద నుంచి బైపాస్‌కు మరల్చి చిలకలూరిపేట రోడ్డు, మల్లమ్మ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్ళే విధంగా దారి మరలించనట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా ఆర్టీసీ వారు గురువారం నుంచి బస్సులు నడుపుతారని ఆయన తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారి ఫొటోలను తన వాట్సప్ నెంబర్ 9885948877కు పంపితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్ఐ ఉజ్వల్

పట్టణంలోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తనతో సహా 19 మంది సిబ్బంది కష్టపడుతున్నట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై తన నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. భవిష్యత్‌లో రెవెన్యూ, మునిసిపాలిటీ, పట్టణ ప్రజల సహకారంతో పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను సమూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

పత్తి పంటలో పేను బంక ఆశించింది: ఏవో

నరసరావుపేట రూరల్: పత్తి పంటలో పేనుబంక ఆశించిందని, దీని నివారణకు పిప్రోనిల్ రెండు ఎంఎల్ లీటరు నీటికి, ఎస్ఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి బీ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని దొండపాడు, జొన్నలగడ్డ గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మినుము పంటకు పూత దశలో రసం పీల్చే పురుగు ఆశిస్తుందని, దీని నివారణకు ఫార్మలా 4, ఎస్ఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పత్తి పంటకు ఎర పంటగా జొన్నలు వంద శాతం సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నామని చెప్పారు.

కార్యక్రమంలో ఏఈవో బ్రహ్మయ్య, విశ్వేశ్వరరావు, రామనాథయ్య, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువుల పంపిణీ

నరసరావుపేట టౌన్: స్థానిక బరంపేటలోని బ్రహ్మానందరెడ్డి మునిసిపల్ హైస్కూల్‌లో నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ విద్యానిధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిఘంటువులు, నోట్ పుస్తకాలు, రాఖీలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చార్టర్డ్ ఎకౌంటెంట్ చేకూరి సాంబశివరావు వంద నిఘంటువులు, 350 నోట్ పుస్తకాలు, రాఖీలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ అధ్యక్షుడు వెల్లంపల్లి కేశవరావు, ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహారావు, డీవీఎస్ఎన్ పున్నారావు, రెడ్డి మురళీకృష్ణ, తాడువాయి రామకృష్ణ, తాళంకి శివాంజనేయులు, హెచ్‌ఎం జీవీ రమణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసులో జైలు, జరిమానా

నరసరావుపేట లీగల్: వరకట్న వేధింపుల కేసులో నేరం రుజువవ్వటంతో నిందితుడు నూజెండ్ల మండలం కొండలరాయునిపాలెం గ్రామానికి చెందిన కారంపూడి నాగేశ్వరరావుకు మూడు సంవత్సరాల కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక సహాయ సెషన్స్ కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కల్వకూరు గ్రామానికి చెందిన మరియమ్మతో నిందితునికి 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. నిందితుడు తన భార్య మరియమ్మను అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్టు, ఈ నేపథ్యంలో 2015 నవంబరు 12న మరియమ్మ కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో వరకట్న వేధింపుల కేసు మాత్రమే రుజువవ్వటంతో కోర్టు పైవిధంగా తీర్పు వెలువరించింది.

ఉపాధి పనులతో ఆదాయం పొందండి: ఎంపీడీవో

నకరికల్లు: ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు హాజరై ఆదాయం పొందాలని ఎంపీడీవో జీ శివప్రసాద్ కోరారు. మండలంలోని కుంకలగుంట గ్రామంలో ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి కూలీలు తమ ఖాతాలకు బ్యాంక్‌లో నగదు జమ కావడం లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వేతనదారులకున్న ఏదో ఒక ఖాతాలో ఉపాధి నిధులు జమవుతున్నట్లు చెప్పగా, ఒకే ఖాతా ఉన్న వాళ్లకూ ఉపాధి కూలీ నగదు పడలేదని ఉపాధి వేతనదారులు అధికారులకు తెలిపారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో ఏపీవో, టీఏ ఎన్ గోపీకృష్ణ, ఎఫ్ఏ గూడూరి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

నరసరావుపేట అభివృద్ధిని అడ్డుకుంటున్నారని
ఎమ్మెల్యే గోపిరెడ్డిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గుంటూరు, ఆంధ్రజ్యోతి: నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధిని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అడ్డుకొంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని అధికారులను నిత్యం తన ఇంటికి వచ్చి కలవాలని ఇబ్బంది పెడుతోన్నారన్నారు. ఎమ్మెల్యే స్వయంగా నిర్వహిస్తున్న సుస్మిత నర్సింగ్ హోంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకాన్ని మంజూరు చేయించుకొన్నారన్నారు. కల్తీపాల దందాని ఎమ్మెల్యే అనుచరుడు నిర్వహిస్తున్నాడన్నారు. పర్సంటేజీల కోసం అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని చెప్పారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకొనేందుకు సిఫార్సు లేఖల విషయంలోనూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో కొల్లి ఆంజనేయులు, కొమ్మాలపాటి ప్రభాకర్, వేల్పుల సింహాద్రి యాదవ్, తారక రామాంరావు, కాశయ్య, బ్రహ్మయ్య, పేరయ్య, పెద్దిరెడ్డి ఉన్నారు.


నేడు డయల్ యువర్ మునిసిపల్ చైర్మన్

నరసరావుపేట: పట్టణంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు మునిసిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమం జరగనున్నట్లు మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తెలిపారు. ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఫోన్ నెంబర్ 08647 - 222388కు కాల్‌చేసి తెలియజేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సుబ్బరాయ గుప్తా బుధవారం కోరారు.

వివాహిత అనుమానాస్పద మృతి

అత్తింటి వేధింపులే కారణమంటున్న మృతురాలి తల్లిదండ్రులు

రొంపిచర్ల: మండలంలోని తురుమెళ్ళలో బుధవారం దొంత వెంకటలక్ష్మి(25) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం వినుకొండకు చెందిన కంచర్ల వెంకటరావు, రమణల కుమార్తె వెంకటలక్ష్మికి తురుమెళ్ళ గ్రామానికి చెందిన దొంత కోటయ్య, వెంకటచలంల కుమారుడు రవి కుమార్‌కు ఏడు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇటీవల తనను భర్త, అత్తమామలు అదనపు కట్నంకోసం, మగ పిల్లవాడిని కనాలంటూ వేధిస్తున్నారని రొంపిచర్ల పోలీసులను ఆశ్రయించింది. అంతక ముందు తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి కొంత కాలం ఉంది. గ్రామ పెద్దల సమక్షంలో కొద్ది రోజుల క్రితం రాజీ చేశారు. ఇంతలోనే ఈమె అనుమానాస్పదంగా మృతి చెందింది. భర్త రవి కుమార్, అతని తల్లిదండ్రులు కోటయ్య, వెంకటచలంలు వెంకటలక్ష్మి ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు. ఐతే వెంకటలక్ష్మి తల్లిదండ్రులు వెంకటరావు, రమణ తమ కూతురిని భర్త, అత్తమామలు చిత్రహింసలకు గురి చేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని పోలీసులకు వెంకటలక్ష్మి తల్లిదండ్రులు తెలిపారు.


తురుమెళ్ళలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన దొంత వెంకటలక్ష్మి

ఎస్ఐ నక్కా ప్రకాశరావు, టూ టౌన్ సీఐ సాంబశివరావు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా వెంకటలక్ష్మికి ఇద్దరు కుమార్తెలు కాగా ఒక కుమార్తె చని పోయింది. రవి కుమార్ పాల బండికి డ్రైవర్‌గా వెళ్తుంటాడు. మృతురాలి తల్లి రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కంప్యూటర్ బల్లలు అందజేత

పెదనందిపాడు: స్థానిక కొత్తపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఇద్దరు ఉపాధ్యాయినీలు పాఠశాల అవసరాల నిమిత్తం బుధవారం రెండు కంప్యూటర్ బల్లలను అందచేశారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఎంఈవో డి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాలలో వసతుల మెరుగుదలకు ప్రభుత్వంతో పాటు దాతలు ఎంతోమంది సహాయ సహకారాలు అందచేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థానాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జవహర్‌రాణి, కోటేశ్వరరావు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

ములుకుదురు తాగునీటి సమస్యను తీరుస్తాం: ఎంపీపీ


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు

పొన్నూరుటౌన్: ములుకుదురు గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చేందుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సహకారంతో కృషి చేస్తున్నట్లు ఎంపీపీ బొర్రు సీతమ్మ తెలిపారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో బుధవారం ఎంపీపీ, టీడీపీ నాయకులు ఇంటింటి పర్యటనను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి గ్రామస్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే నడుం బిగించారన్నారు. మాచవరం, ములుకుదురు రెండు గ్రామాల పరిధిలో రూ. 3.5 కోట్లతో మంచినీటి పథక నిర్మాణానికి ప్రభుత్వ అనుమతితో ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల మంజూరు కోసం పంపామన్నారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి వీరంకి శివపార్వతి, సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామరావు, టీడీపీ నాయకులు సఫూర్, వీరంకి సంగమేశ్వరరావు, బొర్రు సాంబశివరావు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా షాపుల తొలగింపు

● ప్రత్యామ్నాయం కోసం బాధితుల వేడుకోలు

పొన్నూరు: జీబీసీ రోడ్డులోని ఈవాంజలికల్ బూత్ ఆసుపత్రి గోడ ముందు చిన్న చిన్న షెడ్లు నిర్మించుకుని చేతివృత్తులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న కార్మికులు స్వచ్ఛందంగా తమ షెడ్లు బుధవారం తొలగించారు. ఆరు నెలల క్రితం స్థానిక ఆర్ అండ్ బీ అధికారులు జీబీసీ రోడ్డు మార్జిన్‌లో ఏర్పాటు చేసుకున్న షెడ్లు ఖాళీ చేయాలని, మెయిన్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని నోటీసులు జారీచేశారు. పొన్నూరు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే, సంగండెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దృష్టికి తీసుకువెళ్ళి ఈ సమస్యను విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్ రోడ్డు విస్తరణ, మెయిన్ డ్రెయిన్ నిర్మాణం పనులు పూర్తి అయిన తర్వాత ఉపాధి కోల్పోయిన బాధితులు నష్టపోకుండా తమవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారని ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. నిరాశ్రయులైన చేతివృత్తుల కార్మికులకు స్వయం ఉపాధి చేసుకునే విధంగా ప్రత్యామ్నాయంగా షెడ్లు ఏర్పాటుకు తిరిగి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.


ఖాళీ చేసిన ఇనుప సామాన్లను మినీలారీకి ఎక్కిస్తున్న కార్మికులు


ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతున్న చేతివృత్తుల కార్మికులు

తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి


అప్పాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు

పొన్నూరుటౌన్: శిశువులకు తల్లిపాలు అందించాల్సిన ప్రాముఖ్యతను ప్రతిఒక్కరు గుర్తించాలని నాట్కో ట్రస్ట్ మేనేజర్ డి.శివకృష్ణ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు, జూపూడి గ్రామాల్లో బుధవారం నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాలకు ట్రస్ట్ మేనేజర్ శివకృష్ణ హాజరై మాట్లాడుతూ తల్లిపాలు అందించటం ద్వారా శిశువుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ సుజాత, ట్రస్ట్ సభ్యులు కె.రమణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వాహకులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అప్పాపురంలో...

కాకుమాను: అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లిపాలు అమృతంతో సమానమని ఆరోగ్య కార్యకర్త వేదమణి అన్నారు. మండల పరిధి అప్పాపురంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలను మించిన దివ్య ఔషధం లేదని, తల్లిపాలతో బిడ్డలకే కాకుండా తల్లులకు కూడా ఆరోగ్యమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్తేరు, నాగలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వేజండ్ల, సుద్దపల్లి, మంచాల, తోట్లపాలెంలో...

చేబ్రోలు: పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమని అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. మండలంలోని వేజండ్ల, సుద్దపల్లి, మంచాల, తోట్లపాలెం గ్రామాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. శ్రీదేవి మాట్లాడుతూ డబ్బాపాలు ఎంతో ప్రమాదకరమని, తల్లి ముర్రుపాలు ద్వారా పిల్లలు దృఢంగా బలిష్టంగా పెరుగుతారని అన్నారు. గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు సాయిలీల, గోరిజవోలు ఉమ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.


తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

దేశభక్తికి నిర్వచనం పింగళి వెంకయ్య జీవితం

పెదనందిపాడు: దేశ సమగ్రతకు సమైక్యతకు ప్రతీకైన భారతదేశ జాతీయ పతాకం రూపకర్త అయిన పింగళి వెంకయ్య తెలుగువాడు కావటం తెలుగు ప్రజలకు గర్వకారణమని హెచ్ఎం జి.మోహన్‌రావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో పింగళి వెంకయ్య 140 జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ మన దేశ జాతీయ పతాకంలో కాషాయ రంగు ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీకని, తెలుపు రంగు శాంతి, సత్యాలకు చిహ్నమని, ఆకుపచ్చరంగు సమృద్ధి, భూమి నమ్మకానికి సంకేతమని జెండా మధ్యలోని నీలిరంగు గల అశోక చక్రం ధర్మానికి, క్రమశిక్షణకు, న్యాయానికి సంకేతమన్నారు. పింగళి వెంకయ్య మార్గంలో పయనిస్తూ దేశం నాకేమిచ్చిందని కాకుండా దేశానికి నేనేమిచ్చాననే ఆలోచిస్తూ దేశ, ప్రజ, గ్రామ సేవలు మనందరం పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి బి.అరుణ, ఉపాధ్యాయులు, జె.శివయ్య, జి.రామస్వామి, టి.రామమోహన్, జి.వెంకటేశ్వర్లు, జి.ప్రకాష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డులు ఉన్న వారికి పనిదినాలు కల్పించాలి : ఎంపీడీవో


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో షేక్ ఖాజాబీ

పెదనందిపాడు: జాబ్ కార్డు కలిగిన వారికి వంద రోజులు పనిదినాలు కల్పించాలని ఎంపీడీవో ఖాజాబీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథక ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి కూలీలతో ఉపాధి పనులను మెరుగ్గా చేయించాలన్నారు. 10,864 జాబ్‌కార్డులు ఉన్నాయని, లక్షా 33 వేల పనులు కల్పించటం జరిగిందన్నారు. గ్రామాల్లో ఈ నెల 15 తేదీలోపు నూరుశాతం మరుగుదొడ్ల నిర్మించుకునే విధంగా చూడాలన్నారు. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం చేయించాలని తెలిపారు. గ్రామాల్లోని సమాచారాన్ని ఎప్పటికప్పుడు కార్యాలయానికి అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధీర్, టీఏ రత్నరాజు, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి : ఎంఈవో

కాకుమాను: ప్రతి ఉపాధ్యాయుడు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి కెన్నడీ అన్నారు. మండల పరిధి గరికపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సాయికృష్ణ, హనుమంతప్రసాద్‌లు బదిలీపై కొమ్మిరాని పాలెం, చింతలపూడి పాఠశాలలకు వెళ్ళారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్య బృందం, గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల కృషి విలువ వెలకట్టలేనిదని అన్నారు. గ్రామసర్పంచి చెల్లంచర్ల బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు చైతన్యవంతులు కావాలని చెప్పారు. అనంతరం ఇరువురికి ఉపాధ్యాయులను ఎస్ఎంసి సభ్యులు, గ్రామప్రజలు, విద్యార్థులు, పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ సుబ్బారావు, గరికపాడు కాంప్లెక్స్ ఛైర్మన్ హేమసుందర్, అంగన్‌వాడీ టీచర్ మాధవి, గ్రామపెద్దలు చలపతిరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో కెన్నడీ, విద్యార్థులు

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	గౌతమనంద
పీవీఎస్	శమంతకమణి
శ్రీనివాస	బాహుబలి-2
సుబ్బరాయ	నిన్నుకోరి

పాలిటెక్నిక్ కళాశాలకు స్థల దాతలు ముందుకు రావాలి

పొన్నూరు: పట్టణంలో 8 సంవత్సరాలుగా నడుస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాలకు స్థల దాతలు, ప్రభుత్వం ముందుకు రావాలని స్థానిక వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు బుధవారం కోరారు. విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పొన్నూరులో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను వెనిగండ్ల పంచాయతీలో తరలించటానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విరమించుకోవాలని కోరారు. కళాశాల సొంత భవనాల ఏర్పాటుకు స్థలం కోసం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం, దాతల సహకారం కోరాలన్నారు. తద్వారా పొన్నూరులోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి నాయకులు, స్థాని వైసీపీ నాయకులు జొన్నకూటి లక్ష్మీకాంత్, జి.సిరిల్, అమిరినేని సాంబశివరావు, ఎం.మహేష్‌బాబు, ఎస్.డి.జాఫర్, బి.బాలకృష్ణ, ఎస్‌కె.రఫీ, ఎం.జేమ్స్, కె.రాజేష్, ఎం.డి.నాజర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వార్తలు

విద్యార్థులకు టైం మేనేజ్‌మెంట్ తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న జీఈసీ చైర్మన్ మిరియాల నరహరిరావు

ప్రత్తిపాడు: విద్యార్థులకు టైం మేనేజ్‌మెంట్ ఎంతో అవసరమని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని గుంటూరు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మిరియాల నరహరి రావు అన్నారు. మండల పరిధిలోని యనమదల వద్ద గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఉత్తమ ఇంజనీర్లుగానే కాకుండా ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశానికి అన్ని విధాలా ఉపయోగ పడాలన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సదుపాయాలను కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త కొత్త ఆవిష్కరణలు చేయడానికి, మీ ఆలోచనలకు పదును పెట్టడానికి కళాశాల యాజమాన్యం ఎప్పుడూ సిద్దంగానే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రామారావు మాట్లాడుతూ తొలినుండే సిలబస్‌పై ఒక కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ కే.లలిత, డైరెక్టర్ డీ.రఘు, వివిధ విభాగాధిపతులు డాక్టర్ జోషిమనోహర్, డాక్టర్ ఎం.మహేష్, మోహన్‌రావు, గిరిప్రసాద్, చలపతిరావు, ఎస్.ప్రసాద్, ఇర్షాద్, శ్రీకళ, సోమయ్య పాల్గొన్నారు.

పని చేసినా ఇంత వరకు డబ్బులు ఇవ్వలేదు

● ఎంపీడీవో వద్ద ఆవేదన వ్యక్తం చేసిన ఉపాధి కూలీలు

ప్రత్తిపాడు: పనులు అయితే చేయించుకుంటున్నారు కాని డబ్బులు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రత్తిపాడు ఉపాధి హామీ పథకం కూలీలు ఎంపీడీవో పావులూరి బాలమ్మ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉపాధి హామీ పథకం గ్రామ సభ జరిగింది. ఎనిమిది వారాలు పనిచేస్తే కేవలం రెండు వారాలకు మాత్రమే డబ్బులు వచ్చాయన్నారు. సరిగా డబ్బులు ఇవ్వకుండా మరలా మీరు మీటింగులు పెట్టి పనులకు రమ్మంటే ఎలా అంటూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో బాలమ్మ బ్యాంకర్లతో మాట్లాడారు. త్వరలోనే డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామంటూ స్పష్టం చేశారు.

విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే మూల్యం తప్పదు

వట్టిచెరుకూరు: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని వట్టిచెరుకూరు తహసీల్దార్ రాములు నాయక్ హెచ్చరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కార్యాలయంలో విఆర్‌వోలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అర్జీలు వచ్చిన వెంటనే వాటిని తక్షణం పరిష్కరించాలని కోరారు. జాప్యం చేస్తే మీరు ఇబ్బంది పడడమే కాకుండా నేను కూడా ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

మండలంలోని కొవెలమూడి గ్రామంలో ఇటీవల రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో మూకుమ్మడి దాడికి పాల్పడిన గంగరాజుతో పాటు మరో 9 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు. వీరికి ఈ నెల 16 వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు తప్పవు : చేబ్రోలు సీఐ



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవికుమార్

ప్రత్తిపాడు: ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని చేబ్రోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం వద్ద గల మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల మధ్య సోదర భావం ఉండాలన్నారు. అంతే కాని విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం కాని తోటి మిత్రులను చులకనగా చూడటం కాని, వారిని కామెంట్ చేయడం కాని నేరమన్నారు. విద్యార్థులపై ఒక్కసారి కేసు నమోదైతే మీ జీవితం నాశనం అవుతుందన్నారు. ఉద్యోగాలకు గాని, ఇతర దేశాలకు వెళ్లడానికి కూడా అవకాశం వుండదన్న విషయాన్ని మీరు గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసరావు, యాంటిర్యాగింగ్ కన్వీనర్ కేశవకుమార్, ఏవో సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకగా కల్వర్టు నిర్మాణం

● ప్రయాణికుల ఆందోళన
● వాహనదారులకు ఇబ్బందులు



చేబ్రోలు-ముట్లూరు రోడ్డులో నిర్మాణం జరుగుతున్న కల్వర్టు

చేబ్రోలు: చేబ్రోలు-ముట్లూరు రోడ్డులో గత వేసవిలో రూ.12 లక్షలు ఆర్అండ్‌బి నిధులతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించిన మూడు నెలలు అయినా నేటికీ కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి కాలేకపోవటంతో ఈ మార్గంలో ముట్లూరు, కోవెలమూడి, కారంపూడిపాడు, పాతరెడ్డిపాలెం, శారదాకాలనీ, చీలిపాలెం గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సుల దారి మళ్ళింపు

గుంటూరు-2 డిపోకు అత్యధిక ఆదాయం అందిస్తున్న గుంటూరు, ముట్లూరు ఆర్టీసీ బస్సులు గతంలో నిత్యం తిరుగుతుండేవి. కానీ ఆ మార్గంలో చేబ్రోలు కూరగాయల మార్కెట్ సమీపంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న కల్వర్టు పనులతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గుంటూరు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సులు చేబ్రోలు గ్రామంలో కాలేజీ బజార్‌కు దారి మళ్ళించారు. దీంతో ఈ మార్గం ఇరుకుగా మారటంతో కేవలం రెండు బస్సులు మాత్రమే ఆర్టీసీ అధికారులు వయా చేబ్రోలు మీదుగా ముట్లూరుకు తిప్పుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు యుద్ధ ప్రాతిపదికన చేబ్రోలు, ముట్లూరు మెయిన్ రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రజానీకం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శిక్షణతోనే నైపుణ్యం : సతీష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా సమాచార శాఖాధికారి సతీష్

పెదనందిపాడు: విద్యార్థులకు శిక్షణ వలన నైపుణ్యత పెంపొందించుకోవచ్చని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా సమాచార శాఖాధికారి సతీష్ అన్నారు. స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బిఎస్సీ విద్యార్థులకు జావా, డాట్‌నెట్, వెబ్‌టెక్నాలజీపై శిక్షణ ఇవ్వటం జరుగుతుంది, బికాం విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్, శాప్ నేర్పించటం జరుగుతుందని తెలిపారు. తద్వారా ఎంఎన్‌సి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రమేష్, వైస్‌ప్రిన్సిపల్ వై.శ్రీధర్, కంప్యూటర్ ఆపరేటర్ వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ఎలుకల నిర్మూలనలో పాలు పంచుకోవాలి



ఎలుకల నిర్మూలన ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు

పొన్నూరుటౌన్: రైతులు ఈ నెల 9వ తేదీ తలపెట్టిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని ఎంపీపీ బొర్రు సీతమ్మ కోరారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం, పెదపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ బొర్రు సీతమ్మ మాట్లాడుతూ కౌలు రైతులు తప్పనిసరిగా సాగుధ్రువీకరణ పత్రాలు పొందాలని తెలిపారు. ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి రైతులు నూకలు, నూనె తీసుకునివచ్చి ఎలుకలమందును తీసుకువెళ్ళాలని సూచించారు. గ్రామసభల్లో ఇన్‌ఛార్జి ఏవో జె.శిరీష, సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, విబిపాలెం ఉప సర్పంచి రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచి మదమంచి సుబ్బారావు, పెదపాలెం సర్పంచి ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

పుసులూరులో...

పుసులూరు(పెదనందిపాడు): వెద పెట్టిన వరిలో ఐరన్ లోపానికి చర్యలు చేపట్టాలని ఏవో గౌతమ్‌ప్రసన్న అన్నారు. మండల పరిధిలోని పుసులూరులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐరన్ లోప నివారణకు ఫార్ములా-6, అర్ణభేరి 500 గ్రాములు, నిమ్మ ఉప్పుతో కలిపి పిచికారి చేయాలన్నారు. ఇప్పటివరకు మండలంలో 80 మెట్రిక్ టన్నుల జిప్సం, మూడు టన్నుల జింక్ ఉచితంగా అందచేయటం జరిగిందని, ఇంకా కావాల్సినవారు వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ పెద్ది రమేష్, రైతులు పాల్గొన్నారు.

కొల్లిమర్ల కొండబాలవారిపాలెంలో...

కాకుమాను: రైతులు ఎలుకల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ధనరాజ్ అన్నారు. మండల పరిధి కొల్లిమర్ల కొండ బాలవారిపాలెంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ఎలుకల నివారణకు నూకలు, నూనె తీసుకుని హెక్టారుకు 20 గ్రాముల చొప్పున ఎలుకల మందు ద్రొవినాడ్ యోలిస్ నూనెతో కలిపి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఓలు భాగ్యలక్ష్మి, శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



పుసులూరులో రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో గౌతమ్‌ప్రసన్న



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారి ధనరాజ్



తోట్లపాలెంలో పంట పొలాలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

తోట్లపాలెం, శ్రీరంగపురం గ్రామాల్లో...

చేబ్రోలు: ఖరీఫ్ పంటల సాగులో రైతులు వెద సాగుపై అవగాహన పెంచుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఏవో పి.సంధ్యారాణి అన్నారు. మండలంలోని తోట్లపాలెం, శ్రీరంగపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో సంధ్యారాణి మాట్లాడుతూ వెదసాగు చేసిన రైతులు పంట ఎండిపోకుండా సాగునీరు సకాలంలో అందించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో వరి నారుమళ్ళను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో సునీత, నాగశ్రీనివాస్, ఎంపీఈవోలు అల్లాబక్షు, మాణిక్యారావు, సాల్మన్, వెంకటరెడ్డి, రమ్య, భావన, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

బెల్టు షాపు నిర్వాహకులపై బైండోవర్ కేసులు

నిజాంపట్నం: బెల్టు షాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు తహసీల్దార్ అబ్దుల్ వహీద్ తెలిపారు. బుధవారం నిజాంపట్నం మండలంలోని నాలుగు గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వాహకులపై తనిఖీలు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ వద్ద బెల్టు షాపుల నిర్వాహకులు మునిమ్మ, కరీముల్లా, స్వామిరెడ్డి, వైపి రావు హాజరుపరిచి బైండోవర్ కేసులు నమోదుచేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ ఎన్ రాగమయి మాట్లాడుతూ మండలంలో బెల్టు షాపులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేతల చేయూతకు ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే అనగాని



సొసైటీ నూతన పాలక మండలితో ఎమ్మెల్యే అనగాని

చెరుకుపల్లి: చేనేతలకు చేయూతనిచ్చే సదుఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక శ్రీసాయి రాజేంద్ర చేనేత విక్రయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనగాని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల అధికారి పడమట వెంకట్రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించి నూతన పాలక మండలిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసి చేనేత కార్మికులకు మెరుగైన జీవనాన్ని అందించేందుకు ప్రభుత్వం సొసైటీలతో 2011 నుంచి ఉన్న బకాయిలను విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి భారంగా ఉన్నప్పటికి 110 కోట్లు చేనేత రుణ మాఫీ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శం అన్నారు. చేనేత రంగంలో అధునాతన పద్ధతుల్లో నూతన డిజైన్‌ల శిక్షణ కోసం గుంటూరు, ప్రకాశం జిల్లాలో 70 కోట్లతో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2007లో రద్దు చేసిన ఎనిమిదిశాతం త్రిఫ్ట్ ఫండ్‌ను 2016లో ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. జీఎస్‌టీ నుంచి చేనేతకు మినహాయింపు కల్గించేలా కృషి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. చేనేత కార్మికులు విక్రయశక్తిని పెంపొందించుకుంటే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో చేనేత కార్మికుల అభివృద్ధికి విన్నూత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సాయి రాజేంద్ర సొసైటీ గత పాలకవర్గం ఏ ఒక్క లబ్ధిదారునికి మేలు చేయకపోగా 14 లక్షల రూపాయల సొమ్మును దుర్వినియోగం చేసిందన్నారు. సొసైటీ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం డీ శ్రీనివాసరావు అధ్యక్షునిగా, మాచర్ల బ్రహ్మం ఉపాధ్యక్షునిగా, కందుల విజయ్‌కుమార్, ఎం లక్ష్మీనారాయణ, డీ లక్ష్మీ శ్రీనివాసరావు, వీ రామారావు, శ్రీదేవి, సీహెచ్ లక్ష్మీ భవానీలు డైరక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.

కార్యక్రమంలో ఎంపీపీ మొహమాటం పార్వతి, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అవ్వారు రామారావు, కృష్ణ పశ్చిమ డెల్టా వైస్ చైర్మన్ శరాబంది, రాంబాబు, ఎంఆర్‌కె మూర్తి, కుమార స్వామి, మీర్జా అజీముద్దీన్, మల్లాది రామకృష్ణ ,కందుల చంద్రమౌళి, శ్రీనివాసరావు, జొన్నాదుల రెడ్డియ్య, ఎస్ సూర్యనారాయణ, హేమంత్‌కుమార్, టీఎస్‌వీ రామారావు, కె సీతారామయ్య, పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నూతన డైరెక్టర్లు

మార్కెట్ యార్డును అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే



మార్కెట్ యార్డు సెక్రటరీని యార్డు సమస్యలను తెలుసుకొంటున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె: నూతన కమిటీ మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్లు ఎమ్మెల్యే అనగాని సమక్షంలో పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న చైర్మన్ బాధ్యతలు చేపట్టిన వేములపల్లి సుబ్బారావు అందరికీ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. డైరెక్టర్లు వారికి చేదోడు వాదోడుగా ఉంటూ మార్కెట్ యార్డును అభివృద్ధి చేసేందుకు సహకరించాలని సూచించారు. యార్డులోని గౌడౌన్‌లు అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం కావటంతో పైకప్పులు ఏమైనా దెబ్బతిన్న యెడల నూతన కమిటీ మరమ్మతులు చేపట్టి రైతుల సరుకు నిల్వలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. మార్కెట్ యార్డుల ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలతో అనేక పథకాలను ప్రవేశపెట్టిందని రైతులకు అందేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు అవ్వారు రామారావు, డైరెక్టర్లు నల్లూరి అజయ్‌కుమార్, దామెర్ల రమేష్, డొక్కు శ్రీనివాసరావు, వెన్నం నడములమ్మ, చిప్పల కోటయ్య, వాకా నాగబాబు, కూచినపూడి మార్కెట్ యార్డు చైర్మన్ పంతాని మురళీధరరావు, చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, సడ్పీటీసీ సభ్యులు కాగితాల సుబ్బారావు, కో-ఆప్షన్ సభ్యులు కంతేటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం: ఏసీడీపీవో



తల్లి పాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్న ఏసీడీపీవో కృష్ణకుమారి, కార్యకర్తలు

భట్టిప్రోలు: అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు ముర్రుపాలు తాగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ఏసీడీపీవో కృష్ణకుమారి తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా రెండో రోజు బుధవారం స్థానిక రైలుపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. తొలుత అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంభం మరియమ్మ, సూపర్‌వైజర్ త్రివేణి, కార్యకర్తలు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

గుడ్డికాయలంకలో

రేపల్లె: మండలంలోని గుడ్డికాయలంకలో తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు తాగించాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు వి.కోటేశ్వరమ్మ, కె.విజయలక్ష్మి, పి.పద్మావతిలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత

రేపల్లె: విద్యుత్ 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ఎ.రామయ్య తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్‌శాఖ వారికి సహరించాలని కోరారు.

టీడీపీతోనే కాపులకు న్యాయం

టీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు

రేపల్లె: కాపులను బీసీల్లో చేర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కాపు నాయకులు టీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గూడపాటి మాట్లాడుతూ వైసీపీ చేతులో కీలుబొమ్మగా ఉన్న ముద్రగడ పద్మనాభం దొంగ దీక్షలు, పాదయాత్రలంటూ ప్రజలను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా గుర్తుకురాని కాపులు ఇప్పుడు గుర్తుకొచ్చారా అంటూ విమర్శించారు. ఎంతో అనుభవం గల నాయకుడైనా కొన్ని దుష్టగ్రహాల వలన ఉన్న విలువను కూడా ముద్రగడ కోల్పోతున్నారన్నారు. హైకోర్టు ఫుల్‌బెంచ్ ద్వారా 14 కులాల జనాభా సంఖ్యను తెప్పించుకొని పర్యవేక్షిస్తోందన్నారు. అడగని ముస్లింలుకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. కొంతమంది బీసీ నాయకులు పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నవరత్నాల్లో కాపుల సమస్యలను ప్రస్తావించలేదని ప్రశ్నించారు. ఉట్టిట్టి పథకాలను ప్రవేశపెట్టి గొప్పలు చెప్పుకోవటం తప్ప ప్రజలకు ఉపయోగపడే పని లేదన్నారు. బీసీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా కాపులను బీసీల్లో చేర్చేవిధంగా ముఖ్యమంత్రివర్యులు కృషి చేస్తున్నారని త్వరలో దొంగ నాటకాలు వేసే నాయకులకు తెలిసొచ్చే విధంగా బుద్ధి చెబుతామన్నారు. గత ప్రభుత్వ హయంలో కాపుల కోసం ఒక్క రుణమయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.500 కోట్లతో రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాపు నాయకులు రేపల్లె సురేష్, జడల రాజు, దేవగిరి రంగారావు, వడ్డి లక్ష్మోజి, దేవగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించండి: ఎంపీపీ వీరయ్య

నగరం: సమాజానికి మొక్కలే ప్రాణ రక్షణ కల్పిస్తాయని ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోడ్డు మార్జిన్‌లు, కాల్వ కట్టలు, తదితర ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటేందుకు 4 కిలోమీటర్ల ప్రాంతాన్ని గుర్తించామన్నారు. అద్దంకివారిపాలెం, అల్లపర్రు, పెదపల్లి గొల్లపాలెం, నగరంలలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. బాటసారులకు నీడనివ్వటంతో పాటు పండ్లను కూడా ఇచ్చే మొక్కలు నాటుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇంటి పెరట్లో, రోడ్ల పక్కన అందరూ మొక్కలు నాటాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, సీసీ ఉప్పాల బాలశంకరరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

సత్తెనపల్లి : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడవరోజుకు చేరుకున్నాయి. దీక్షలలో ఎమ్మార్పీఎస్ నేతలు పల్లెపోగు రామచంద్రరావు, మంగళగిరి రాజశేఖర్, వెంకటరత్నం, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు బాలాజీనాయక్, లక్ష్మణ్‌నాయక్, రామయ్య, శివమ్మ, జాన్‌బీ, లక్ష్మీనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇళ్ల సందడి

● పూర్తి కావచ్చిన గృహ నిర్మాణాలు ● తుది దశకు చేరుకున్న లబ్ధిదారుల ఎంపిక



వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలు

సత్తెనపల్లి: సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాల్లోని గ్రామాల్లో ఇళ్ళ నిర్మాణ సందడి మొదలైంది. పేదలకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం కింద ఇచ్చే ఇళ్ళు ఒకేసారి పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టబోతోంది. గత ఏడాది మంజూరైన ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి ఉండగా, వచ్చే రెండేళ్ళలో మంజూరు చేసే ఇళ్ళను కూడా ప్రభుత్వం ఇప్పుడే ఇచ్చేసింది. అందుకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ఆయా మండలాల్లోని గ్రామాల్లో పూర్తయి తుది దశకు చేరుకుంది. గత ఏడాది ఎన్టీఆర్ హౌసింగ్ రూరల్ కింద నియోజకవర్గానికి 1250 గృహాలు మంజూరు కాగా 80 శాతం గ్రౌండింగ్ అయ్యాయి. 50 శాతం దాకా నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన 50 శాతం గృహాలు వివిధ దశల్లో ఉన్నా యి. 2017-18 సంవత్సరానికి 1100, 2018-19 సంవత్సరానికి 1100 గృహాలు మంజూరయ్యా యి. పీఎంఏవై పథకం కింద మరో 1240 గృహాలు మంజూరయ్యాయి.



లబ్ధిదారులకు గేదెలను పంపిణీ చేసిన స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

పాడితో ఆర్థిక పరిపుష్టి సాధించాలి : స్పీకర్ కోడెల

సత్తెనపల్లిరూరల్: పాడితో మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో లబ్ధిదారులైన మహిళలకు సబ్సిడీపై గేదెల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వ్యవసాయం అనుకూలించని కాలంలో పాడి కుటుంబ పోషణకు ఆధారం అవుతుందన్నారు. అనంతరం మండలంలోని 15 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఒక్కో ముర్రా జాతి గేదెను అందించారు. ముందుగా వ్యవసాయశాఖ ద్వారా జింక్‌లోపం ఉన్న భూములు కలిగిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న జింక్‌ను స్పీకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, ఉప ఎంపీపీ కొరబండి మస్తాన్‌రావు, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, గుడిపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట రాజశేఖర్, పార్టీ నేతలు ఆళ్ళ సాంబయ్య, సయ్యద్ పెదరరిముల్లా, భీమినేని వందనాదేవి, పెద మక్కెన పశువైద్యాధికారి ఎం.పుల్లారెడ్డి, వెలుగు ఏపీఎం పున్నారావు ఉన్నారు.

చంద్రన్న బీమా ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు తదితరులు

చంద్రన్న బీమా పథకం కింద రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పార్టీ నేతలు ఆళ్ళ సాంబయ్య, చెంబేటి బొల్లయ్య, భీమినేని వందనాదేవి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ అమూల్యకుమార్, ఏపీఎం పున్నారావు, సీసీ సదాశివరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దె అనురాధ, బీమామిత్ర రోజీ, యానిమేటర్ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ(సత్తెనపల్లిరూరల్): మండలంలోని నందిగామ ఎస్టీ కాలనీలో బొజ్జా సరస్వతి అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి భర్త రాములుకు బుధవారం

గర్భిణులు విటమిన్-డీ మాత్రలు వేసుకోవాలి

నందిగామ(సత్తెనపల్లిరూరల్): దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో మండలంలోని నందిగామ ఆరోగ్య ఉపకేంద్రంలో హెల్త్‌డేని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలను ఉద్దేశించి ఏఎన్ఎంలు రత్నకుమారి, సంధ్యారాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టాక ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే గర్భిణులు విటమిన్-డీ మాత్రలను క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. దీనివల్ల బిడ్డల్లో వ్యాధి నిరోధకశక్తి లోపం రాకుండా ఉంటాయన్నారు. విటమిన్-డీ తీసుకోవటం వల్ల బాల్యంలో వచ్చే ఉబ్బసం, ఇతర శ్వాస సంబంధ సమస్యలు తలెత్తవన్నారు. భవిష్యత్ తరాల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఆర్ టీకాను తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ గ్రామ కో ఆర్డినేటర్ కంచర్ల ఆషాలత, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామాన్ల పంపిణీ

గుడిపూడి(సత్తెనపల్లిరూరల్): గ్రామంలో ఎటువంటి శుభకార్యం జరిగినా పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు బియ్యం, కందిపప్పు, నెయ్యి, నూనె ఏదో ఒకటి అంగన్‌వాడీ కేంద్రానికి అందించాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆదేశించిన మేరకు గుడిపూడి అంగన్‌వాడీ కేంద్రంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట రాజశేఖర్ నెయ్యి ప్యాకెట్లను అందించారు. అనంతరం ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ నిధుల ద్వారా వంట సామాన్లను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ గ్రామసభను నిర్వహించారు. వ్యవసాయ పనుల సీజన్‌లో కూడా కూలీలకు ఉపాధిపనులు కల్పిస్తామని, అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఈవోపీఆర్డీ వెంగళరావు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటూరు నతానియేలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చుక్కల భూములపై గ్రామసభ

కట్టమూరు(సత్తెనపల్లిరూరల్): మండలంలోని కట్టమూరులో బుధవారం చుక్కల భూముల వివరాల నమోదుకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో రైతుల వద్ద నుంచి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్ఐ నాగేశ్వరరావు తెలిపారు. వీఆర్వో మస్తాన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జింకు పొందేందుకు బారులు తీరిన రైతులు



జింక్ పొందేందుకు గుమికూడిన రైతుల వద్ద నుంచి వేలిముద్రలు సేకరిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

సత్తెనపల్లిరూరల్: వ్యవసాయశాఖ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న జింక్ పొందేందుకు మండలంలోని రైతులు మార్కెట్ యార్డులోని వ్యవసాయశాఖ కార్యాలయానికి బుధవారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఏ రైతుకు చెందిన భూమిలో సూక్ష్మధాతులోపాలు ఉన్నాయో వారి వివరాలను సాయిల్‌టెస్ట్ ల్యాబ్‌వారు వ్యవసాయ శాఖకు పంపారు. ఆ వివరాల ఆధారంగా రైతులకు ప్రభుత్వం ఉచితంగా జింక్ పంపిణీ చేస్తుంది. ఈ సందర్భంగా రైతులు భూసార పరీక్ష పత్రాలు తీసుకొని కార్యాలయానికి తరలివచ్చారు. వ్యవసాయశాఖ సిబ్బంది కార్డులు పరిశీలించి, బయోమెట్రిక్ ద్వారా రైతులకు జింక్ పంపిణీ చేశారు. 400 మంది రైతులకు 15 టన్నుల జింక్ అందించినట్లు ఏవో నరేంద్రబాబు తెలిపారు.

నేడు పలు గ్రామాల్లో ఎంఆర్ టీకాలు

సత్తెనపల్లిరూరల్: మండలంలోని భీమవరం, గుండ్లూరు, పాకాలపాడు, లక్కరాజు గార్లపాడు, ఫణిదం గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు గురువారం ఫణిదం పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేస్తారని పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్‌నాయక్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వేయించాలన్నారు.

మినుములో ఇనుపధాతు లోపం గుర్తింపు



గోళ్ళపాడులో పత్తి చేనును పరిశీలిస్తున్న ఏవో సుజాత

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పైర్లను ఏవో సుజాత పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పత్తిలో రసం పీల్చు పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మినుములో ఇనుపధాతు లోపం కనిపించిందని, నివారణకు 5 గ్రాముల అన్నాబేధి, 0.5 గ్రాము నిమ్మ ఉప్పు, 10 గ్రాముల యూరియాను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో శేషుబాబు, ఎంపీఈవో ఫిలిప్, రైతులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి



పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఐ కె.భుజంగరావు

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడు ఎస్ఎస్‌వీఎన్ పాఠశాలలో స్వాతంత్ర్యోద్యమ నాయకులు, జాతీయజెండా రూపకర్త పింగళి వెంకయ్య 140వ జయంతి బుధవారం వాసవి క్లబ్ గ్రేటర్ నరసరావుపేట ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఎస్ఐ కె.భుజంగరావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పింగళి వెంకయ్య జీవిత చరిత్రను వివరించారు. ఎస్ఎస్‌వీఎన్ పాఠశాలలో వెంకయ్య జీవిత చరిత్ర, జాతీయ జెండా మీద నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ఎస్ఐ అందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాంబాబు, వాసవి క్లబ్ మెంబర్స్ కె.సుబ్బారావు, ఎం.ప్రసాద్, జి.రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	గౌతమ్‌నంద
ఈశ్వరసాయి	నిన్నుకోరి
సాయికృష్ణ	ఫిదా
నాజ్(పేరేచర్ల)	గౌతమ్‌నంద

అంగన్‌వాడీ కేంద్రాలపై ఇంటిలిజెన్స్ వివరాల సేకరణ

సత్తెనపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న అన్న అమృతహస్తం పనితీరు తదితర వివరాల గురించి సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో ఇంటిలిజెన్స్ అధికారులు బుధవారం వివరాలు సేకరించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు ఎలా ఉంది, అద్దె, భవనాలా, సొంత భవనాలా, ఆయాలు, కార్యకర్తలు సమయానికి వస్తున్నారా, రావటంలేదా, పిల్లలు ఎంతమంది వస్తున్నారు, అన్న అమృతహస్తం పథకానికి ఎంతమంది హాజరవుతున్నారు, అన్నం ఎలా ఉంటుంది, పాలు ఎలా ఉంటున్నాయి, అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు ఉన్నాయా అంశాలపై వివరాలు సేకరించారు. పాలు వాసన వస్తున్నాయని, కోట బియ్యంతో వండిన అన్నం తినటం వల్ల కడుపులో నొప్పి వస్తుందని, అన్ని కేంద్రాల్లో వంట చేసేందుకు వంట పాత్రలు లేవని, అద్దె భవనాల్లో ఎక్కువ కేంద్రాలు నిర్వహించటం వల్ల వసతులు సక్రమంగా లేవనే సమాచారాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు అధికారులకు అందించారు.

పేదవాడి సొంతింటి కల నిజం చేస్తాం : స్పీకర్

గోరంట్ల, కట్టమూరు(సత్తెనపల్లిరూరల్): అర్హులైన ప్రతి పేదకూ సొంతింటి కల నిజం చేస్తామని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని గోరంట్ల, కట్టమూరు గ్రామాల్లో బుధవారం రాత్రి స్పీకర్ పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి స్పీకర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హైస్కూల్ ప్రహరీగోడ నిర్మాణానికి గ్రామ ఎన్ఆర్ఐలు ముందుకు వస్తున్నారని, గ్రామస్థులు కూడా విరాళాలు ఇస్తే గోడ పూర్తవుతుందన్నారు. కట్టమూరుకు57, గోరంట్లకు 36 గృహాలు మంజూరైనట్లు స్పీకర్ చెప్పారు. గోరంట్లలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను స్పీకర్ ప్రారంభించి, కట్టమూరులో రూ.8 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ చేశారు. రెండు గ్రామాల్లో ఎన్టీఆర్ గృహనిర్మాణాలకు, గ్రామీణ గృహ నిర్మాణాలకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో కట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, అబ్బూరు సర్పంచ్ కట్టా రమేష్, పార్టీనేతలు ఆళ్ళ సాంబయ్య, మందడపు శ్రీనివాసరావు, బెజ్జంకి వేదాద్రి, మద్దిగుంట్ల వెంకయ్య, నిమ్మగడ్డ మల్లయ్య, ఆలోకం పూర్ణయ్య, నిమ్మగడ్డ శ్రీహరి, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.



కట్టమూరులో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న స్పీకర్ కోడెల

రెంటపాళ్ళ, ధూళిపాళ్ళలో తల్లిపాల వారోత్సవాలు


రెంటపాళ్ళలో జరిగిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

సత్తెనపల్లి: పుట్టినబిడ్డకు వెంటనే తల్లిపాలు ఇవ్వాలని స్వస్థ విద్యావాహిని డాక్టర్లు ఏ.వెంకటపతి, ఏ.సింధు అన్నారు. మండలంలోని రెంటపాళ్ళ ఎస్సీ-2 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లి పాల వారోత్సవాన్ని నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యత గురించి వారు గర్భిణులకు, బాలింతలకు వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వర్ణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, మంజులరాణి, వీరాలక్ష్మి, ఫణిదం పీహెచ్‌సీ హెచ్‌వీ ప్రభావతి, ధనలక్ష్మి, విజయకుమారి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలో కూడా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించారు. తల్లిపాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఫణిదం పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ జి.రాణి అన్నారు. కార్యక్రమంలో పెండెం మణిరావు, ఏఎన్ఎం నవీన, అంగన్‌వాడీ కార్యకర్తలు సరళ, దుర్గాభవాని, నాగరాజ, మణి, మరియమ్మ, కోటేశ్వరమ్మ, మాలింబి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భృగుబండలో....

భృగుబండ(సత్తెనపల్లిరూరల్): అమ్మపాలు అమృతంతో సమానం అని ఏఎన్ఎం కె.విజయరాణి అన్నారు. భృగుబండలోని ఫణిదం పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అమ్మపాలలో రోగ నిరోధకశక్తి అధికంగా ఉంటుందని ఏఎన్ఎం అన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఏ.గంగాభవాని, ఎన్.శివపార్వతి, వి.శ్యామల, ఆశ కార్యకర్తలు ఎన్.రమాదేవి, వి.రమాదేవి, సిహెచ్ శిరీష ఉన్నారు.



భృగుబండలో గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న ఏఎన్ఎం

చుక్కల భూముల వారు ధ్రువీకరణ పత్రాలు చూపాలి

ముప్పాళ్ళ : పంచాయతీ కార్యాలయంలో చుక్కల భూముల గ్రామ సభ బుధవారం జరిగింది. తహసీల్దార్ జి.సుజాత చుక్కల భూములు ఆధీనంలో ఉన్నవారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను గ్రామసభలో అధికారులకు చూపించాలన్నారు. గ్రామసభలో సర్పంచ్ చెల్లి ముసలయ్య, ఆర్ఐ ఎం.సత్యం, వీఆర్‌వోలు షేక్ జాన్‌రస్కిన్, జి.శివకుమారి పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ జి.సుజాత

మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంఈవో



ముప్పాళ్ళ: మండలంలోని తొండపి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ఒంగోలు రాజు బుధవారం పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. మధ్యాహ్న భోజనం చేసి, విద్యార్థులతో భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రుద్రవరంలో కూడా యూపీ పాఠశాలను పరిశీలించారు.